ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 14, మార్చి 2026
16 పేజీలు



2వ పేజీలో...

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు...

## రాష్ట్ర సాగు నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

ప్రభాతవార్త బ్యూరో, ఖమ్మం:
అమెరికాఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న



2వ పేజీలో...

# పుష్కరాలకు సిద్ధమవుతున్న.. భద్రాద్రి



## నాణ్యతతో గోదావరి ఘాట్ల నిర్మాణం

**భక్తులకు సమగ్ర సౌకర్యాలపై అధికారుల దృష్టి**
**పురాతన దేవాలయాల పునరుద్ధరణకు ప్రతిపాదనలు**
**శుభ్రత-అందాల భద్రాచలం లక్ష్యం**
**కళ్యాణోత్సవాలకు ముందస్తు ఏర్పాట్ల పరిశీలన**

భద్రాచలం ప్రభాతవార్త
వచ్చే సంవత్సరం నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను పురస్కరించుకుని భద్రాచలం ప్రాంతాన్ని భక్తులకు ఆధ్యాత్మికంగా, సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు చర్యలు వేగవంతం చేస్తున్నారు. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో గోదావరి ఘాట్లు నాణ్యతతో నిర్మించి వరదల ప్రభావానికి గురికాకుండా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, ఐటిడిఏ పీఓ బి. రాహుల్,



2వ పేజీలో...

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం

**సర్వం సిద్ధం చేసిన విద్యాశాఖ అధికారులు...**
**మొత్తం 73 పరీక్షా కేంద్రాలు 13135 మంది విద్యార్థులు...**
**పరీక్షా కేంద్రాల వద్ద 163 బి సెక్షన్...**
**ఏర్పాట్లు పరిశీలించిన డిఈఓ నాగలక్ష్మి...**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 13
ప్రభాతవార్త:
రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పబ్లిక్ పరీక్షలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉన్నత చదువులు ఏది చదవాలన్న మంచి

**ముగిసిన ఇంటర్ పరీక్షలు**
**టెన్త్ పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పరీక్షలు నిర్వహణ**
**ఉన్నత పాఠశాలలు 425**
**మొత్తం విద్యార్థులు విద్యార్థులు 17,293**
**పరీక్షా కేంద్రాలు 98**
**చీఫ్ సూపరింటెండెంట్లు 98**
**ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 6**
**ఇన్విజిలేటర్లు 1,658**
**డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 100**
**పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్**

16వ పేజీలో...

ఖమ్మం విద్యా విభాగం మార్చి13, ప్రభాతవార్త

# పిల్లనిచ్చిన మామకు ఆ అల్లుడు వారసుడట !?

**చట్టానికి నిప్పెట్టిన దమ్మపేట రెవెన్యూ**
**అసలే దొంగ సర్టిఫికెట్**
**ఆపై అందులో అన్నీ దోషాలే**
**“తప్పునైనా సక్రమంగా” చేయడం కూడా చేతకాలేదు**
**కనీస అవగాహనలేని అధికారులపై చర్యలేవి**
**ముష్టిబండ నకిలీ ఎఫ్ఎంసి కి అసలుబాధ్యులెవరు**
**జిల్లాకలెక్టర్ ఆదేశించినా ఫలితమెక్కడ**
**తొలుత ఖమ్మం జిల్లాలో దరఖాస్తు చేశారట**
**సంతకాలు చేసిన గెజిటెడ్ నాన్‌గెజిటెడ్ ల ఆరాతీస్తున్నారు**

అశ్వారావుపేట/ప్రభాతవార్త
దమ్మపేట రెవెన్యూ అధికారులకు హిందూ వారసత్వ చట్టంమీద కనీస అవగాహన లేదనేది వారు అనుమతించిన దొంగ మ్యుటేషనే సజీవ సాక్ష్యంగా చెప్తోంది. నిజానికి ఆర్ఓఆర్ ల సందర్భంగా ఈశాఖ వారు పై ఏక్ట్‌కి సంబంధించి ఎంతోకొంత నియమనిబంధనలు పాటించాల్సి ఉంటుంది. ఎవరు ఎవరికి క్లాస్1, క్లాస్2 వారసులు..,ఎవరు ఆ కోవలోకి రారు అనే ప్రాథమిక విషయ పరిజ్ఞానం లేకుండా వీళ్ళు ఉద్యోగాలు చేయడం చాలా కష్టం. ఇప్పుడదే బయట పడింది. మండలంలోని ఓ రెవెన్యూ విలేజ్‌లో 36 కుంటల పైచిలుకు సాగు భూమిని “పార్టేషన్” కింద మ్యుటేషన్ చేశారు. ఈసందర్భంగా జాయింట్ పార్టేషన్

2వ పేజీలో...

# ఈ పాపం ఎవరిది..?

**దళిత విద్యార్థి భవిష్యత్తు బలి!**
**నిరుపేద దళిత విద్యార్థి బొమ్మెర ప్రియతమ్ సాద్విన్‌కు అన్యాయం**
**కుల ధ్రువీకరణ పత్రం మంజూరు విషయంలో అధికారుల నిర్లక్ష్యం**
**వేడుకున్న తల్లిదండ్రులు..**
**వినని అధికారులు**
**నవోదయ పరీక్షలకు హాజరు కాలేకపోయిన ప్రతిభావంతుడైన విద్యార్థి**

**తహసిల్దార్ కార్యాలయం నిర్లక్ష్యం..**
ఇల్లందు, మార్చి 13,
ప్రభాతవార్త
ఇల్లందు ప్రాంతంలో అధికారుల నిర్లక్ష్యం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఒక చిన్న కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడంలో ఆలస్యం జరగడంతో పేద దళిత విద్యార్థి బొమ్మెర ప్రియతమ్ సాద్విన్ నవోదయ ప్రవేశ పరీక్షకు హాజరుకాలేకపోయిన ఘటన చర్చనీయాంశంగా మారింది.

2వ పేజీలో...

# పుష్కరాలకు సిద్ధమవుతున్న భద్రాద్రి

## మొదటి పేజీ తరువాయి..




సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ పాల్గొని పుష్కరాల నిర్వహణపై సమగ్ర కార్యాచరణను చర్చించారు. గోదావరి తీరం వద్ద ఉన్న ఘాట్లను మరమ్మతులు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాల్లో కొత్త ఘాట్ల నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, తెల్లం వెంకట్రావు వాజేడు-వెంకటాపురం మధ్య సుబ్బంపేట వద్ద ప్రత్యేక గోదావరి ఘాట్ నిర్మాణం అవసరమని సూచించారు. అదేవిధంగా మల్లేపల్లి గ్రామంలో ఉన్న పురాతన దేవాలయాలను పూర్వ వైభవంతో పునరుద్ధరించి అభివృద్ధి చేయాలని తెలిపారు. పుష్కరాల సందర్భంగా వచ్చే భక్తులు ఆ దేవాలయాలను దర్శించుకునే అవకాశం కల్పించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకానికి ఊతమిస్తుందని వారు పేర్కొన్నారు. కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ఘాట్లను మరమ్మతులు చేయించడంతో పాటు అవసరమైన చోట కొత్త ఘాట్ల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఘాట్లతో పాటు రహదారులను కూడా మరమ్మతులు చేసి, అవసరమైన చోట కొత్త రోడ్ల నిర్మాణం చేపడతామని తెలిపారు. సారపాక వంతెన సమీపంలో కొత్త గోదావరి ఘాట్ నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపనున్నట్లు వెల్లడించారు. పుష్కరాల సమయంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా శానిటేషన్, విద్యుత్ దీపాల అలంకరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. భద్రాచలం పట్టణానికి వచ్చే అన్ని మార్గాల్లో విద్యుత్ దీపాలతో అలంకరణ చేపట్టడంతో పాటు ప్రస్తుతం ఉన్న కరకట్టను ఎత్తు పెంచే పనులు కూడా కొనసాగుతున్నాయని చెప్పారు. అనంతరం గోదావరి కరకట్ట సమీపంలోని డంపింగ్ యార్డును పరిశీలించిన కలెక్టర్, సుందరయ్య నగర్ మరియు ముదిరాజ్ బజార్ ప్రాంత ప్రజల అభ్యర్థన మేరకు అక్కడ చెత్త వేయకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎవరైనా చెత్తను పారబోస్తే జరిమానా విధించేలా కఠిన చర్యలు చేపడతామని హెచ్చరించారు. తదుపరి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం జరిగే మిథిలా స్టేడియాన్ని పరిశీలించి, కళ్యాణోత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వీఐపీలు మరియు సాధారణ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ వెంకటేశ్వర్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, సీపీఓ సంజీవరావు, ఏఈ వెంకటేశ్వర్లు, డీఈ రవీందర్, తహసీల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పిల్లనిచ్చిన మామకు ఆ అల్లుడు వారసుడట !?

## మొదటి పేజీ తరువాయి..

అగ్రిమెంట్ అంటూ ఓ డాక్యుమెంట్‌ని సృష్టించారు. ఇది ఉంటేనే తప్ప యాజమాన్య హక్కు మార్పిడి కుదరదంటూ అధికారులు నానా యాగీ చేస్తుంటారు. అంటే తత్తిమా ప్రక్రియ అంతా ఏదో నిజాయితీగా ఉన్నట్లు బిల్డప్పులు. సరే..దీన్ని కాసేపు పక్కన పెడితే ఆ జాయింట్ అగ్రిమెంట్‌లో పురుషుడైన పట్టాదారు మరో పురుషునికి ఏజన్సీ చట్టాలకు విరుద్ధంగా తన భూమిని విక్రయించాడు. కుటుంబంలోని సభ్యుల మధ్యన పార్టేషన్ మాత్రమే అనుమతింపబడుతున్నందున "ఈమ్యుటేషన్" కూడా "పార్టేషనే" అని లోకం కళ్ళకు గంతలు కట్టి నమ్మించి మరీ పనికానిచ్చేశారు. అసలిదే ఘోరం. ఆ కొన్నవారూ అమ్మినవారూ ఇద్దరూ రక్త సంబంధీకులు కారు. ఆమాటకొస్తే ఇద్దరి సామాజిక స్థితులు కూడా ఒకటికాదు. ఇదే తప్పనుకుంటే వీరిద్దరికీ ఏవిధమైన సంబంధాన్ని దమ్మపేట రెవెన్యూ అంటగట్టిందో తెలుసా ? "అమ్మినవారికి కొన్న వారు పిల్లనిచేసుకున్న అల్లుడట". ఇప్పుడు అసలు విషయానికి వద్దాం.

**మామకు అల్లుడు వారసుడు కాదు : హిందూ సక్సెషన్ ఏక్ట్**

హిందూ వారసత్వ చట్టం ప్రకారం పిల్లని చేసుకున్న అల్లుడు ఆ మామ గారికి అసలు వారసుడే కాదు. ఈవిషయాన్ని అందులో చాలా స్పష్టంగా చెప్పారు. "జన్యువారసులు" మాత్రమే క్లాస్1, క్లాస్2 ల క్యాటగిరిలో ఉంటారు తప్ప..,తిత్తిమా ఎలాంటి బంధాలనూ వారసులుగా పరిగణించరాదని స్పష్టం చేశారు. వంశపారంపర్య లేదా వ్యక్తుల స్వార్జితపు ఆస్తి ఈ రెంటిలో దేన్నీ కూడా ఇంటి అల్లుడు అతని మామగారి ఆస్తిని వారసత్వంగా పొందే వీలులేదు. రిజిస్టర్ సేల్, గిఫ్ట్, విల్ డీడ్స్ మాత్రమే ప్రత్యామ్నాయ మార్గాలని అదే చట్టంలో పొందుపరిచారు. అలాంటిది.,తాజా దమ్మపేట ఘోరకలి జాయింట్ అగ్రిమెంట్‌లో పట్టాదారుకి కొనుగోలు దారి "సన్ఇన్లా" అని ఆంగ్లంలో అందరికీ అర్థమయ్యే భాషలో పెద్దపెద్ద అక్షరాలతో సూచించారు. రెవెన్యూ వారు దీన్ని బేస్ చేసుకుని పార్టేషన్ మ్యుటేషన్ చేసేశారు. అరే..అయ్యా..పిల్లనిచ్చిన మామ కు అతని అల్లుడు ఏవిధంగా వారసుడౌతాడూ... ఇదెలాగూ దొంగ ధృవీకరణే కదా కనీసం చుట్టరికమైనా సరైంది రాసుకురండని వీళ్ళూ చెప్పరు. మనల్ని చేసేదేంటిలే అనే ధీమా పేరుకుపోయింది. ఏదైనా చేసేస్తారు. తలలు తీసి తలలు పెట్టేస్తారు. అసలు ఇంతకీ ఈ 36 కుంటల పైచిలుకు మ్యుటేషన్ ఎప్పుడైందో తెలుసుకునేందుకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు కొందరు. అది బయటికొస్తే అసలు రంగు కనిపిస్తుంది. భూభారతి అమల్లోకి వచ్చాక.,తహశీల్దార్ లెవెల్లో పార్టేషన్ ప్రక్రియ తీసేశాక జరిగిందా లేక అంతకుముందేనా అనేది తేలితే అప్పుడు తెలుస్తుంది అధికారుల నిజాయితీ.

**ముష్టిబండ సర్టిఫికెట్ హ్యాకింగా ?**

ముష్టిబండ నకిలీ ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ విషయంలో ఇప్పుడు అనేక కొత్త అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సైట్‌ని ఎవరైనా హ్యాక్ చేశారా అనేది ఈ పెనుఅనుమాన సారాంశం. అదేంటీ హ్యాక్ చేయడమేంటీ అనే సందేహాలు సహజంగా కలుగుతాయి. రెండేళ్ళ క్రితం అశ్వారావుపేటలో ఇలానే జరిగింది. దివంగత సొసైటీ ఛైర్మెన్‌కి సంబంధించిన ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ విషయంలో సైబర్ క్రైం కి పాల్పడ్డారు. తహశీల్దార్, ఆర్ఐ ఇలా ఎవరి ప్రమేయం లేకుండానే నేరుగా హైద్రాబాద్ నుంచి అచ్చం ఒరిజినల్‌ని తలదన్నే సర్టిఫికెట్ ఊడిపడింది. ఐతే ఆ కుటుంబ సభ్యులు కొందరు దీన్ని సందేహించి ఫిర్యాదులు చేయగా.,ధరణి సర్వర్‌ని హ్యాక్ చేసి ఇలాంటి ఎఫ్ఎంసి చేజిక్కించుకున్నట్లు తేలిపోయింది. ఈ విషయాన్ని ఆనాడు ప్రబాతవార్త మాత్రమే వెలుగులోకి తీసుకురావడంతో రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ యంత్రాంగం తల్లకిందులైంది. ఇప్పుడిదే జరిగి ఉండొచ్చనీ, ఎందుకంటే ఈ సర్టిఫికెట్ రూపకల్పనకు సారధ్యం వహించిన జిపిఓ, ఆర్ఐ, గెజిటెడ్ నాన్ గెజిటెడ్ అటెస్టర్లు, చివరికి తహశీల్దార్ వాణి వీళ్ళంతా అక్రమాలంటే అసహ్యించుకునే వాళ్ళనే పేరున్నది. అందువల్ల వీళ్ళెవరూ ఆ దొంగ సర్టిఫికెట్‌కి కారకులు కారేమోననే ప్రచారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఉన్నది. మరి ఇదేనిజమైతే మాజీ తహశీల్దార్ వాణి "తనను వంచించారని" ఫిర్యాదు ఎందుకు ఇస్తారు ?. కొత్త జిల్లా కలెక్టర్ దీనిమీద చాలా సీరియస్‌గా ఉన్నారట. అందువల్ల "హ్యాకింగా" "క్రియేటింగా" తెలుసుకోడానికి దమ్మపేట ప్రజలు వేయికళ్ళతో ఎదురు చేస్తున్నారు. మరిన్ని "హ్యాకింగ్ వార్తలు" రేపటి సంచికలో.

# ఈ పాపం ఎవరిది..?

## మొదటి పేజీ తరువాయి..



స్థాయిలో ఉన్న కొంతమంది అధికారులు మాత్రం నిరక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడు తున్నారు. ఒక చిన్న ధ్రువీకరణ పత్రం ఇవ్వడంలో జరిగిన ఆలస్యం కారణంగా ప్రతిభావంతుడైన విద్యార్థి భవిష్యత్తు ప్రమాదంలో పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకుని విద్యార్థికి న్యాయం చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. దళిత విద్యార్థి పై కక్ష ఎందుకు ఓ దళిత విద్యార్థి తన భవిష్యత్తు ను నిర్మించుకునేందుకు ప్రభుత్వం నవోదయ విద్యాలయాలను నెలకొల్పింది. ఈ నవోదయ పాఠశాలలో ప్రవేశం పొందేందుకు ప్రతి సంవత్సరం ఎంట్రన్స్ పరీక్షలను నిర్వహిస్తుంది. ఈ క్రమంలోనే ఈ పరీక్షలకు హాజరయ్యేందుకు సీటును సంపాదించేందుకు దళిత తల్లిదండ్రులు తన కుమారుడు బొమ్మెర ప్రీతం సాద్విన్ కు రెండేళ్లుగా రూ లక్ష వెచ్చించి కోచింగ్ ఇప్పించారు. ఈ క్రమంలో 25 8 2025 లో ప్రవేశ పరీక్ష కోసం ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రం కావాలని ఇల్లెందు తహసిల్దార్ కార్యాలయంలో అప్లై చేయడం జరిగింది. కానీ ధ్రువీకరణ పత్రం మంజూరు చేసేందుకు తాసిల్దార్ కార్యాలయం మాత్రం నిరక్ష్యంగా వ్యవహరించడం సంబంధిత గడువులోపు ధ్రువీకరణ పత్రం అందించకపోవడంతో విద్యార్థి నవోదయ పరీక్షకు హాజరు కాలేకపోయాడని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇల్లందు తాహాసిల్దార్ కార్యాలయం నిర్ణీత సమయంలోపు అందిస్తే తన కుమారుడు కచ్చితంగా నవోదయ సీటును సాధించేవాడని తల్లిదండ్రులు వాపోతున్నారు. 19 11 25న తాసిల్దార్ పత్రాన్ని మంజూరు చేసేందుకు సుమారు 75 రోజులు పట్టిందని దీంతో తన కుమారుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యాడని తల్లిదండ్రులు పేర్కొన్నారు. దళిత విద్యార్థికి అన్యాయంస్పందించని దళిత సంఘాలు నిరుపేద దళిత విద్యార్థికి రెవెన్యూ శాఖ అధికారి తీవ్ర అన్యాయం చేసినప్పటికీ దీనిపై దళిత సంఘాలు స్పందించకపోవడం బాధాకరమని దళిత తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. దళితుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుంటే ఓ దళిత విద్యార్థికి మెజిస్ట్రేట్ స్థానంలో ఉన్న రెవెన్యూ అధికారి అన్యాయం చేయడం తీవ్ర ఆందోళన గురిచేస్తుందని



తల్లిదండ్రులు బొమ్మెర శరణ్యముత్యం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా కార్యాలయంలో అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లల కుల ధ్రువీకరణ, ఆదాయ, నివాస తదితర ధ్రువీకరణ పత్రాలను పొందేందుకు కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా ప్రదక్షిణాలు చేస్తున్న అధికారులు పట్టించుకో కపోవడం బాధాకరమని కన్నీటి పర్యంతమయ్యారు. రెవెన్యూ కార్యాలయం కొంతమంది దళారీ వ్యవస్థకు మాత్రమే న్యాయం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ఆర్డీవో ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి విచారణ చేపట్టి మరో విద్యార్థి భవిష్యత్తు నాశనం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదే విషయంపై జిల్లా ఉన్నతాధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని అధికారులు వెంటనే స్పందించి చర్యలు గైకొనాలని డిమాండ్ చేస్తున్నారు.

# నేటి నుంచి పది పరీక్షలు...

## మొదటి పేజీ తరువాయి..

ఉద్యోగంలో స్థిరపడాలన్న పదవ తరగతి విద్యార్థి జీవితంలో పునాది రాయి వంటిది. మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వరకు నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతో కీలకమైన పరీక్షలు కావడంతో నిర్వహణలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తు ఉన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన అన్ని మోలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ఈమేరకు జిల్లా వైద్య శాఖ అధికారి నాగలక్ష్మి ృ శుక్రవారం ఆయా పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లు పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 73 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసారు. ఈ పరీక్షలకు 12,731 మంది రెగ్యులర్ విద్యార్థులు, 404 మంది ప్రైవేట్ అభ్యర్థులు హాజరుకానున్నారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహించనున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, కూర్చోవడానికి తగిన ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత లేదు...

## మొదటి పేజీ తరువాయి..

ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో ఎల్.పి.జి. గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్టా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి. లు,పోలీస్ కమిషనర్లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.పి.జి. గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72!! బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటుఆసుపత్రిలకు, విద్యాసంస్థలకు, వృద్ధాశ్రమలకు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన చెప్పారు. అపోహలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు.

తాజగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం, అక్రమంగా మళ్లించడం, బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడనందుకు గాను ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి. డిస్ట్రిబ్యూటర్లు ఇదే విధంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు, ఎస్.పి. లు, పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి , గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అదే సమయంలో అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని, గృహ వినియోగదారులకు సరిపడా గ్యాస సరఫరా చేస్తామని, ప్రభుత్వం దగ్గర ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంల పంటలు ఎండి పోకుండా సాగునీరు సరఫరా పై ఇరిగేషన్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పర్యవేక్షించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, యాసంగి ధాన్యం సేకరణకు గన్నీ లు, ధాన్యం నిల్వ కు స్పేస్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. జిల్లాల్లో వరి సాగు పెరిగిందని, పంటల స్థితి గతులు ననుసరించి సాగు నీరు అందిస్తూ వైవిధ్యత పంటలను ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రంలో పామాయిల్ సాగుకు జిల్లాలకు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, జిల్లాలో 4.96 లక్షల ఎల్. పి.జి. కనెక్షన్లు ఉన్నాయన్నారు. ఆదేశాల మేరకు అన్ని చర్యలు చేపడతామన్నారు. జిల్లాలో 2.48 లక్షల ఎకరాల్లో వరి సాగు ఉందని, సాగునీరు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతామని అన్నారు. ధాన్య సేకరణ సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేస్తామన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా పర్యవేక్షణ చేయనున్నట్లు కలెక్టర్ అన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ఇర్రిగేషన్ ఎస్ఇ లు ఎం. వెంకటేశ్వర్లు, వాసంతి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, ఇర్రిగేషన్ ఇ ఇ అనసీయ, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వసూళ్ళు ముఠా కోసం ముగ్గురు సీఐలతో ప్రత్యేక దర్యాప్తు బృందం

**యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ ముసుగులో నిరుపేదల నుంచి 3 కోట్ల రూపాయలు వసూళ్ళు చేసిన ముఠా కోసం ముగ్గురు సీఐలతో ప్రత్యేక దర్యాప్తు బృందం**

**వెలుగుమట్ల భూ వివాదంకు సంబంధించి ఇప్పటికి 24 కేసులు నమోదు.**

**60 మంది నిందితులు, 11 మంది అరెస్ట్**

**అడిషనల్ డీసీపీ లా !!ఆర్థర్**

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త.

ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో దురాక్రమణకు పాల్పడి, పేదలను మోసగించిన వారిపై ఫిర్యాదుల సంఖ్య రోజు రోజుకూ పెరుగుతోందని అడిషనల్ డీసీపీ లా !! ఆర్థర్ ప్రసాద్ రావు వెల్లడించారు.యూసిసీఆర్ఎల్ (యంఎల్) ఓపీడీఆర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారంతో వెలుగుమట్ల నిరుపేద బాధితుల నుంచి సుమారు 3 కోట్ల రూపాయల వరకు వసూళ్ళు చేసి మోసం చేశారని ఆయన చెప్పారు.పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు బాధితుల నుంచి వసూల్లు చేసిన డబ్బు మొత్తాన్ని రికవరీ చేసేదిశగా పోలీసు శాఖ చర్యలు చేపట్టిందన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూములు ఇస్తామంటూ డబ్బు వసూల్లు చేసిన వారిపై జిల్లా వ్యాప్తంగా ఆరు పోలీస్ స్టేషన్లలో ఇప్పటి వరకు అందిన ఫిర్యాదుల మేరకు 24 కేసులు నమోదే చేసినట్లు చెప్పారు. వీటిలో స్టేషన్ల వారీగా ఖానాపురం హావేలీలో 19 కేసులు, రఘునాథపాలెం, కొణిజర్ల, చింతకాని, సత్తుపల్లి, ఏన్కూరు స్టేషన్లలో ఒక్కో కేసు చొప్పున మొత్తం 24 కేసులు నమోదు చేశామన్నారు. ఈ కేసుల్లో 60 మంది నిందితులు కాగా, ఇప్పటివరకు 11 మందిని అరెస్ట్ చేశామన్నారు. బాధితుల ద్వారా వివిధ పోలీస్ స్టేషన్లలో తమకు అందుతున్న ఫిర్యాదుల్లో దాదాపు నిందితుల పేర్లు ఒకే విధంగా ఉన్నాయని చెప్పారు. వెలుగుమట్ల బాధితులకు ఇచ్చిన హామీ మేరకు నిందితుల నుంచి వసూళ్ల డబ్బును రాబట్టే దిశగా చర్యలు చేపట్టామని చెప్పారు. ఇందులో భాగంగానే ముగ్గురు సర్కిల్ ఇన్స్పెక్టర్లతో సొమ్ము రికవరీకి అవసరమైన దర్యాప్తు చర్యలు తీసుకున్నామన్నారు. బాధితుల నుంచి వసూల్లు చేసిన డబ్బుతో నిందితులు ఆస్తులు సంపాదించినా, కొనుగోలు చేసినా, వాటిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. బాధితుల సొమ్మును రికవరీ చేసి వారికి అప్పగించే విషయంలో పోలీసు శాఖ చిత్తశుద్ధితో ఉందని వివరించారు.అరెస్ట్ అయిన నిందుతులు1) కొప్పెర వెంకన్న 42 సం,, నామవరం(వి), మోతె(ఎం), సూర్యాపేట2)కొట్టె బసు, 39 సం,, వెలుగుమట్ల ఖమ్మం. ఏన్కూరు మండలం కేసుపల్లి గ్రామం 3) సంపంగి వెంకటాచలం 43 సం,, గోపాలపురం ఖానపురం4) బల్లి శ్రీనివాసరావు, 45సం, వినోభా నవోదయ కాలనీ బుర్దా రాఘవపురం ఏన్కూరు మండలం 5)తాళ్లూరి కృష్ణ 50 సం,, కవిరాజునగర్, వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం.6)ముదిగ !! బుడిగె రాములు వెలుగుమట్ల ఖమ్మం అర్బన్ 7)మంకిడి లింగరాజు !! ఇంకిడి లింగ రాజు 66సం,, లచ్చగూడెం (|), ఏన్కూరు మండలం, ప్రస్తుతం వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం.8)రాచకొండ నరసింహా చారి !! చారి సహకారనగర్, భూదాన్ కాలనీ, వెలుగుమట్ల, ఖమ్మం9)దండా లింగయ్య 50సం,,బోసు బొమ్మ సెంటర్ ఖమ్మం10) పోలెబోయిన ముత్తయ్య, గేదిదిళి (లీలి), ఆర్గనైజర్. మద్దువాపల్లి (వి), కామేపల్లి మండలం. 11) దండా లింగస్వామి

## అక్రమ సంబంధానికి అడ్డుగా భర్తను

# ప్రియుడితో కలిసి హత్య చేసిన భార్య

**గుట్టు చప్పుడు కాకుండా నాటకం....**

**కూతురు చిన్నారి మాటలతో వెలుగు చూసిన ఉదంతం...**

**పోలీసులను ఆశ్రయించిన కుటుంబీకులుఆలస్యంగా వెలుగులోనికి.........**

చండ్రుగొండ ప్రభాతవార్త

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చండ్రుగొండ మండలంలో దారుణం చోటుచేసుకుంది కట్టుకున్న భర్తనే ప్రియుడు తో కలిసి కడ తేర్చిన భార్య.. ఆలస్యంగా వెలుగులోనికి వచ్చిన ఘటన వివరాల్లోనికి వెళ్తే చండ్రుగొండ మండలం తిప్పనపల్లి గ్రామం డి వి నగరానికి చెందిన షేక్ జాఫర్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చింతలపూడి కి చెందిన ఖతిజ తో గత 13 సంవత్సరాల క్రితం వివాహం జరగగా వీరికి 12 సంవత్సరాల అబ్బాయి తో పాటు 8 సంవత్సరాల పాప ఉన్నారు పది సంవత్సరాలుగా తిప్పనపల్లి లోనే సెంట్రింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్న జాఫర్ మూడు సంవత్సరాల క్రితం చింతలపూడి కి మకాం మార్చి అక్కడే జీవనం సాగిస్తున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన ఓ యువకుడితో ఖతిజ కు పరిచయం ఏర్పడింది ...అది కాస్త అక్రమ సంబంధం గా మారింది దీంతో భర్తకి భార్య పై అనుమానం వచ్చి మందలించిన మార్పు రాలేదు అత్తమామలకి చెప్పిన మొదటగా నమ్మలేదు దీంతో కుటుంబాన్ని అక్కడే వదిలేసి గత ఆరు నెలల క్రితం తిప్పనపల్లి చేరుకున్నాడు దీంతో చింతలపూడి లోనే ఉంటున్న భార్య ఖతిజ ప్రవర్తన పై తల్లిదండ్రులకు అనుమానం వచ్చి ఆరా తీయగా ప్రియుడుతో అడ్డంగా దొరికి పోవడంతో కూతుర్ని ఓ గదిలో నాలుగు రోజులు బంధించి గద్దించినట్లు సమాచారం. దీంతో భర్తతోనే కాపురం చేసుకుంటానంటూ నమ్మబలికి న ఖతీజ జాఫర్ కి సర్ది చెప్పి అక్కడినుండి తిప్పనపల్లి పంపించిన ఖతిజాను కొంతకాలం బాగానే ఉన్నా ప్రియుడుని మర్చిపోలేక ప్రియుడు కొనిచ్చిన సెల్ ఫోన్తో జాఫర్ ఇంట్లో లేని సమయంలో రహస్యంగా మాట్లాడుతూ తన అక్రమ సంబంధాన్ని కొనసాగించుకుంటూ వస్తు క్రమంలో జాఫర్ కి అనుమానం వచ్చి భార్య భర్తల మధ్య గొడవలు మొదలయ్యాయి భార్య అక్రమ సంబంధాన్ని పట్టుకోవాలన్న జాఫర్ కాపు కాయగా నీవు వేరే ఫోన్ తో మాట్లాడుతున్నావు అని అడగగా మొదటగా బుకాయించింది దీంతో మద్యం సేవించి ఇంట్లో నిద్రిస్తున్నట్లు నటిస్తున్న జాఫర్ కి తను వద్ద దాచుకున్న సెల్ ఫోన్ తో రహస్యంగా మాట్లాడి దాసిన సెల్ ఫోన్ జాఫర్ దాయడంతో ఈ విషయం బయటికి వస్తే తమ అక్రమ సంబంధం బట్టబయలుతుందని భావించిన ఖతిజ ప్రియుడు సాయంతో జాఫర్ ని ఖతం చేయాలని పన్నాగం పన్నింది అనుకున్నట్లుగానే ఈనెల 11 తారీఖున రోజు మాదిరిగా గానే జఫర్ పని ముగించుకొని మద్యం సేవించి ఇంటికొచ్చిన జాఫర్ ని అంతం చేసే అందుకు ఇదే అనువైన సమయం అనుకొని చింతలపూడిలో ఉన్న ప్రియుడికి ఫోన్ చేసి పిలిపించింది దీంతో ప్రియుడు తిప్పనపల్లి చేరుకొని సమయం కోసం వెయిట్ చేస్తున్న ప్రియుడికి అర్థరాత్రి ఫోన్ చేయగా అప్పటికే తిప్పనపల్లి చేరుకున్న ప్రియుడు ఇంట్లోకి వచ్చి ఇద్దరు కలిసి దిండు ముఖంపై పెట్టి ఊపురాడకుండా చేయడంతో పక్కనే పడుకున్న కూతురు చిన్నారి అరవడంతో కూతుర్ని బెదిరించి ఓ గదిలో బంధించి ఈ విషయం ఎవరికైనా చెప్తే నిన్ను కూడా చంపేస్తాం అంటూ భయపెట్టరూజావర్ మృతి చెందడంతో ప్రియుడు చింతలపూడి వెళ్లిపోయాడు తెల్లవారి ఖతిజ నాటకం ఆడి తన భర్త జాఫర్ మద్యం సేవించి గుండె ఆగి అర్ధరాత్రి మృతి చెందాడని అందరూ నమ్మే అంతగా బోరు బోరున విలపించిన తీరు చూస్తే అక్కడున్నవారు నిజంగానే నమ్మి వారి మత చార ప్రకారం జాఫర్ మృతదేహాన్ని శుక్రవారం ఖననం చేశారు అదే రోజు రాత్రి ప్రియుడుతో మాట్లాడడంతో అనుమానం వచ్చిన కుటుంబీకులుశనివారం నిలదీయడంతో ముందుగా బుకాయించింది కూతురు చిన్నారి నోరిప్పడంతో జరిగిన ఘటన వెలుగులోనికి వచ్చింది చిన్నారిని కుటుంబీకులు అడగగా ఆ రోజు రాత్రి మా అమ్మతో పాటు మరొకరు వచ్చి మా నాన్నని ముఖంపై దిండు పెట్టి ఊపిరి ఆడ కుండా చేసి చంపేశారు నేను చూసి ఆరిశాను మా అమ్మ నన్ను బెదిరించింది ఇది ఎక్కడైనా చెప్తే నిన్ను కూడా చంపేస్తాం అంటూ గద్దించటంతో భయపడి చెప్పలేదు అంటూ అందరూ ముందు చిన్నారి తెలపడంతో అప్పుడు ఖతీజ ఒప్పుకోవడంతో ఖతిజ ను చితకబాది పోలీసులకు సమాచారం ఇవ్వడంతో రంగ ప్రవేశం చేసిన పోలీసులు ఖతిజ ను కటకటాల పాలు చేశారు కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు ఇదిలా ఉండగా ఖతిజ పోలీసుల అదుపులో ఉండగా ప్రియుడు కోసం చింతలపూడి కి పోలీసులు వెళ్ళినట్లు సమాచారం ఇదే విషయంపై ఎస్సై నీ వివరణ కోరగా కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చే పడుతున్నట్లు తెలిపారు హత్య చేయబడ్డదా లేక సహజ మరణమా పూర్తి వివరాలు తెలియాలి అంటే ఖననం చేసిన మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం చేస్తే రిపోర్ట్ ప్రకారం కేసు నమోదు చేయటం జరుగుతుందని ఎస్ఐ శివరామకృష్ణ తెలిపారు

# ఉరేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**పాఠశాల యాజమాన్యమే కారణం అంటూ ఆరోపణలు**

లక్ష్మీదేవిపల్లి ప్రభాతవార్త

లక్ష్మీ దేవిపల్లి మండలంలోని శ్రీ చైతన్య పాఠశాలలో పదో తరగతి చదువుతున్న అప్పం నితీష్ (16) శుక్రవారం మధ్యాహ్నం ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందిన సంఘటన లక్ష్మీ దేవి పల్లి మండలంలోని అశోక్ నగర్ లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... టేకులపల్లి మండలం కొయ్యగూడెంకు చెందిన అప్పం మోనిక లక్ష్మీ దేవిపల్లి మండలంలోని అశోక్ నగర్లో అద్దెకుంటూ టైలరింగ్ చేసుకుంటూ నితీష్ ని చదివించుకుంటుంది. శ్రీ చైతన్య లక్ష్మీ దేవిపల్లి పాఠశాలలో గత కొన్ని రోజుల క్రితము పాఠశాలలో విద్యుత్తు లైట్లు పగలగొట్టాడని నెపంతో లక్ష్మీ దేవిపల్లిలో కే1 బ్రాంచ్లో చదువుకుంటున్న నితీష్ ని సంక్రాంతి పండుగ తర్వాత భజన మందిర్ వద్ద ఉన్న కే2 బ్రాంచ్ శ్రీ చైతన్యకు మార్చడంతో నితీష్ అప్పటినుండి మనస్థాపానికి గురవుతూ ఉన్నాడు. శ్రీ చైతన్య ఉపాధ్యాయులు ఒత్తిడి కారణంగానే నితీష్ చనిపోయినట్లు కుటుంబ సభ్యులు, పాఠశాలలో చదువుకుంటున్న తోటి విద్యార్థులు ఆరోపిస్తున్నారు. విషయం తెలుసుకున్న లక్ష్మీ దేవి పల్లి పోలీసులు నితీష్ మృతదేహానికి కొత్తగూడెంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సంఘటనపై లక్ష్మీ దేవిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# పౌర సరఫరాల శాఖ ఆకస్మిక దాడులు

# 34 అక్రమ గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 13:

మండల కేంద్రంలోని హోటళ్లు, కిరాణా దుకాణాలపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు శుక్రవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ ఉంచి, అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు జిల్లా కలెక్టర్, సివిల్ సప్లై జిల్లా అధికారి ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో మొత్తం 34 అక్రమ గ్యాస్ సిలిండర్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. కిరాణా షాపులు, హోటళ్లలో అక్రమంగా దాచిన సిలిండర్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. సామాన్యుల అవసరాన్ని ఆసరాగా చేసుకుని ఎక్కువ రేట్లకు అమ్ముతున్న వారిపై చర్యలు చేపడతామని అధికారులు హెచ్చరించారు. గ్యాస్ కొరత లేదని, అవసరానికి మించి నిల్వ ఉంచి అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని సహాయ పౌరసరఫరాల శాఖ అధికారి వరదరాజులు హెచ్చరించారు. ప్రజలకు సరిపడా గ్యాస్ నిల్వలు అందుబాటులో ఉన్నాయి. ఎవరూ ఆందోళన చెంది అధిక ధరలకు కొనవద్దు. అక్రమంగా నిల్వ చేసే వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఆర్ఐ నెక్కిలి వెంకటేశ్వర్లు, భద్రాచలం డిప్యూటీ తహసీల్దార్ రాజులు, ఇల్లెందు ఆర్ఐ రాంబాబు, జూలూరుపాడు పోలీసులు పాల్గొన్నారు.

# రూ.10 లక్షల కు ఐపీ దాఖలు.

ఖమ్మం లీగల్ :

ఖమ్మం జిల్లా,కొణిజర్ల మండలం, తనికెళ్ళ కు చెందిన మేకల తిరుపతి రావు,మేకల గోపి మేకల ముత్తయ్య మేకల యల్లయ్య లురూ.10 లక్షల 9 వేల కు స్థానిక ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఐపీ దాఖలు చేశారు. కేసులో మొత్తం 11 మందిని రుణదాతలను ప్రతి వాదులుగా చేర్చారు.వ్యాపారాన్ని అభివృద్ధి చేయడం కోసం ప్రతివాదుల వద్ద రుణాన్ని తీసుకున్నామని, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నందున అప్పులు చెల్లించే పరిస్థితి లేదని, తమని దివాలాదారులునగా ప్రకటించాలని కోరుతూ న్యాయవాది ద్వారా శుక్రవారంకోర్టులో ఐపీ దాఖలు చేశారు.

# వరిగడ్డి వాము దగ్ధం

వైరా రూరల్ మార్చి 13 ప్రభాత వార్త :

వైరా మండల పరిధిలోని గరికపాడు గ్రామంలో పార్థివ దేహం



ఊరేగింపులో అపశృతి బాణాసంచా కాల్చడం తో పక్కనే ఉన్న వరిగడ్డి వాముకుఅంటుకున్న నిప్పుగరికపాడు గ్రామానికి చెందిన శీలం అంజిరెడ్డి అనే రైతు కు చెందిన 15 ఎకరాల వరిగడ్డి వాము దగ్ధంసుమారు లక్ష రూపాయల విలువైన ఆస్తి నష్టం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

# సైడ్ డ్రైన్‌పూడిక పనుల పరిశీలన

తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త

తల్లాడ మేజర్ పంచాయితీలో గత పది రోజుల నుండి చేస్తున్న సైడ్ డ్రైన్‌పూడిక పనులను తల్లాడ మేజర్ పంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా డ్రైన్లలో తీసిన పూడికను శుభ్రంగా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి కృష్ణారావు పాల్గొన్నారు.



# ఐటిసి సిఎస్ఆర్ నుండి రూ.50 లక్షల నిధులతో డ్రైన్లు మంజూరు చేయడం అభినందనీయం

పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



బూర్గంపహాడ్, ప్రభాతవార్త: సారపాక ఐటిసి పిఎస్‌పిడిసిఎస్ఆర్ నిధుల నుండి 50 లక్షల విలువైన సిసి డ్రైన్లు మంజూరు చేయడం అభినందనీయమని పినపాక నియోజకవర్గం పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఐ టి సి పి ఎస్ పి డి సి ఎస్ ఆర్ నిధుల నుండి మంజూరు చేసిన 4 సీసీ డ్రైన్లను శుక్రవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎడమకంటి పిచ్చిరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి టెంపుల్ దగ్గర భూమి పూజ నిర్వహించి కొబ్బరికాయలు కొట్టి జెసిబి తో మట్టి తవ్వి శంకుస్థాపన చేశారు. అనంతరం నాగినేని ప్రోలు జండా చెట్టు దగ్గర, గొమ్మూరు కాలనీలో, గాదె వెంకటేశ్వర్ రెడ్డి దగ్గర డ్రైన్ ప్రారంభోత్సవాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఐటీసీ ఉండడం మండల ప్రజల అదృష్టం అని అన్నారు. ఐ టి సి ఎస్ ఆర్ నిధుల నుండి ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా విద్య వైద్యంపై ఖర్చు చేస్తున్నారని తెలిపారు. సిఎస్ఆర్ నిధుల నుండి మరిన్ని అభివృద్ధి పనులు తెప్పించుకొని గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పలు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో పూర్తి అయిన వారికి పూర్తిస్థాయిలో బిల్లులు మంజూరయ్యాయని రెండో విడత ఏప్రిల్ 16న ప్రారంభమవుతాయని అన్నారు. అర్హులై ఉండి దరఖాస్తు చేసుకునే వారు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ భజన సతీష్, ఎంపీడీవో జమలారెడ్డి, స్థానిక పంచాయతీ కార్యదర్శి స్పందన, ఐ టి సి వీఆర్వో మేనేజర్ చెంగల్ రావు, ఐఎన్టీయూసీ నాయకులు మారం వెంకటేశ్వర రెడ్డి, బూర్గంపహాడ్ ఉప సర్పంచ్ గుండె వెంకన్న, యువజన నాయకులు భజన ప్రసాద్, పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, ఇంగువ రమేష్, దుగ్గెంపూడి శేశిరెడ్డి, ఆవుల నాగిరెడ్డి, గాదె వెంకటేశ్వర రెడ్డి, ఎడమ కంటి రోషి రెడ్డి, పాలెం లక్ష్మిరెడ్డి, చంచలపు శ్రీనివాసరావు, ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, కైపు శ్రీనివాసరెడ్డి, సారెడ్డి అశోక్ రెడ్డి, సుశాంత్ రెడ్డి మండల యువజన పార్టీ అధ్యక్షుడు నిమ్మల హరీష్ యాదవ్, సంతోష్, భాస్కరరావు, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దునుకు రాము, కందుల రాము యాదవ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ సింప్లీ సాయి, రాగా నరేష్, బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నారి అభినందనీయుడు

తహసీల్దార్ శ్రీనివాస్, సిఐ రాజువర్మ

చర్ల, మార్చి 13 (ప్రభాతవార్త )



వేసవిలో ప్రజల దాహార్తిని తీరుస్తున్న ధనికొండ చిన్నారి సేవలు అభినందనీయమని తహసీల్దార్ శ్రీనివాస్ సిఐ రాజువర్మ అన్నారు. మొయిన్ రోడ్డులో చిన్నారి తన తల్లిదండ్రులు దనికొండ నర్సింహారావు అనసూయ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా రహదారి వెంట వెల్లే పాదాచారుల దాహార్తిని తీర్చడం సంతోషకరమని పేర్కొన్నారు. ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత మంది నిర్వహించాలని కోరారు. చిన్నారిని స్పూర్తిగా తీసుకొని మరిన్ని ప్రాంతాలలో చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో ఎస్ ఐ కేశవ్ ఆర్ఐ నరసింహారావు మీకోసం మేమున్నాము సంస్ద చైర్మన్ నీలి ప్రకాష్ వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్ధి నిలయ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు తోటమల్ల రమణమూర్తి, దనికొండ చిన్నారి, దొడ్డి సూరిబాబు, సయ్యద్ అజీజ్, రౌతు నరసింహారావు, కాకి అనిల్, కొమరవరపు రవి, ఆకుల సర్వేశ్వరావు, రంగు లక్ష్మినారాయణ, తన్నీరు సాయి తదితరులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీలలో డీఎం అండ్ హెచ్‌వో శ్రమదానం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ము గూడెం మండల ంలోని దుమ్ముగూడెం, నర్సాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 100రోజుల కార్యక్రమం లో భాగంగా శ్రమదానం కార్యక్రమం పరిశుభ్రత -పచ్చదనం సమష్టి భోజనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం దుమ్ముగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్ హెచ్‌వో తుకారాం రాథోడ్ డిప్యూటీ డీఎం అండ్ హెచ్‌వో శ్రీధర్ పాల్గొన్నారు. ఆరోగ్య కేంద్రం సిబ్బంది మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెంపొందించడం, మానసిక ఒత్తిడి లేని ఆనందదాయకమైన పని ప్రదేశాన్ని సృష్టించడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని తెలియజేశారు. ఇందులో భాగంగా డీఎం అండ్ హెచ్‌వో సిబ్బందితో కలిసి ఆరోగ్య కేంద్ర పరిసరాలను పరిశుభ్రం చేశారు. అనంతరం సిబ్బంది అందరితో కలిసి ఆయన సమిష్టి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రిలోని మెడికల్ రిజిస్టర్లు, ప్రయోగశాల, ఫార్మసీ, ఐ.ఎల్.ఆర్ పాయింట్, లేబర్ రూమ్‌లను తనిఖీ చేసి, సిబ్బందికి పలు సూచనలు చేశారు.



ఈ కార్యక్రమంలో డా. రుక్మార్ రెడ్డి , హెల్త్ సూపర్వై జర్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫార్మర్ లు ప్రారంభం

### -ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చిన్న ఆర్లగూడెం, పెద్ద ఆర్లగూడెం గ్రామలలో గృహ విద్యుత్ వినియోగదారులకు ఎల్‌వోడబ్ల్యూ వోల్టేజ్‌తో ఇబ్బంది పడుతున్నారు. రెండు గ్రామాల ప్రజలు ఇట్టి విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం ఇవ్వగా, ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి రెండు గ్రామాలలో సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్మర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు విద్యుత్ అధికారులు చిన్న ఆర్లగూడెం పాయం చిన్నయ్య ఇంటి వద్ద కోడివారిగుంపు తాటి నాగేశ్వరావు ఉపసర్పంచ్ ఇంటి వద్ద పెద్ద ఆర్లగూడెం కంగాల భద్రయ్య ఇంటి వద్ద నూతన సింగిల్ ఫేస్ ట్రాన్స్ఫర్మర్‌లు ఏర్పాటు చేయటం జరిగింది. అట్టి నూతన సింగిల్ పేస్ ట్రాన్స్ఫర్మర్‌లు శుక్రవారం ఎమ్మెల్యే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. గ్రామంలో రెవిన్యూ సదస్సు పెట్టి వాటిని సవరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షులు లంక శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ అన్నె సత్యనారాయణ మూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మట్టా వెంకటేశ్వరరావు, కుంజా శ్రీనివాసరావు, మోతుకూరి శ్రీకాంత్, కొండపల్లి నరేంద్ర, తోట రమేష్, అయ్యపురెడ్డి శ్రీధర్, కోర్స నర్సింహారావు, సర్పంచ్‌లు పాయం వెంకటేష్, తామ బాలరాజు, కల్లూరి ఆదినారాయణ, ఉపసర్పంచ్ తాటి నాగేశ్వరావు, విద్యుత్ అధికారులు డీఈ, ఏఈ లైన్ ఇన్స్పెక్టర్లు, మండల సీఐ వెంకటప్పయ్యమరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు, పీఎంపీలు పరిమితికి మించి వైద్యం చేస్తే చర్యలు తప్పవు

### -డిఎం అండ్ హెచ్‌వో డా.తూకారాం రాథోడ్

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం పీహెచ్‌సిల పరిధిలోని ఆర్ఎంపీ, పీఎంపీలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు ప్రకారం డీఎం అండ్ హెచ్‌వో డా.తుకారాం రాదోడ్, డిప్యుటీ డీఎం అండ్ హెచ్‌వో శ్రీధర్‌లు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్ఎంపీలు పీఎంపీలు మితిమీరిన వైద్యం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జ్వరాలకు, ఎటువంటి రోగుల నుంచి ఐనా రక్త పరీక్షల పేరున దోపిడీ చేస్తే అలాంటి రక్త పరీక్ష కేంద్రాలను ఆర్ఎంపీ, పీఎంపీ కేంద్రాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ ప్లేట్లెట్స్ అన్నీ రకాల రక్త పరీక్షలు పిహెచ్సిలో అందుబాటులో ఉన్నాయని దగ్గరలో పిహెచ్సిలకు పంపించమని చెప్పారు. అధిక మోతాదులో స్టెరయిడ్స్ గాని యాంటీబయోటిక్, పెయిన్ కిల్లర్ ఇంజక్షన్స్ గాని సెలైన్స్ పెట్టడం గాని చేయవద్దని హెచ్చరించారు. తనిఖీకి వచ్చినప్పుడు ఎటువంటి పర్మిషన్ లేకుండా ఆర్ఎంపీ కేంద్రాలు కానీ రక్తపరీక్ష కేంద్రాలు వున్న యెడల సీజ్ చేయటం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఐవో డా.ప్రతాప్, దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రుక్మార్ రెడ్డి, డిప్యూటీ హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు సూపర్‌వైజర్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.




## కరుకు ప్రసాద్‌కు సన్మానం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వాముల దివ్య దర్శనం అనంతరం సదా శ్రీ సీతారామచంద్ర మూర్తుల సేవకు అంకితమై భద్రాచలం వస్తున్న అనేకమంది భక్తులకు గోదావరి నది తీర పవిత్రతను తన తెప్ప (బోటు) లో నదీ తీరం తిలకింప చూపుతూ అనేక భక్తుల ప్రాణాలను కాపాడుతూ పోలీసు శాఖ మన్ననలు పొందిన కరుకు ప్రసాద్ అనే యువకుడిని భారతీయ మానవహక్కుల పరిరక్షణ సంస్థ జాతీయ చైర్మన్ బి. కేశవరావు, జాతీయ డైరెక్టర్ కె.గణపతిరావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు టి.వి.నాగేంద్ర రెడ్డి, నేషనల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఐ.శ్రీనివాస్, ఎ.పి రాష్ట్ర కార్యదర్శి ఎం.మోహన్, ఇంద్రసేనారెడ్డి, డి.శ్రీనివాస్ ఆర్ఎస్ఐ పి.వెంకటరావు, నారాయణరావు, చీర వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు స్పందించిన పొల్యూషన్ అధికారులు

-కరకట్ట వద్ద డంపింగ్‌యార్డు పరిశీలన

-స్థానికుల పడుతున్న ఇబ్బందులపై ఆరా

-నివేదికను ప్రధాన కార్యాలయంకు పంపనున్నట్లు వెల్లడి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి, శాంతినగర్, సుభాష్‌నగర్, అంబాసత్రం రోడ్డు, ముదిరాజ్ బజార్‌లకు చెత్త దూపం వేసే గోదావరి నదికి ఆనుకుని ఉన్న కూనవరం రోడ్డులో గల కరకట్ట వద్ద ఉన్న డంపింగ్‌యార్డును ఎట్టకేలకు పొల్యూషన్ బోర్డు అధికారులు శుక్రవారం సందర్శించారు. జనావాసాలకు దగ్గరలో చెత్తాచెదారం వేసి కాల్చుతున్న ప్రదేశాన్ని పరిశీలించి, కాలనీవాసుల వద్దకు వెళ్ళి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ చెత్తను కాలబెట్టడం ద్వారా వ్యాపించే దట్టమైన పొగ, వాసనలతో అనేక ఇబ్బందులు పడుతున్నామని, దీని ద్వారా చర్మ వ్యాధులు, రుగ్మతలకు గురవుతున్నామని తెలియజేశారు. ప్రజలు వివరించిన అంశాల నివేదికను పొల్యూషన్ బోర్డు అధికారి హెడ్ కార్యాలయంకు సమర్పించనున్నట్లు పరిశీలించిన పొల్యూషన్ అధికారులు కాలనీవాసులకు తెలియజేశారు.



## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం మండలంలోని పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఏజీహెచ్ఎస్ కే. రేగుబల్లి 1 కేంద్రంలో 113 మంది, నర్సాపురం పరీక్ష కేంద్రంలో 170 మంది, కొత్తపల్లి ఆశ్రమ పాఠశాల పరీక్ష కేంద్రంలో 161 మంది, మొత్తం 261 మంది బాలికలు, 183 మంది బాలురు పరీక్ష వ్రాయనున్నారు. కే.రేగుబల్లి1 కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్‌గా పీ. నరసింహారావు, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా ఎస్.హనుమంత్ రావు, నర్సాపురం కేంద్రానికి బీ.శ్రీనివాసరావు చీఫ్ సూపరింటెండెంట్ కాగా, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌గా కే.శ్రీనివాసరావు, కొత్తపల్లి పరీక్షా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌గా ఎం.మోతీరు డీవోగా కే.బొర్రయ్య, కస్టోడియన్ సిట్టింగ్ స్క్వాడ్‌గా ఏ.జే. ప్రభాకర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. కే.రేగుబల్లి నందు 9 మంది, నర్సాపురం నందు 14 మంది, కొత్తపల్లి నందు 9 మంది ఇన్విజిలేటర్లుగా నియామకం జరిగింది. ఈ నెల 14వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఈ పరీక్షలు జరుగునని, విద్యార్థులందరూ ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని, ఇన్విజిలేటర్లు, సంబంధిత అధికారులు అందరూ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని దుమ్ముగూడెం ఎంఈవో సమ్మయ్య తెలియజేశారు.

# రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రిషిక్ ప్రతిభ...

లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

సంగారెడ్డి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 69వ తెలంగాణ రాష్ట్ర స్థాయి పాఠశాల క్రీడల్లో కొత్తగూడెం త్రివేణి పాఠశాల విద్యార్థి ఎం. రిషిక్ కుమార్ అద్భుత ప్రతిభ కనబరిచాడు. 9వ తరగతి చదువుతున్న రిషిక్ కుమార్ షటిల్ బ్యాడ్మింటన్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 3వ బహుమతి సాధించి పాఠశాలకు మరియు లక్ష్మీదేవిపల్లి ప్రాంతానికి గర్వకారణంగా నిలిచాడు. ఈ ఘనత సాధించిన రిషిక్ కుమార్‌ను పాఠశాల డైరెక్టర్లు గొల్లపూడి జగదీష్, వీరేంద్ర చౌదరి ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ అభినందన కార్యక్రమంలో పాఠశాల సి.ఆర్.ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపల్ శ్రీనివాస్ సింగ్, క్యాంపస్ ఇంచార్జ్ శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొని రిషిక్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# రికార్డులను సక్రమంగా నిర్వహించాలి..

- నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు...
- బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

పాల్వంచ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలోని బోలోరిగూడెం ప్రాంతంలో ఉన్న వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహారం, వసతి పరిస్థితులు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలోని స్టోర్ రూమ్‌ను తనిఖీ చేసి, అక్కడ నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నిత్యావసర సరుకులు, కూరగాయలు తదితర ఆహార పదార్థాల నిల్వలను పరిశీలించారు. సరుకుల నాణ్యత, నిల్వ విధానం, స్టాక్ రిజిస్టర్ వివరాలను పరిశీలించి, రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యత, వంటశాల నిర్వహణ, పరిశుభ్రత పరిస్థితులను కూడా పరిశీలించారు. విద్యార్థులు ఆరోగ్యకరమైన, పోషకాహారం పొందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వసతి గృహంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ వసతి గృహాలలో విద్యార్థులకు మెరుగైన వసతి, పోషకాహారం అందించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని వసతి గృహాల నిర్వహణను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ తనిఖీలో తాసిల్దార్ ధారా ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, వసతి గృహ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పాపం ఎవరిది.. శాపం ఎవరికి..!!

- చితికిపోతున్న పసి హృదయాలు...
- ర్యాంకుల వేటలో ప్రైవేట్ పాఠశాలలు
- అసువులు బాసుతున్న చిన్నారులు
- తెలిసి తెలియని వయసులో అఘాయిత్యాలు
- ప్రాణాలను కోల్పోతున్న పసి మొగ్గలు
- తల్లిదండ్రులకు తీరని గర్భశోకం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 13 ప్రభాతవార్త:

ఆల్ ఇండియా స్థాయిలో మా పాఠశాల ప్రభంజనం సృష్టించింది... రాష్ట్రస్థాయిలో మొదటి 10 ర్యాంకులు మావి... మా పాఠశాలలో చేర్పిస్తే మీ పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుంది... ర్యాంకుల ప్రభంజనం సృష్టిస్తూ విద్యారంగంలో సరికొత్త సంచలనం రేకెత్తిస్తున్న మా పాఠశాలలోనే చేర్పించాలి అంటూ ప్రైవేట్ యాజమాన్యాలు తల్లిదండ్రులను బుట్టలో వేసుకునేందుకు తీరొక్క రీతిగా ప్రచారం చేయడం అందరికీ తెలిసిందే... కానీ తీరా పాఠశాలలో చేర్పించిన తర్వాత ర్యాంకులే లక్ష్యంగా అసలు విద్యార్థులు ఏ విధంగా మనోవేదన గురవుతున్నారో అనే విషయాలు వారికి అవసరమే లేదు. పాఠశాలలోకి వెళ్లిన సమయంలో నుండి తిరిగి ఇంటికి వచ్చే సమయం వరకు ఏ ఆట పాటలు యాక్టివిటీస్ ఉండవు కేవలం చదివేవారికి ఉదయం వెళ్ళినప్పుడు నుంచి సాయంత్రం వచ్చేంతవరకు తరగతి గదిలోనే కూర్చోబెట్టి వారు ఏ విధంగా చదివితే ర్యాంకులు వస్తాయి ఇంకెన్ని గంటలు చదవాలి అంటూ ఉపాధ్యాయులు సైతం విద్యార్థులపై మరింత ఒత్తిడి చేస్తున్నారు. తెలిసి తెలియని వయసు వారిది ప్రతిక్షణం చదువు చదువు అని వారి పసి హృదయం పై ముద్ర వేయడంతో ఏం జరుగుతుందో కూడా తెలియని స్థితిలో అయోమయానికి గురై అసలు జీవితం పై విరక్తి కలిగి ప్రాణాలు తీసుకునేంత తారస్థాయికి చేరిపోతున్నారు. తల్లిదండ్రులు కూడా ర్యాంకులు వస్తేనే తమ పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని అపోహలో ఉండి ఇంట్లో కూడా అదే రకమైన ఒత్తిడి ఉండడంతో ఏం చేయాలో తెలియక పసి హృదయాలు చితికి పోతున్నాయి ర్యాంకుల వేటలో ప్రైవేట్ పాఠశాలలు మంచి మార్కులతో పాస్ కావాలని తల్లిదండ్రులు ఇలా రెండు వైపుల నుండి ఒత్తిళ్లు పెరగడంతో ఆత్మహత్యలు శరణ్యం అంటూ తను చాలిస్తున్నారు.

## - పాపం ఎవరిది శాపం ఎవరికి

పదహారేళ్ల కొడుకు మంచిగా చదివి ఏదో ఒక ఉద్యోగంలో చేరి తనను తన వృద్ధాప్యంలో తోడుగా ఉంటాడని భావించిన తల్లి తనకు తెలిసిన పని టైలరింగ్ చేసుకుంటూ ప్రైవేట్ పాఠశాలలు చేర్పించి తన కొడుకును చదివించుకుంటుంది. అమ్మ బడికి పోయి వస్తా అని చెప్పి వెళ్లిన కొడుకు మధ్యాహ్నం అయ్యే సరికి ఇంట్లో విగతజీవిగా పడి ఉండడాన్ని చూసిన ఆ తల్లి గుండె బద్దలైంది. అయ్యో బిడ్డ అని బోరున విలపించడంతో ఆ ప్రాంతమంతా కన్నీటి పర్యటమైంది. నీకు అంత పెద్ద కష్టం ఏమొచ్చింది రా నాయనా..!! ఏ కష్టమైనా నేను పడతాను కదా నాకు ఒక్క మాట ఎందుకు చెప్పలేదు అని నాకు ఇక దిక్కు ఎవరు అంటూ గుండెలు బాదుకుంటూ ఆ తల్లి రోధిస్తుంటే అక్కడున్న వారంతా గుక్క పట్టి ఏడ్చారు. చేతికందిన కొడుకు నీ జీవంగా పడి ఉండడంతో తోటి స్నేహితులు బంధువులు ఆర్తనాదాలు మిన్నంటాయి. అసలు పాపం ఎవరిది శాపం ఎవరికి వచ్చింది... పాఠశాల యాజమాన్యం చేసిన ఒత్తిళ్ల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురైన 16 ఏళ్ల విద్యార్థి తను చాలించుకున్నారు సంఘటన ఇప్పుడు జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శనివారం నుండి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రారంభం కావడంతో తోటి స్నేహితులంతా ఈ విషయాన్ని జీర్ణించుకోలేక మనోవేదన గురవుతున్నారు.

## - ర్యాంకుల వేటలో ప్రైవేట్ పాఠశాలలు...

పిల్లలు ఎలా ఆలోచిస్తున్నారు వాళ్ళ నడవడిక ఎలా ఉంది అని ఆలోచించకుండా కేవలం ర్యాంకులే లక్ష్యంగా సొసైటీలో తమ పాఠశాలకు మంచి పేరు రావాలంటే విద్యార్థులు మంచిర్యాల్ సాధించాలని ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు కఠిన నిబంధనలు జారీ చేయడంతో పాటు ఎప్పుడు చదువు అని తెలియని హింసకు గురి చేస్తున్న చాలామంది విద్యార్థులు తీవ్ర మనోవేదన గురవుతున్నారు తాను చేయని తప్పుని.. ఆకతాయితనంతో చేసిన పనిని దండిస్తూ తాను చదువుతున్న పాఠశాల నుంచి ఇంకో బ్రాంచ్ కి సదరు విద్యార్థిని పంపించడంతో తీవ్ర మనోవేదన గురై తనుసాలించుకున్నాడు తెలిసి తెలియని వయసులో ఉరికి వేలాడుతూ తన ప్రాణాన్ని కోల్పోయాడు. కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన ఈ సంఘటన ప్రతి ఒక్కరిని కలచివేసింది. తల్లితండ్రులు కూడా మారాలి ర్యాంకుల సాధించే ఒక యంత్రాల్లాగా పిల్లలను చూడకుండా ప్రశాంత వాతావరణంలో విద్యాబుద్ధులు నేర్పిస్తే అలవోకగా లక్ష్యాలను అధిగమిస్తారని చిన్న ఆలోచనను సైతం ఆయా పాఠశాలల యాజమాన్యాలు మరిచిపోయి మరింత కఠినంగా ప్రవర్తిస్తున్న తీరు ఈ విధంగా బయటపడిందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## - ఇకనైనా మారండి...

విద్యార్థుల దశ అంటే ర్యాంకులు సాధించే మిషన్లు కాదు.. ఆటపాటలతో కూడిన అర్థవంతమైన విద్యను అందిస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారని తెలిసిన గాని ప్రైవేట్ పాఠశాలలు ర్యాంకుల కోసం పరితపిస్తూ చిన్నారులపై ఆంక్షలు విధించడంతో ఏం చేయాలో తెలియక ఈ రకంగా ప్రాణాలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పాఠశాలల యాజమాన్యాలతో పాటు తల్లిదండ్రులు కూడా తమ ధోరణి మార్చుకోవాలని తమ పిల్లలకు ఏ రంగంలో ఎక్కువ ఆసక్తి ఉంటే ఆ రంగంలో వారు మరింతగా పట్టు సాధించేలా వారిని ప్రోత్సహిస్తే ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పలువురు మేధావులు చెప్తున్నారు. ఎంతగా మనోవేదన గురైతే ఈ పదహారేళ్ల విద్యార్థి ఉరి వేసుకుని తన ప్రాణాలను తీసుకునే స్థాయికి చేరుతాడో చెప్పకనే అర్థమవుతుందని, ఇకనైనా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు తీరు మార్చుకొని కేవలం ర్యాంకులే కాదు విద్యార్థులకు ప్రాణాలు కూడా ముఖ్యమని గ్రహించి ఆ రకంగా బోధన అందించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




# ప్రజలు ఆందోళన పడొద్దు...

- అందరికి సరిపడా గ్యాస్ నిల్వలున్నాయ్...
- గ్యాస్ సరఫరాపై అపోహలు నమ్మవద్దు
- గ్యాస్ బ్లాక్ మార్కెట్‌పై కఠిన చర్యలు
- అధిక ధరలకు విక్రయిస్తే ఊరుకునేది లేదు...
- వీడియో కాన్ఫిరెన్స్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

కొత్తగూడెం, మార్చి 13 ప్రభాతవార్త:



అమెరికా–ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ కొరత ఏర్పడిందని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. గ్యాస్ సరఫరాపై ప్రజల్లో గందరగోళం సృష్టించేలా జరుగుతున్న తప్పుడు ప్రచారాలను అధికార యంత్రాంగం సమర్థవంతంగా తిప్పికొట్టాలని ఆయన ఆదేశించారు. శుక్రవారం ఉదయం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్రలతో కలిసి జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్రంలో గృహ వినియోగదారులకు సరిపడా ఎల్పీజీ గ్యాస్ అందుబాటులో ఉందని, బాట్లింగ్ ప్లాంట్లలో ఎక్కడా కొరత లేదని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాల వల్లే ప్రజల్లో గందరగోళం నెలకొన్నదని పేర్కొన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో అపోహలకు లోనై అవసరానికి మించి గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకోవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 810 ఎల్పీజీ డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్పీజీ కనెక్షన్లు ఉండగా, రోజువారీగా సుమారు 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతోందని వివరించారు. గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులు, విద్యాసంస్థలు, వృద్ధాశ్రమాలు, ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో గ్యాస్ సరఫరా చేయాలని అధికారులకు సూచించారు. అపోహలను అడ్డుపెట్టుకుని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, మళ్లించడం, బ్లాక్ మార్కెట్‌కు పాల్పడడం వంటి చర్యలకు ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించదని మంత్రి హెచ్చరించారు. ఇప్పటి వరకు ఇటువంటి అక్రమాలపై రాష్ట్రవ్యాప్తంగా 288 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే మరింత కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లకు ఆదేశించారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హై లెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. ప్రతి జిల్లాలో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు, సరఫరా పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజులకొకసారి, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులకొకసారి గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకోవాలని వినియోగదారులకు సూచించారు. అపోహలు నమ్మకుండా ప్రభుత్వం గ్యాస్ సరఫరా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ... జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ సరఫరా పరిస్థితిపై నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నామని తెలిపారు. గ్యాస్ కొరతపై ప్రజలు ఎలాంటి అపోహలు నమ్మవద్దని, అక్రమ నిల్వలు లేదా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సంబంధిత శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణతో తనిఖీలు నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాథ్ బాబు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమం ఏదైనా చట్ట పరిధిలో కఠినంగా వ్యవహరిస్తాం

**- గంజాయి, అక్రమ ఇసుక, రోడ్డు ప్రమాదాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

**- సబ్ డివిజన్లో శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు**

**- వైరా ఏసిపి సాదుల సారంగపాణి వెల్లడి**

**మధిర మార్చి 13 ప్రభాతవార్త :**

వైరా సబ్ డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వైరా ఏసిపి సాధుల సారంగపాణి తెలిపారు. శుక్రవారం మధిర రూరల్ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన సబ్ డివిజన్ స్థాయి క్రైమ్ మీటింగ్ కు ఆయన హాజరయ్యారు. సందర్భంగా స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత తో పాటు పర్యావరణ చర్యలకు శ్రీకారం చుట్టారు. స్టేషన్ ఆవరణలో సీఐ లు డి మధు, దోమల రమేష్, సర్కిల్ పరిధిలోని ఎస్ఐలతో కలిసిపండ్ల మొక్కలను నాటారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, అంతర్ రాష్ట్ర సరిహద్దు కలిగిన మధిర నియోజకవర్గం, సర్కిల్ పరిధిలో సరిహద్దు గుండా అక్రమ ఇసుక రవాణా గంజాయి రవాణా, మోటార్ వాహనాల చోరీలు వంటి కార్యకలాపాలతో పాటు కోళ్ల పందాలు జూదం వంటి విషయాలపై ఆయా పోలీస్ స్టేషన్ ల పరిధిలో ప్రత్యేక నిఘాలు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇతర ప్రాంతాల నుండి ఇసుక రవాణాను నియంత్రించడంతో పాటు, సర్కిల్ పరిధిలో ఉన్న నదుల నుండి ఇసుక రవాణా కు సంబంధించి ప్రత్యేకంగా చెక్ పోస్టుల ఏర్పాటుచేసి కట్టుదిట్టమైన తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే సరిహద్దు రాష్ట్రం నుండి గంజాయి తీసుకువచ్చి అమ్మకాలు చేయడం, కొనుగోలు చేసి గంజాయిని సేవించడం చేసే వారిపై కఠినంగా వ్యవహరించనున్నట్లు ఆయన తెలిపారు. పోలీస్ శాఖ రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలో భాగంగా చేపట్టిన ..అరైవ్ అలైవ్..కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ప్రతి మండల కేంద్రంలో అవగాహన కార్యక్రమాలు చేపడుతూ ట్రాఫిక్ నియంత్రణ చర్యలను చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో కొత్తగా అమలులోకి వచ్చిన మోటార్ వాహనాల చట్టాన్ని అమలు చేసే చర్యలను చేపడుతున్నామని తెలిపారు. ద్విచక్ర వాహనాలు కార్లు ఇతర ప్రయాణికుల వాహనాలు నడిపేవారు తప్పనిసరిగా లైసెన్స్ తో పాటు ఇన్సూరెన్స్ వాహన ధ్రువీకరణ పత్రాలు అన్నింటిని కలిగి ఉండాలని తెలిపారు. లైసెన్స్ లేని వారికి మైనర్లకు వాహనాలను ఇవ్వడం నేరమని అలాగే నిబంధనకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపైముగ్గురు ప్రయాణించడం హెల్మెట్ లేకుండా వాహనాల నడపడం ట్రాఫిక్



నిబంధనలను ఉల్లంఘించడం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని దీనిలో భాగంగా తనిఖీలను ముమ్మరం చేస్తున్నట్లు ఏసిపి తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పట్టణ పరిధిలో వర్తక వ్యాపార సముదాయాల ముందు వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగే విధంగా వాహనాల నిలిపి ఉంచరాదని ఏసిపి సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నేర సంబంధ అంశాల కు సంబంధించి పోలీస్ శాఖకు ప్రజలు తమకు తెలిసిన సమాచారాన్ని అందించి శాంతి భద్రతల పరిరక్షణలో చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణలో సహకరించాలని ఏసిపి సారంగపాణి ప్రజలను కోరారు. ఈ సమావేశంలో మధిర రూరల్ టౌన్ సిఐలు డి.మధు, దోమల రమేష్, రూరల్ ఎస్సై లక్ష్మీ ్మ భార్గవి పాల్గొన్నారు.

**- చెక్ పోస్ట్ తనిఖీ చేసిన ఏసిపి**

అక్రమ ఇసుక రవాణా నియంత్రణ చర్యలో భాగంగా సరిహద్దు చిలుకూరు గ్రామంలో ఏర్పాటు చేసిన చెక్పోస్ట్ ను ఏసిపి సారంగపాణి తనిఖీ చేశారు. అక్కడ సిబ్బందికి పలు సూచనలను ఇస్తూ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు.



# ప్రభుత్వానికి కరోనా వైరసు సోకింది...

**- మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి...**

**- హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ సర్కార్ విఫలం**



**చింతకాని ప్రభాతవార్త మార్చి 13:**

తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించడంతో పాటు, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలోనూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఖమ్మం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజు విమర్శించారు. శుక్రవారం చింతకాని మండలంలోని నాగులవంచ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ నివాసంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా లింగాల మాట్లాడుతూ చింతకాని , బోనకల్లు మండలాలు రాష్ట్రంలోనే అత్యధికంగా మొక్కజొన్న పండించే ప్రాంతాలనిఆయన తెలిపారు. అయితే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ..ప్రభుత్వం మొక్కజొన్నకు రూ. 2,400 మద్దతు ధర ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు రూ. 1,600కే కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో కరోనా వంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులు ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఎలాంటి ఆపదలేని పరిస్థితుల్లో కూడా ప్రభుత్వానికి 'రాజకీయ కరోనా' సోకినట్లుగా రైతులను గాలికొదిలేశారని ఎద్దేవా చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో జిల్లా మంత్రులు, అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. గతంలో పంట నష్టం జరిగితే అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా పొలాల్లోకి వెళ్లి రైతులకు భరోసా ఇచ్చి, నిబంధనలకు అతీతంగా పరిహారం అందించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఊరూరా తిరిగి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతు భరోసా కింద రూ. 15 వేల సహాయం ఇస్తామని చెప్పి నేడు మాట తప్పుతున్నారని విమర్శించారు. అలాగే వృద్ధులకు రూ. 4 వేల పెన్షన్, వికలాంగులకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తామని ప్రకటించిన హామీలు కూడా అమలు కావడం లేదని అన్నారు. రైతు బీమా అందక రైతుల కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మేము కొత్తగా ఏమీ అడగడం లేదని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాత్రమే కోరుతున్నామని తెలిపారు. యూరియా కోసం లైన్లలో నిలబడి, కష్టపడి పండించిన పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి రైతులకు రావడం దురదృష్టకరమని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు మంకెన రమేష్, నాయకులు వంకాయలపాటి లచ్చయ్య, మండల కార్యదర్శి బొడ్డు వెంకట రామారావు, తిరమలపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, మాజీ ఎంపీపీ పొనుగోటి రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, నాయకులు గడ్డం శ్రీనివాస్, వేముల నర్సయ్య, అప్పారావు, బండి రామారావు, నాగేశ్వరరావు నన్నక నర్సింహారావు, సామినేని బాబూరావు, కోపూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ప్రభుత్వ రంజాన్ తోఫా పంపిణీ

**మధిర మార్చి 13 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముస్లింలకు ప్రతి ఏడాది రంజాన్ పండుగను పురస్కరించుకొని అందించే రంజాన్ తోఫా కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణ పరిధిలో నిర్వహించారు. 13వ వార్డు పరిధిలోని ముస్లిం కాలనీలో మున్సిపల్ కమిషనర్ అరిగెల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ



కార్యక్రమంలో చైర్ పర్సన్ సామినేని సుజాత వైస్ చైర్మన్ కోన ధనికుమార్ కమిషనర్ మున్సిపల్ కౌన్సిలర్ చేతుల మీదగా పంపిణీ చేశారు. వార్డులో ముస్లిం బజార్లో జెండాల చెట్టు వద్ద పేద ముస్లిం కుటుంబాలకు చెందిన వారికి రంజాన్ తోఫా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో వెంకటేశ్వర్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ శిరీష, జి పి ఓ లు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం ఐక్య సంఘ సభ్యులు, డెవలప్మెంట్ కమిటీ సభ్యులు ముస్లిం ఐక్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.




# సౌమ్యను ఆశీర్వదించిన ప్రెస్ క్లబ్ సభ్యులు..

**చింతకాని ప్రభాతవార్త మార్చి 13:**



చింతకాని మండల సూర్య రిపోర్టర్ అలవాల వెంకట నరసయ్య కుమార్తె అలవాల సౌమ్యని వివాహ ప్రధాననికి ముస్తాబు చేస్తున్న సందర్భంలో చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు ఆశీర్వదించి దీవించారు ఈ సందర్భంలో సుఖ సంతోషాలతో నిత్యం జీవించాలని నిండు నూరేళ్లతో భగవంతుడు చల్లగా నూతన దంపతులను ఆశీర్వదించి వారి జీవితంలో అనేక విజయాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించరు ఈ కార్యక్రమంలో రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు లింగం రాంబాబు టి యు డబ్ల్యూ జే జిల్లా కమిటీ సభ్యులు గార్లపాటి రమేష్ సభ్యులు చావాఅరుణ్, , పెరిక నందు, ఇంటి ప్రసాద్, మంద శివకృష్ణ,,చిట్టూరి నరేష్, పోతగాని పుల్లారావు పాల్గొన్నారు.

# నేను విన్నాను.. నేను ఉన్నాను..

**- చిరునోముల సర్పంచ్ చంద్రకళ....**



**బోనకల్, ప్రభాతవార్త :** కొన్ని నెలల క్రితం ఎన్నికల ప్రచారం లో చిరునోముల గ్రామం లో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని వారికి అండగా ఉంటానని మాటిచ్చి వారికి భరోసా కల్పించడమే కాకుండా ప్రజల ఆశీస్సులు, ఆదరణ తో అఖండ మెజారిటీ తో గెలిచిన సర్పంచ్ అనుమోలు చంద్రకళ గారు , గెలిపించిన ప్రజల శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తున్నారు.. అందులో బాగంగా..ఈ రోజు చిరునోముల గ్రామం లో గతంలో ఇచ్చిన హామీ మేరకు అంగవైకల్యం తో బాధపడుతున్న దొప్ప దుర్గా ప్రసాద్ కు వీల్ చైర్ ను అంద్నిచి,వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ నిమ్మతోట రఘు, వార్డు సభ్యురాలు పట్టా సుజాత, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు గూడా నర్సయ్య శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాఠశాలలో శుభ్రత కార్యక్రమం

**ముదిగొండ ప్రభాతవార్త :**

ముదిగొండ మండలంలోని పమ్మి ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల గదులు, పాఠశాల ఆవరణం, మరుగుదొడ్లను శుభ్రం చేశారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు సి హెచ్ ప్రసాద్, గ్రామ సర్పంచ్ వడ్డే మాధవరావు, గ్రామ కార్యదర్శి రఫిక్, పాఠశాల సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయంలో ఉపాధ్యాయుల పూజలు...

రుద్రంపూర్, మార్చి 13 ప్రభాతవార్త:
ఈనెల 14వ తేదీ శనివారం నుంచి జరిగే పదో తరగతి పరీక్షలలో జడ్పీ హైస్కూల్ రుద్రంపూర్ విద్యార్థిని విద్యార్థులు మంచి మార్కులతో ఉతీర్ణులు కావాలని టీచర్లు పూజలు చేసారు. విద్యార్థుల హాల్ టికెట్స్ ను స్కూల్ టీచర్లు అందరూ వచ్చి రుద్రంపూర్ రామాలయంలో పూజ చేయించి మా విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు మంచిగా రాసి అధిక శాతం వందకు వందశాతం రిజల్ట్ రావాలని పూజ చేయించుకోవడం జరిగింది.






చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## పుణ్యాల స్థాయికి చేరాయాలంటే అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయాలి...

### - జమాతే ఇస్లామి హింద్ షేఖ్ అబ్దుల్ బాసిత్



కొత్తగూడెం టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:
ఇస్లాం ఒక సార్వజనీమైన జీవిత విధానం అని, సాటి మానవుల పట్ల బాధ్యతగా వారి హక్కులను చెల్లించడమే నిజమైన దైవ భీతి, దైవ భక్తి అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని జమాతే ఇస్లామి హింద్ సభ్యులు అబ్దుల్ బాసిత్ తెలిపారు. పవిత్ర రంజాన్ మాసం శుక్రవారం సందర్భంగా మేదర్ బస్తీ, గణేష్ టెంపుల్ లోని "మస్జిద్ ఏ వహీద్" లో ఏర్పాటు అయిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రంజాన్ ఉపవాసాల ద్వారా , మనిషిని , మనిషిగా మంచి మానవతా విలువలు కలిగిన మహనీయులు గా మారే శిక్షణ పొందిన తర్వాత మిగతా పదకొండు నెలలు కూడా ఆచరణాత్మకంగా జీవించాలని, తద్వారా మనం చుట్టూ ఉన్న సమాజం లో ప్రేమ ఆప్యాయతలు పంచుతూ దైవభీతి ఆధార సత్ సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలని కోరారు. ఇస్లాం ఆధ్యాత్మిక ఆరాధన తో పాటు ఆర్థిక ఆరాధన ద్వారా సాటి మానవుల అవసరాల తీర్చాలని కోరుతుంది. అందుకే స్వచ్ఛందంగా జకాత్, సదఖా దానధర్మాలు ఇతోధికంగా చేసేలా రంజాన్ మాసం ప్రేరేపిస్తుంది అని అన్నారు. ఆకలి అంటే ఏమిటో ఆచరణాత్మకం తెలుసుకుని సాటి వారిని ఆదుకునే గుణం అలవర్చుకోవాలి అని అన్నారు. రంజాన్ మాసంలో అవతరించిన ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేసి, మానవాళి మధ్య సత్సంబంధాలు నెలకొల్పాలని కోరారు. "ద్వేషించే వారిని ప్రేమించాలని, మంచి చెడు ఒకటీ కాదు. చెడును అతి శ్రేష్టమైన మంచి ద్వారా తొలిగిస్తే మీ ప్రాణ శత్రువు సైతం ప్రాణ మిత్రుడు అయిపోవడాని గమనిస్తావు" అన్న ఖురాన్ బోధలను తు.చ తప్పకుండా పాటించాలి అని అన్నారు. రంజాన్ ఉపవాసాల ద్వారా సమాజం లో మంచిని పంచుతూ, ప్రేమానురాగాలతో ఒకరినొకరు కలిసి మెలిసి ఉండాలే ఆ పై వాడు జీవించాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్, జమాతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ ఖాన్, పట్టణ అధ్యక్షుడు షారుఖ్, . అజ్వర్ బేగ్, ఆబీద్ ,యూసుఫ్ ఖాన్, జబ్బార్, యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

## "కొత్వాల" దంపతుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు...

పాల్వంచ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:



కుల, మత, రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ప్రజాసేవే జీవనంగా ముందుకు సాగాలని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాత పాల్వంచ 46 వ డివిజన్ పరిధిలోని గడియకట్టలోని అబూ బక్ర్ మజీద్ లో ముస్లిం సోదరులకు కొత్వాల తో పాటు కార్పొరేటర్ కొత్వాల విమలా దేవి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తర్వాత ప్రాంతాల అభివృద్దే ధ్యేయంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమలో మజీద్ కమిటీ సభ్యులు షేక్ గౌస్ పాషా, ఆర్ఎంపి డాక్టర్ మస్తాన్, మహ్మద్ అహ్మద్ జానీ, షేక్ హుస్సేన్,గఫార్ భాయ్, మహ్మద్ ఎజాజ్, గ్రామస్తులు బర్ల పాపారావు, ముత్యాల కోటేశ్వరరావు, బొందిల శేషగిరి, వనమా సత్యానారాయణ, చిన్న పండు, కట్టా శ్రీను, సయ్యద్ కరీం, కరుకుల సతీష్, షేక్ మున్నావర్, షేక్ మోలాలి, షేక్ చోటపాషా, షేక్ జానీ భాయ్, షేక్ కైసర్, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఎగ్జామ్ కిట్ల పంపిణీ



లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:
లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్లపాడు తండ గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాల (బాలురు)లో చదువుకుంటున్న 10వ తరగతి 49 మంది విద్యార్థులకు శుక్రవారం పరీక్షల కోసం అవసరమైన ఎగ్జామ్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కిట్లను చేతన ఫౌండేషన్ సహకారంతో బానోత్ శ్రీను ఆధ్వర్యంలో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు లాకావత్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, ఇతరులు పాల్గొన్నారు.

## ఈ నెల 17 నుండి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు...

### - సమస్యల పరిష్కారం కోసం పోరాటాలకు సిద్ధం కావాలి...
### - వాల్ పోస్టర్‌ను విడుదల చేసిన ఎఐటియుసి నాయకులు



కొత్తగూడెం, మార్చి 13 ప్రభాతవార్త:
సింగరేణి లో కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందినందున గుర్తింపు సంఘం ఏఐటియుసి ఆందోళన కార్యక్రమాలకు పిలుపు నిచ్చిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం శేషగిరిభవన్ లో జరిగిన వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు గడిచినా యాజమాన్యం కొన్ని సమస్యల ను స్ట్రక్చర్ కమిటీ సమావేశాల్లో అంగీకరించి ఇంత వరకు వాటిపై అమలు కోసం యాజమాన్యం సర్క్యులర్ లు జారీ చేయలేదని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా మారుపేర్ల విజిలెన్స్ కేసుల సమస్య, సొంత ఇంటి పథకం, పెర్క్స్ పై ఇన్ కం టాక్స్ సమస్య, డిస్మిస్ కార్మికుల కు ఒక అవకాశం కల్పించాలని కోరడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమస్యలను పరిష్కరించకుండా నిరక్ష్యం చేస్తుందని కనుక భవిష్యత్తు కార్యాచరణ వాల్ పోస్టర్ను విడుదల చేసింది, ఏఐటియుసి ఈ నెల 17 నుండి 30 వరకు సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను, ఏప్రిల్ లో జరగబోయే సమ్మె విజయవంతం చెయ్యాలని పిలుపు నివ్వడం జరిగిందని, కావున జరగబోయే ఆందోళన కార్యక్రమంలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని సింగరేణి మనుగడను కాపాడాలని కోరారు, ఈ కార్యక్రమంలో కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరస్వామి, ఆఫీస్ బ్యారర్స్ సందబోయిన శ్రీనివాస్, ఎస్ నాగేశ్వరరావు, ఎఐటియుసి నాయకులు మాతంగి లింగయ్య, లక్ష్మీనారాయణ, బండారి మల్లయ్య, మండల రాజేశ్వరరావు, నరేష్,నితిన్, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వార్డ్ మెంబర్ల శిక్షణ కార్యక్రమం...

### - ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీఓ శ్రీనివాస్

లక్ష్మీదేవిపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:



మండల పరిధిలోని లోతువాగు గ్రామ పంచాయితిలోని రైతు వేదికలో గత 5 రోజులుగా జరుగుతున్న వార్డు మెంబర్ల శిక్షణ కార్యక్రమ్మం విజయవంతంగా ముగిసింది. శుక్రవారం చివరి రోజున జరిగిన శిక్షణ కార్యక్రమానికి ఎంపీఓ శ్రీనివాస్ ముఖ్య అతిధిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులను ఉద్దేశించి ఎంపీఓ మాట్లాడారు. వార్డులలో పారిశుధ్యం,విధి దీపాల ఏర్పాటు పై దృష్టి సారించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీలో బకాయిలు ఉన్న ఇంటి పన్నులను వసులు చేయాలన్నారు. పంచాయితీలలో సమస్యలను పరిష్కరించి తమ తమ పంచాయితీలను ఆదర్శ పంచాయతీలుగా నిలపాలని సూచించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న వార్డు సభ్యులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీలు ప్రవీణ్, కృష్ణ ప్రసాద్, వంశీ, వెంకట్, బాలాజీ, పాల్గొన్నారు.



## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి...

### - సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థి మహాసభ...



**పాల్వంచ టౌన్, మార్చి 13 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం శేషగిరి భవన్లో సాదిక్ ఫౌండేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం వందలాది మంది విద్యార్థులతో విద్యార్థి మహాసభ ఏర్పాటు చేసారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని కోరుతూ ఈ మహా సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, మిసెస్ ఇండియా, ఫిట్ ఇండియా అంబాసడర్ అయిన డాక్టర్ ఎం. ఎ. ఫర్హా పాల్గొన్నగా సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ సభ కు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ... విద్యకు తప్పనిసరిగా బడ్జెట్ ప్రభుత్వం పెంచాలని, అందుకు ఇప్పుడున్న బడ్జెట్ సుమారు 8 శాతం ఉందని దాన్ని తప్పక 20 శాతం పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్య ను ప్రభుత్వం పట్టించుకోవాలని యంగ్ ఇండియా పాఠశాల ల కంటే గ్రామీణ పాఠశాలను పటిష్టం చేయాలనీ హరగోపాల్ కోరారు. ఈ సందర్భంగా సాదిక్ ఫౌండేషన్ చైర్మన్ సాదిక్ అలీ మాట్లాడుతూ... జనగామ జిల్లా కేంద్రం లో విద్యా బడ్జెట్ పెంచాలని విద్యా గర్జన, పెద్దపల్లీ, ఖమ్మం జిల్లా కేంద్రా ల లో సభలు జరుపమాని ఇప్పుడు కొత్త గూడెం విద్యా సభ తో నైనా ప్రభుత్వం కళ్ళు తెర్చి విద్య కు 20 శాతం బడ్జెట్ కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమం లో మిస్సెస్ ఇండియా ఫర్హా మాట్లాడుతూ... విద్య కు నిధులు కేటాయించ కుండా ప్రభుత్వం ఎన్ని చేసిన వ్యర్థం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి నాయకులు అజిత్, జిల్లా అధ్యక్షులు సాహిద్ బహుజన ఐక్య వేదిక బాధ్యులు దేవదానం తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సందర్శించిన మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్

**ఖమ్మం వ్యవసాయం, ప్రభాతవార్త :**

ఖమ్మం నగరంలోనే వీడియోస్ కాలనీలో ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను మార్కెటింగ్ శాఖ అడిషనల్ డైరెక్టర్ లక్ష్మణుడు శుక్రవారం సందర్శించారు. కూరగాయలు, ఆకుకూరల స్టాల్స్ ను పరిశీలించారు. రైతులతో మాట్లాడి ఎం పంటలు పండిస్తారు.. ఎంత ఆదాయం వస్తుంది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మార్కెట్ కు నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలు తీసుకు రావాలని సూచించారు. రైతులకు కల్పిసున్న సౌకర్యాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా మార్కెట్లో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ మరియు సెర్ఫ్ మరియు నాబార్డ్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినీ సరస్ మేళాను సందర్శి చించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా స్వయం సహాయక సంఘం సభ్యులు తయారు చేసిన వస్తువులను పరిశీలించారు. స్వయం సహాయక సభ్యులతో మాట్లాడి



వస్తువుల తయారీ విధానం, అమ్మకాలు, మార్కెటింగ్ సౌకర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అలీం, అధికారులు ఆంజనేయులు, ఎస్టేట్ అధికారి శ్వేత పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్లు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు

**- జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్**

**ఖమ్మం మార్చి 13, ప్రభాతవార్త:**

అమెరికా ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో ఎల్పిజి సిలిండర్ల సరఫరాను పర్యవేక్షి ంచేందుకు పౌర సరఫరాల కమిషనర్ (సిసిఎస్) శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎల్.పి.జి. సిలిండర్ల నల్లబజారు దారి మళ్ళింపులను నిరోధించేందుకు ప్రతి జిల్లాలో జిల్లా ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సి.సి.ఎస్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఎనర్జీ సప్లయ్ మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయబడింది. జిల్లా కలెక్టర్ ఐఓసిఎల్, బిపిసిఎల్, హెచ్పిసిఎల్ సేల్స్ అధికారులు అన్ని ఎల్పిజి డీలర్లతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎల్పిజి సిలిండర్ల సరిపడా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఎట్టి పరిస్థితులలోను భయపడవలసిన అవసరం లేదని స్పష్టం చేశారు. అనవసరంగా సిలిండర్లు నిల్వ చేసుకోవద్దని, కృత్రిమ కొరత సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే సందర్భంగా నల్లబజారు దారి మళ్ళింపులను నిరోధించేందుకు భారీ తనిఖీలు నిర్వహించబడ్డాయి. ఖమ్మం రూరల్ డి టి నిర్వహించిన దాడులలో 18 ఎల్పిజి సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు. బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నారు.



ఎల్పిజి సిలిండర్ల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా లేదా నల్లబజారుకు సంబంధించిన సమాచారం తెలిసినా వెంటనే సమీపంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని,పౌర సరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రజల అవసరాలను తీర్చేందుకు నిరంతరం అప్రమత్తంగా ఉందని అధికారులు వెల్లడించారు. గ్యాస్ సిలిండర్ లను బ్లాక్ మార్కెట్కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్ హెచ్చరించారు. గ్యాస్ సిలిండర్లను కృత్రిమ కొరత సృష్టించాలని ప్రయత్నించిన అటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఎటువంటి సమాచారం వచ్చినా కూడా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం అందించి కృత్రిమ కొరత ను నిరోధించాలని విజ్ఞప్తి చేశారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం

**- ముగిసిన ఇంటర్ పరీక్షలుటెన్త్ పరీక్షలు**

**- ఉదయం 9:30 నుంచి 12:30 వరకు పరీక్షలు నిర్వహణ**

**- ఉన్నత పాఠశాలలు 425**

**- మొత్తం విద్యార్థులు విద్యార్థులు 17,293**

**- పరీక్షా కేంద్రాలు 98**

**- చీఫ్ సూపరింటెండెంట్లు 98**

**- ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 6**

**- ఇన్విజిలేటర్లు 1,658**

**- డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 100**

**- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్**

**ఖమ్మం విద్యా విభాగం మార్చి13,ప్రభాతవార్త :**

పదో తరగతి పరీలకు రంగం సిద్ధమైంది. నేటి నుంచి జరిగే 10వ తరగతి వరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్షల నిర్వహణకు 98 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా లో మొత్తం 17,293 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 16,975 మంది ఉండగా, ప్రైవేట్ విద్యార్థులు 318మంది ఉన్నారు. కాగా, నిర్ణీత తేదీల్లో పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30గం టల వరకు జరుగుతాయి. అయితే, ఫస్ట్ లాంగ్వేజ్, కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్షలు 9:30 నుంచి 12:50గంటల వరకు జరగనున్నాయి. కాగా, విద్యార్థులను 8:30గంటల నుంచే కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. 9:35గంటల తర్వాత అనుమతి ఉండదని అధికారులు వెల్లడించారు. అలాగే, విద్యార్థులు సమయా నికి కేంద్రాలకు చేరుకునేగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించనుంది. అంతేకాక కేంద్రాల వద్ద పోలీసు ఆంక్షలు అమలుచేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలనిఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశించారు.ఏమైనా ఇబ్బందులు ఎదురైతే విద్యార్థులు సంప్ర దించేలా విద్యాశాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. అవసరమైన విద్యార్థులు 83318 51510 నంబరుకు ఫోన్ చేస్తే ఉద్యోగులు వారి సం దేహాలను నివృత్తి చేస్తారు. పరీక్షల నిర్వహణకు ఈసారి జిల్లా యంత్రాంగం కట్టు జట్టమైన ఏర్పాట్లు చేశారు. ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఫ్లయింగ్ స్క్వాడ్ సిట్టింగ్ స్క్వాడ్ లను పటిష్టం చేశారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఎక్కడ ఎటువంటి ఘటనలుకు తావు లేకుండా పరీక్షలు సజావుగా ముగియటంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

# జిల్లాలో వంట గ్యాస్ కొరత లేదు

**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- సరిపోను వంట గ్యాస్ నిల్వలు..**

**- ప్రజలు ఎటువంటి ఆందోళన చెందొద్దు**

**జిల్లా కలెక్టర్ఖమ్మం, మార్చి 13, ప్రభాతవార్త:**

జిల్లాలో సరిపోను గృహావసరాల వంట గ్యాస్ నిల్వలు ఉన్నాయని, ప్రజలు ఎటువంటి ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్యాస్ ఏజెన్సీ ల డీలర్ లు, గ్యాస్ కంపెనీల సేల్స్ ఆఫీసర్ లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షి ంచారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి మాట్లాడుతూ.. అమెరికాఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని తెలిపారు. ఈ దిశగా అధికారులు, గ్యాస్ డీలర్లు ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. గ్యాస్ కొరత ఉందని, అవసరం లేకున్నా బుకింగ్ చేసుకోవడం, ఆందోళన చెందడం వద్దని అన్నారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే వంట గ్యాస్ సిలిండర్ లు




వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలుంటాయని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో గృహ అవసరాలకు వినియోగించే డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ లకు కొరత లేదని సమావేశం లో ఆయిల్ కంపెనీల సేల్స్ అధికారులు వివరించారు. ఎల్.పి.జి. గ్యాస్ కు ఎలాంటి కొరత లేదని, అదేవిధంగా ఆసుపత్రులు, విద్యాసంస్థలు, విద్యాసంస్థలకు చెందిన వసతి గృహాలు, అంగన్వాడీ లకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అవాంతరాలు వుండవద్దని తెలిపారు. శుక్రవారం హోటళ్ళు, రెస్టారెంట్ లు తనిఖీ చేసి గృహ వసరాలకు వాడే ఎల్.పి.జి.గ్యాస్ సిలిండర్ లను వాణిజ్య అవసరాలకు వినియోగించిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద 6ఏ కేసులు నమోదు చేసినట్లు, 18 సీలండర్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గృహావసరాల గ్యాస్ దుర్వినియోగం, బ్లాక్ మార్కెట్ చేస్తే సహించేది లేదని, ఎస్మా యాక్ట్ ప్రకారం చర్యలుంటాయని హెచ్చరించారు.




# ఖమ్మంలో సినీనటి శ్రీ లీల సందడి

**- మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం**

**ఖమ్మం మార్చి 13, ప్రభాతవార్త :**





ప్రముఖ సినీనటి శ్రీ లీల ఖమ్మంలో సందడి చేశారు. మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ను శ్రీ లీల ఘన ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది.ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు.రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,"ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు.మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.



## రాక్షస గుహలను పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

**పినపాక,ప్రభాతవార్త,మార్చి 13:**

మండల పరిధిలోని పాండురంగాపురం గ్రామపంచాయతీ దేవగిరినగరం గ్రామంలో ఉన్న ప్రాచీన రాక్షస గుహలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ప్రాంతీయంగా ప్రత్యేకత కలిగిన ఈ గుహలను ప్రత్యక్షంగా సందర్శించిన ఎస్పీ,అక్కడి పరిస్థితులు,భద్రతా అంశాలను అధికారులతో కలిసి సమీక్షి ంచారు.గుహల చుట్టుపక్కల ఉన్న అడవి ప్రాంతం, అక్కడికి వెళ్లే మార్గాలు, వంటి విషయాలపై వివరాలు తెలుసుకున్నారు. గుహల ప్రాంతంలో అనవసరంగా ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని,ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అయన సంబందిత అధికారులకు సూచించారు.దేవగిరినగరం ప్రాంతంలోని రాక్షస గుహలు చారిత్రకంగా, సహజసిద్ధంగా ప్రత్యేకత కలిగిన ప్రదేశమని తెలిపారు.ఈ ప్రాంతాన్ని పరిరక్షి ంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని



అన్నారు.గుహల వద్ద పరిశుభ్రతను కాపాడాలని,ప్రకృతికి హాని కలిగించే చర్యలు చేయవద్దని ప్రజలకు సూచించారు.స్థానిక యువత,గ్రామస్థులు ఈ ప్రాంతాన్ని సంరక్షించడంలో సహకరించాలని కోరారు. అవసరమైతే పర్యాటకులు, సందర్శకుల భద్రత కోసం పోలీసు శాఖ తరఫున తగిన చర్యలు తీసుకుంటామని అయన తెలిపారు.కార్యక్రమంలో మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,ఇ బయ్యారం సి ఐ వెంకటేశ్వరరావు,ఎస్ఐ సురేష్, సింగిరెడ్డిపల్లి ఉపసర్పంచ్ కిషోర్,అ ధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.




## వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తేనే వ్యాధులు దూరం

- మండల వైద్యాధికారి సంకీర్తన
- అశ్వాపురం ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది శ్రమదానం

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 13:**



ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమం లో భాగంగా శుక్రవారం అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో శుక్రవారం నాడు శ్రమదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్,మరియు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ సంకీర్తన, వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది కలిసి ఆసుపత్రి ఆవరణను శుభ్రపరిచారు. పరిసరాల్లో ఉన్న చెత్తను తొలగించి, మొక్కల చుట్టూ మట్టి



సర్దడం, చెత్త కుప్పలను తొలగించడం వంటి పనులు చేశారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారా రోగులకు మంచి వాతావరణం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత చాలా ముఖ్యమని తెలిపారు. ఇంటి చుట్టూ చెత్త పేరుకుపోకుండా చూసుకోవాలని, తాగునీటిని పరిశుభ్రంగా ఉంచాలని, దోమల నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ఆరోగ్య సమస్యలకు గురికాకుండా ఉండేందుకు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, చేతులు తరచూ కడుక్కోవడం, పోషకాహారం తీసుకోవడం అవసరమని వివరించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్ పి లు, ఏ.ఎన్.ఎం లు, ఆశా వర్కర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొని శ్రమదానంలో భాగస్వాములయ్యారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాపాలన కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని వైద్య అధికారులు కోరారు.

## క్రీడాకారులకు వాలీబాల్ కిట్ అందించిన కోటిరెడ్డి

**అశ్వాపురం, ప్రభాతవార్త, మార్చి 13:**

మండల పరిధిలోనీ అమ్మగారిపల్లి గ్రామానికి చెందిన క్రీడాకారులకు గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు నేలపట్ల కోటి రామిరెడ్డి(కోటిరెడ్డి) వాలీబాల్ కిట్ అందజేశారు. గ్రామానికి చెందిన యువత, క్రీడాకారులకు తన వంతు సహాకారం అందిస్తానని కోటిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాగార్జున నరసింహ చారి, నేలపట్ల రవీందర్ రెడ్డి, సింగిరెడ్డి పుల్లారెడ్డి, శ్యామల రామ్మోహన్ రెడ్డి, మరియు క్రీడాకారులు



గుడిశెట్టి రమేష్, జామ చిన్న సాయి, మారం దిలీప్, కన్నెబోయిన పవన్ , సయ్యద్ యాకుబ్ పాషా, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఘనంగా మొల్ల జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13:**

మణుగూరులో మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చెరుకుపల్లి ఉపేందర్ రావు అధ్యక్షతన కవయిత్రి మొల్ల జయంతిని ఘనంగా నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి, శాలివాహన మండల అధ్యక్షులు దామర కుమార స్వామి, మొల్ల స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు ఇండ్ల లక్ష్మణ్, దామర కుమారస్వామి, నగునూరి శ్రీరాములు, గుడిమెట్ల కృష్ణ, సంస్థ ఉపాధ్యక్షులు ఉప్పాడి అనిత,సంస్థ సహాయ కార్యదర్శి తమ్మిశెట్టి రమాదేవి,కాంగ్రెస్ పార్టీ నాయకురాలు వరలక్షి ్మ, సింగర్ జ్యోతి, సులోచన, రావులపెంట నరసరావు, దిగుల శేషయ్య, ఎంపెల్లి సాంబయ్య, ఉమా, శ్రీలత, సులోచన మహిళలు పాల్గొన్నారు.



## పాపకొల్లు పాఠశాలలో సరస్వతీ పూజ చేసి హాల్ టికెట్లు పంపిణీ

**జూలూరుపాడు, ప్రభాతవార్త,మార్చి 13:** మండల పరిధిలోని పాపకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మీరాసాహెబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో ఉన్న సరస్వతీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు నేరెళ్లకుంట శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. పాఠశాలలో పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థినీ, విద్యార్థులు వార్షిక పరీక్షలకు హాజరుకానున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సరస్వతీ పూజ అనంతరం 59 మంది విద్యార్థినీ, విద్యార్థులకు హాల్ టికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పురుషోత్తం, విజయలక్ష్మి, క్రిష్ణ, సునంద, హరిలాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**పినపాక, ప్రభాతవార్త, మార్చి 13:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు శుక్రవారంతో ప్రశాంతంగా ముగిశాయి.మండల పరిధిలోని ఇంటర్ పరీక్షలకు హాజరైన విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలకు హాజరయ్యారు.పరీక్షా కేంద్రాలలో అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి, కట్టుదిట్టమైన పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోలేదు. పరీక్షలు ముగియడంతో విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు. అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేసినందుకు అధికారులు అభినందించారు.

## ఈ నెల 17న వక్తృత్వ పోటీలు

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 13:**



మణుగూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జాతీయ సేవా పథకం(ఎన్ ఎస్ ఎస్ ) ఆధ్వర్యంలో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2026 లో భాగంగా 50 ఇయర్స్ అఫ్ ఎమర్జెన్సీ లెసన్స్ ఫర్ ఇండియన్ డెమోక్రసీ అను అంశంపై జిల్లా స్థాయి వకృత్వ(ఉపన్యాస)పోటీలు ఈ నెల 17 కళాశాలలో నిర్వహించనున్నట్లు కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి వాల్యా తెలిపారు . ఆయన శుక్రవారం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డా సల్లా రమేష్ బాబు, డా భాస్కర్ రావు, డా అశోక్ శివ కుమార్, డా సాంబ మూర్తి, శిరీష సతీష్, సువర్ణ, నవీన్ కుమార్, స్నేహ, నరసింహారావు, కవి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవయిత్రి మొల్ల 585వ జయంతి వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త,మార్చి13;**



16వ శతాబ్దానికి చెందిన ప్రముఖ తెలుగు రామాయణ కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ (మొల్ల )585వ జయంతి సందర్భంగా అశ్వాపురం మండల కేంద్రంలోని మల్లమ్మ సెంటర్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మొల్ల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె మాట్లాడుతూ, తెలుగు సాహిత్యంలో మహిళల ప్రతిభను ప్రపంచానికి చాటిన మహోన్నత కవయిత్రి మొల్ల అని పేర్కొన్నారు.సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ ఆమె రచించిన మొల్ల రామాయణం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిందని తెలిపారు. మహిళలు కూడా విద్యా, సాహిత్య రంగాల్లో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పినపాక నియోజకవర్గ అధ్యక్షురాలు బొడ్డు పల్లవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అధికారకంగా మొల్ల జయంతి ఉత్సవాలను నిర్వహించాలని తెలుగు పాఠ్యాంశాలలో మల్ల అద్భుత రచనలు చేర్చాలని,శాలివాహన చత్రపతి వారసులు అయినా మమ్మల్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఆర్థికంగా చేయూతనివ్వాలని అన్నారు. అనంతరం ఆరిఫా రోషిని వృద్ధాశ్రమంలో పాలు పండ్లు బ్రెడ్డు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా అధ్యక్షులు బాడిస శంకర్రావు, పినపాక నియోజకవర్గం అధ్యక్షురాలు పల్లవి, అశ్వాపురం మండల కుమ్మరి సంఘం ప్రెసిడెంట్ కొత్తపల్లి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి రాము, గంగాధర కృష్ణ, కోటేశ్వరరావు, రేణుక,నాగరాజు, సూర్యారావు, కుమ్మరి సంఘం నాయకులు, మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన బీజేపీ “దీన దయాళ్” శిక్షణా తరగతులు

**- కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపడమే లక్ష్యం**

**- జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి**



**ఇల్లందు అర్బన్, మార్చి13, ప్రభాతవార్త:**
భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “పండిట్ దీన దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణా మహా అభియాన్”లో భాగంగా స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో నిర్వహించిన పట్టణ, మండల స్థాయి శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. గత రెండు రోజులుగా (మార్చి 12, 13 తేదీల్లో) సాగిన ఈ శిబిరంలో పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.



**- ఏడు అంశాలపై లోతైన అవగాహన**

ఈ శిక్షణా కార్యక్రమం గురువారం సాయంత్రం 4:30 గంటలకు ప్రారంభమై, శుక్రవారం వరకు కొనసాగింది. మొత్తం 7 కాలాంశాల (సబ్జెక్టుల) పై జిల్లా స్థాయి సీనియర్ నాయకులు శిక్షకులుగా వ్యవహరించారు. పార్టీ చరిత్ర, సిద్ధాంతం, కేంద్ర ప్రభుత్వ పథకాలు మరియు సోషల్ మీడియా వినియోగం వంటి కీలక అంశాలపై కార్యకర్తలకు సమగ్రమైన అవగాహన కల్పించారు.

**- మూడేళ్లకోసారి పునశ్చరన**

ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి ఇటువంటి శిక్షణా తరగతులు నిర్వహించడం పార్టీలో ఒక ఆనవాయితీ అని పేర్కొన్నారు. కార్యకర్తల్లో నైపుణ్యాన్ని పెంపొందించడానికి, పార్టీ భావజాలాన్ని క్షేత్రస్థాయిలోకి బలంగా తీసుకెళ్లడానికి ఈ తరగతులు దోహదపడతాయని ఆయన తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన స్థానిక నాయకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి,మావునూరి మాధవ్ రాష్ట్ర ఓబీసీ కార్యవర్గ సభ్యులుదోమల మహేశ్వర్,బాలగాని గోపి కృష్ణ,బట్టు రమేష్, వీరితో పాటు పట్టణ, మండల స్థాయి ముఖ్య నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు**

**ఇల్లందు, మార్చి 13, ప్రభాతవార్త:**



కుల మతాలకు ప్రతీక రంజాన్ పండుగ అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఉపవాసాలు ఉండే ముస్లింలకు స్థానిక జెకె కాలనీలోని బ్లాక్ డైమండ్ స్టేడియంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మిస్టర్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాస



దీక్షలు పాటించే ముస్లిం సోదరీ సోదరీమణులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ముస్లింలు సంతోషంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ భానోత్ రాంబాబు, వైస్ చైర్మన్ పెండెల రాజు, మాజీ మున్సిపల్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా, మాజీ వైస్ ఎంపిపి మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కౌన్సిలర్లు సైదుమియా, యండి జాఫర్, గొపగాని రాజు, రేఖ స్వరూప రవి శంకర్, అజ్మీర వంశీ, గందె పద్మ సదానందం, మాజీ వార్డు కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచులు, ముస్లిం కులస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

**- ఇందిరమ్మ ఇంట్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సందడి**

**ఇల్లందు, మార్చి 13, ప్రభాతవార్త:**
ఇల్లందు నియోజకవర్గ పరిధిలో పేదల సొంతింటి కలలుసాకారమవుతున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో మరీదు రమాదేవిరాంబాబు దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం శుక్రవారం అత్యంత వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారుల ఆహ్వానం మేరకు ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేడుకలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మరీదు దంపతుల కుమార్తెలు పల్లవి గౌడ్, అలేఖ్య గౌడ్ ల పుష్పాలంకరణ (ఒడి బియ్యం) వేడుకకు హాజరై, చిన్నారులకు ఎమ్మెల్యే తన ఆశీర్వచనాలు అందజేశారు.



ఒకే వేదికపై గృహప్రవేశం మరియు పిల్లల శుభకార్యం జరగడం, దానికి ఎమ్మెల్యే స్వయంగా విచ్చేయడంతో ఆ ప్రాంతంలో సందడి నెలకొంది. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డా కిరణ్ మిత్ర డానియల్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. వీరితో పాటు స్థానిక కౌన్సిలర్ రాధా కమల్ కోరి, రవిశంకర్, దొడ్డ బాబి, దళితరత్న మేకల శ్యామ్ మాదిగ, ఎనగంటి చిన్న శ్రీను, శంకర్ తదితరులు పాల్గొన్నారు. అధికారిక యంత్రాంగం తరపున మున్సిపల్ కమిషనర్ గణేష్, హౌసింగ్ ఏఈ స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

- అడవులను రక్షి ంచుకోవడం మనందరి బాధ్యత

- రేంజర్ జెశ్వంత్ ప్రసాద్

**ఆళ్లపల్లి మార్చి 13 ప్రభాతవార్త:** అటవీ అగ్ని ప్రమాదాల నివారణ అటవీ సంరక్షణ పై మండల కేంద్రంలో రాఘవపురం పంచాయతీ లో బండారి గూడెం గ్రామంలో శుక్రవారం ఫారెస్ట్ రేంజర్ జెశ్వంత్ ఆర్టికల్స్ విభాగం కె వి కె డాక్టర్ భరత్ ఆధ్వర్యంలో ప్రజలందరకు అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అటవీ అగ్ని ప్రమాదాలు తరసు వేసవి కాలంలో జరుగుతాయి వేసవికాలంలో చెట్లు ఆకులు రాలి ఉంటాయి గనుక మంటలు విస్తరించే ప్రమాదం పొంచి ఉందని ప్రజలు వృక్షాలను జంతువులను కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉన్నదని అడివిలో మంటలు సంభవిస్తే తక్షణమే మాకు తెలియజేయాలని లేదా మంటలు ఆర్పే విధంగా చూడాలని అగ్ని ప్రమాదాలు సహజసిద్ధంగా జరుగుతాయని కొన్ని సమయాలలో పశువుల కాపర్లు రహదారి వెంట వెళ్లే వాళ్లు అడవులకు వెళ్లిన సమయంలో బీడీ



సిగరెట్లు తాగి నిరక్ష్యంగా పడ వేయడం వ్యవసాయ భూములలో వ్యర్థపదార్థాలను కాల్చడంతో అడవులకు మంటలు అంటుకునే ప్రమాదం ఉందని ఇలాంటివి మానవ తప్పిదాలు జరగకుండా కాపాడుకోవాలని అన్నారు. అడవిలో మంటలు ఏర్పడ్డ ఒకపక్క వృక్షాలు కాలిపోవడంతోనే కాకుండా అటవీ లో ఉన్న జంతువులకు ప్రమాదం పొంచి ఉందని వృక్షాలను జంతువులను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉన్నదని వారు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేగళ్ల రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

# నేటి నుంచే పదవ తరగతి పరీక్షలు

- పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఎంపీడీవో, ఎంఈఓ

- పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్

- పరీక్షా కేంద్రం పరిసరాల్లోకి సెల్ ఫోన్లను అనుమతి లేదు



**చంద్రుగొండ ప్రభాతవార్త:** నేటి నుంచే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయని చంద్రుగొండ, మండల విద్యాశాఖ అధికారీ సూరయ్య, తెలిపారు. శుక్రవారం వారు మాట్లాడుతూ.. చంద్రుగొండలో 276 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు. వీరిలో 136 మంది చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, 140 మంది సెయింట్ జోసెఫ్ పాఠశాల అయ్యన్నపాలెంలో విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద సెల్ ఫోన్ లకు అనుమతి లేదని. అలాగే పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. గురువారం చంద్రుగొండ లోని పరీక్షా కేంద్రాలను స్థానిక ఎంపీడీవో బయ్యారపు అశోక్ ఎంఈఓ సురయ్యలు పరిశీలించారు. పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి సౌకర్యం, ఫ్యాన్లు, వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పరీక్ష జరిగే తరగతి గదులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద ప్రథమ చికిత్స కేంద్రం ఏర్పాటు చేయాలని డాక్టర్ వెంకట ప్రకాష్ కు తెలియజేశారు. వీరి వెంట సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి ఉపసర్పంచ్ అంతటి రామకృష్ణ ఉన్నారు.

# పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ వితరణ

**కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త:**



కల్లూరు మండలం, చంద్రుపట్ల గ్రామంలోగల జడ్పీహెచ్ఎస్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ ఆశ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఉచిత ప్యాడ్స్,పెన్సిళ్ళు , పెన్నులు, స్కేల్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు మండల ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ వైద్యులు మాగంటి ప్రభాకర్ రావు సహకారంతో ప్లాస్టిక్ ని నిషేధించాలనే ఉద్దేశంతో ప్లాస్టిక్ బాటిల్స్ వాడకం తగ్గించాలని, స్టీల్ వాటర్ బాటిల్స్ వాడాలని 50 మంది విద్యార్థిని, విద్యార్థులకు సుమారుగా రూ .8000 వేల రూపాయల విలువగల స్టీల్ వాటర్ బాటిల్స్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్.పి.హెచ్.ఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎంసీ డైరెక్టర్, భాగం నీరజా ప్రభాకర్ చౌదరి, కుక్క నాగమ్మ , మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు ,పరిగడుపు మారెమ్మ, దుగ్గిరాల సీతారాములు, ఇనపనూరి వెంకటేశ్వర్లు,ముత్తయ్య ,వల్లపునేని అప్పారావు, కాటంనేని.బాబురావు, నెల్లూరి జగదీష్, తూము నరసింహారావు, కొమ్మినేనిశ్రీను , మోదుగు గోవిందు మాగంటి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు పేటలో పర్యటించనున్న ఎమ్మెల్యే జారె

## పలు అభివ ద్ధి పనులకు శ్రీకారం

**అశ్వారావుపేట రూరల్, మార్చి 13 (ప్రభాతవార్త):** ప్రజాపాలన, ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ నేడు అనగా శనివారం అశ్వారావుపేట మండలంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో మండలంలోని పాతరెడ్డిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ, అనుపాకలో ఇందిరమ్మ ఇళ్ళ గృహప్రవేశం, నారాయణపురం, కోయరంగాపురం, గుమ్మడివల్లి, బచ్చువారిగూడెం గ్రామాలలో సిసి రోడ్లకు శంకుస్థాపన, కన్నాయ గూడెం(చెన్నాపురం)లో ఇందిరమ్మ ఇళ్ళు గృహప్రవేశం, మల్లాయగూడెంలో ఇందిరమ్మ ఇళ్ళు శంకుస్థాపన, గృహప్రవేశం, వినాయకపురం కమ్యూనిటీ శానిటేరీ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం అనంతరం చిలకలగండి ముత్యాలమ్మ ఆలయ, మండల అధికారులతో రివ్యూ మీటింగ్ అక్కడ నుండి ఊట్లపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. కావున మండల అధికారులు, మండల నాయకులు, హాజరై విజయవంతం చేయాలని కోరారు.



## ప్రగతి పనులను పరిశీలించిన

## ఎఫఐడిసి ఈఈ

**అశ్వారావుపేట అర్బన్, మార్చి 13 (ప్రభాతవార్త):** మండల కేంద్రం అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న 99రోజుల అభివ ద్ధి ప్రణాళిక ప్రగతి పనులను టియుఎఫ్ ఐడిసి ఈఈ రవిశంకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ క్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని పాత వెటర్నరీ హాస్పిటల్ వద్ద గల త్రాగునీటి సరఫరా వాటర్ ట్యాంక్‌లకు చేస్తున్న క్లీనింగ్, మంచినీటి సరఫరా వంటి విషయాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ బి నాగరాజు, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రంజాన్ కానుకలు పంపిణీ చేసిన

## ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, మార్చి 13 (ప్రభాతవార్త):** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం సోదర సోదరీమణులకు అందజేస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ముస్లిం కుటుంబాలకు రంజాన్ కానుకలను అంద జేశారు. ఈ సందర్భంగా జారె మాట్లాడుతూ పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలు ఆనందంగా రంజాన్ పండుగను జరుపుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రంజాన్ తోఫాను అందజేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, తహశీల్దార్ నరేష్, ఎంపిడిఓ రవీందర్‌రెడ్డి, చిన్నశెట్టి యుగంధర్, పర్వతనేని ప్రసాద్, అత్తులూరి వెంకటరావు, పగడాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## అస్వస్థతకు గురైన విద్యార్థులను

## పరామర్శించిన మెచ్చా

**దమ్మపేట, మార్చి 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ వల్ల అస్వస్థతకు గురైన విద్యార్థులను అశ్వారావుపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం భ్రష్టు



పట్టిస్తోందని, ఎటు చూసినా ఫుడ్ పాయిజన్‌లు అయ్యి విద్యార్థులు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే కనీసం పట్టించుకోడానికి సైతం ఎవరు ముందుకు రావడంలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం భారీ నిధులు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అక్కడ విద్యార్థులు ఏం తింటున్నారో పర్యవేక్షి ంచే నాథుడే లేడని, రాష్ట్ర ప్రభుత్వానికి కుల్చడాల మీద ఉన్న శ్రద్ధ చదువుకునే విద్యార్థుల మీద రాష్ట్ర ప్రజల మీద లేదని ఎద్దేవా చేశారు. కుళ్ళిన కూరగాయలతో నాణ్యత లేని భోజనం పెట్టి ఎవరి ప్రాణాలు తీయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 30 మంది గిరిజన విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారంటే అది సిబ్బంది నిరక్ష ్యమే కాదని ప్రభుత్వాల అసమర్థత కూడా అని విద్యార్థులు ఆసుపత్రి పాలవుతుంటే సిబ్బంది ఫోన్‌లలో మునిగిపోవడం దారుణమని, విద్యారంగాని నెంబర్ వన్ గా మార్చేస్తా అని పదే పదే గొప్పలు చెప్పుకునే వారు ఎటు వెళ్ళారో తెలియడం లేదని అన్నారు. తక్షణమే బాధ్యులైన సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని, ఈ ఘటనపై ఉన్నత స్థాయి విచారణ జరిపించి విద్యార్థుల భద్రతకు భరోసా ఇవ్వాలని, గిరిజన బిడ్డల ప్రాణాలతో ఆడుకుంటె సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ రమేష్, సోయం వీరభద్రం, మాజీ జడ్పీటీసీ సున్నం నాగమణి, పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, గట్టుగూడెం సర్పంచ్ తోగర్ర అనిత, గణేష్ పాడు సర్పంచ్ మీడియం వెంకటేశ్వరరావు, తుమ్మల లక్ష ్మణ్ రావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ విద్యార్థులకు శుభాకాంక్షలు

## తెలిపిన ఎమ్మెల్యే జారె

## పరీక్ష సామగ్రి పంపిణీ

**దమ్మపేట, మార్చి 13 (ప్రభాతవార్త):** నేటి(శనివారం) నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో అశ్వారావుపేట నియోజకవర్గంలో పరీక్షలు రాయనున్న విద్యార్థినీ విద్యార్థులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి దమ్మపేట మండలం అంకంపాలెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పరీక్షలు రాయనున్న



బాలికలకు అవసరమైన పరీక్ష ప్యాడ్లు పెన్నులు ఇతర సామాగ్రి అందజేశారు. విద్యార్థులు భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు. విద్యార్థులు పరీక్షలను ఒత్తిడిగా భావించకుండా ప్రశాంతంగా ధైర్యంగా రాయాలని తెలిపారు. ఇప్పటివరకు నేర్చుకున్న విషయాలను గుర్తు చేసుకుంటూ సమయాన్ని సరిగ్గా వినియోగించుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలియజేశారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తూ వారికి మానసిక ధైర్యం ఇవ్వాలని కోరారు.

## 10వ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

**అశ్వారావుపేట రూరల్, మార్చి 13 (ప్రభాతవార్త):** అశ్వారావుపేట మండలంలో నేటి నుండి ప్రారంభం కానున్న 10వ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించి 651 మంది విద్యార్థులకు గాను మూడు పరీక్ష కేంద్రాలకు గాను 651 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. వీరిలో అశ్వారావుపేట బాలుర హైస్కూల్‌లో 300ల మంది, బాలికల హైస్కూలల 196 మంది, మండలంలోని సున్నంబట్టి హైస్కూల్‌లో 155 మంది విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు. కాగా ఇందుకు సంబంధించి యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది.




## దమ్మపేటలో

## ముమ్మరంగా ప్రగతి పనులు

**దమ్మపేట, మార్చి 13 (ప్రభాతవార్త):** మండల కేంద్రం దమ్మపేట పంచాయతీలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం పాలక వర్గం సభ్యులు



చెరువులు, కుంటలు పరిసరాల్లోని చెత్తా చెదారం, పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని పారిశుధ్య సిబ్బందితో కలిసి చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత్ కుమార్, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష ్మణ్ గౌడ్, దారా రాము, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, రూపా రాంబాబు, బత్తుల సాయి, ఉయ్యాల లక్ష ్మినారాయణ,చాట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కుల్చడం పై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదు

### కుళ్ళిన కూరగాయలతో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

### బాధ్యులైన సిబ్బందిపై తక్షణం చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే మెచ్చా

**దమ్మపేట రూరల్ మార్చి 13 (ప్రభాతవార్త):** ఏకలవ్య పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ సంఘటనపై బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మెచ్చ నాగేశ్వరావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి కుల్చడం పై ఉన్న శ్రద్ధ విద్యార్థులపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఏకలవ్య పాఠశాలలో అస్వస్థకు గురైన విద్యార్థిని, విద్యార్థులను బిఆర్ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుళ్ళిన కూరగాయలు తో భోజనం పెట్టి ఎవరు ప్రాణాలు బలి తీసుకుంటారని ప్రశ్నించారు. ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థిని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కనీసం పట్టించుకోవడానికి ఎవరు ముందుకు రావడం లేదన్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించాలని విద్యార్థులకు, భద్రత భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యా రంగాన్ని పదేపదే నెంబర్ వన్ స్థానానికి మార్చాలని చెప్పడం కాదు విద్యార్థుల ప్రాణాలు కాపాడాలని అన్నారు. గిరిజన బిడ్డల ప్రాణాలతో ఆడుకుంటే సహించబోదని తెలిపారు. అస్వస్థకు గురైన విద్యార్థిని విద్యార్థులతో మాట్లాడారు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ రమేష్ ,సోయం వీరభద్రం ,మాజీ జడ్పిటిసి సున్నం నాగమణి ,పార్కలగండి సర్పంచ్ కొమరం సుశీల, గట్టు గూడెం తోగర్ర అనిత, గణేష్ పాడు సర్పంచ్ మీడియం వెంకటేశ్వరరావు, దారా యుగంధర్, అబ్దుల్ జిన్నా తదితరులు పాల్గొన్నారు.



# పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**లక్ష ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ఈనెల చివరి నాటికి పూర్తి**

**అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ::**

**రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

*కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల చివరి నాటికి లక్ష ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నామనిరాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కామేపల్లి మండలంలో శుక్ర వారం మంత్రి విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.జాస్తిపల్లి గ్రామంలో 3 కోట్ల 15 లక్షలతో జాస్తిపల్లి నుండి కెప్టెన్ బంజర రోడ్డు వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, లాల్యతండ గ్రామంలో 3 కోట్ల 33 లక్షలతో లాల్యతండ ఆర్ అండ్ బి రోడ్డు నుండి జగన్నాథ తండ వరకు ని ర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, ఊటుకూరు గ్రామంలో ముత్యాలమ్మ గుడి నుండి శ్మశాన వాటిక వరకు కోటి 80 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, తాళ్ళగూడెంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి డోర్నకల్ ఆర్ అండ్ బి రోడ్డు వయా టేకులతండ, పింజరమడుగు, పాతలింగల మీదుగా 4 కోట్ల 20 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనుల కు మంత్రి శంకుస్థాపనలు చేశారు.దీంతో పాటు ముచ్చర్ల, పింజరమడుగు గ్రామా ల్లో నిర్మించిన రెండు పడక గదుల నిర్మా ణాలను ప్రారంభించి లబ్ధిదారులకు ఇళ్ల పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లా డుతూ గత పాలకులు వైఎస్సార్ హ యాంలో కట్టించిన ఇందిరమ్మ ఇండ్లను అవహేళన చేస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పేదలకు నిర్మిస్తామని హామి ఇచ్చి 2 పర్యాయాలు అధికారంలోకి వచ్చి ఇండ్లు కట్టకుండా మోసం చేశారని మం త్రి మండిపడ్డారు.ముచ్చర్ల,పింజరమడు గు గ్రామాల్లో గత ప్రభుత్వం అసంపూర్తిగా ఉంచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మా ణ పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేసామని అన్నారు.గత ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో రాష్ట్ర వ్యాప్తం గా లక్ష ఇండ్లు కూడా నిర్మించలేదని, తాము అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే 4 లక్షల 50 వేల ఇందిర మ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు తెలి పారు.రాబోయే ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామ ని అన్నారు.అర్హులైన పేదలందరికీ ఇంది రమ్మ ఇండ్లు అందిస్తామని తెలిపారు. పేదింటి మహిళలు ఇబ్బంది పడవద్దని ప్రభుత్వం సన్న బియ్యం, నూతన రేషన్ కార్డులు, 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.ఎమ్మెల్యేకోరం కనకయ్య కోరిన రోడ్డు ఏప్రిల్ నెలలో మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చా రు.ఊటుకూరు గ్రామంలో చేపట్టిన అభి వృద్ధి పనులు వేగవంతం చేసి వర్షాకాలం నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశా లు జారీ చేశారు.ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ గత ప్రభుత్వం మంజూరు చేసి అసంపూర్తిగా ఉంచిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పూర్తి చేయా లని మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లి ఇక్కడ ఉన్న విద్యుత్ సమస్య, ఇతర మౌలిక వసతుల సమస్యలు పరిష్కరించామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషనర్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,రాష్ట్ర యువ జన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి చర ణ్ రెడ్డి,రాష్ట్ర నాయకులు రామ్ రెడ్డి కృష్ణారెడ్డి,అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, ఎంపీడీవో జి.రవీందర్,ఎస్సై పి.శ్రీకాంత్, ఎంపీవో శాస్త్రి, ఏవో బి. తారా దేవి, మిషన్ భగీరథ ఏఈలు ఎం. చిరంజీవి, బి.సతీష్ కుమార్, పి ఆర్ ఈ ఈ మహేష్ కుమార్, డి ఈ కరుణాకర్ రెడ్డి, ఏ ఈ అశోక్, సర్పంచులు, ఉప సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా,మండల నాయకులు,అను బంధ సంఘాల బాధ్యులు, మంత్రి పొంగులేటి అభిమానులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.తొలుత మంత్రి పొంగులే టి శ్రీనివాస్ రెడ్డికి పండితాపురం గ్రామంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ ఆధ్వర్యంలో అపూర్వ స్వాగతం పలికారు.మల్లి బాబు యాదవ్ దంపతులు శాలువా కప్పి సత్కరించారు.అదే విధంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ని కూడా ఘనంగా వారు సత్కరించడం జరిగింది.





## కూలీల సంఖ్య పెంచేలా కృషిచేయాలి

**వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి**

**అధికారులకు డిఆర్‌డిఓ ఆదేశం**

*తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త*

వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనుల వలన కూలీలకు ఎక్కువ పని దినాలు కల్పించడం కోసం ప్రణాళికలు సిద్ధం చేయాలని డిఆర్‌డిఓ కొండపల్లి శ్రీరామ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బందికి నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ మార్చి నెలాఖరు నాటికి పురోగతిలో ఉన్న పనులను పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి ఉపాధి హామీ పథకం పేరు మారనున్న నేపథ్యంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల్లో కూలీల సంఖ్య పెంచేలా చొరవ చూపాలని కోరారు. వచ్చే ఆర్థిక సంవత్సరంలో చేపట్టే పనులకు ప్రతిపాదనలను ఉన్నతాధికారులకు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ.శ్రీధర్‌రాజు, ఎంపిఓ ఏనుగు సురేష్, ఏపిడి చలపతిరావు, ఏపీఓ సీహెచ్. కోటయ్య, ఈసీ అరుంధతి, మేజర్ పంచాయితీ కార్యదర్శి ఎన్‌యుఎంవి. కృష్ణారావు పాల్గొన్నారు.



## పదో తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలి

*తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త*

పదో తరగతి పరీక్షలను పకడ్బంధీగా నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి ఎన్. దామోదర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో సిఎస్‌లు, డిఓలు, ఎన్విజిలేటర్లకు నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తల్లాడ మండలంలో ఏడు ప్రభుత్వ, ఐదు ప్రైవేట్ పాఠశాలలున్నాయని తల్లాడ పాఠశాలలో 180 మంది, లూర్దుమాత పాఠశాలలో 144 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పరీక్షలను ఎన్విజిలేటర్లే కీలకంగా మారనున్నారని, పరీక్షలు పకడ్బంధీగా నిర్వహించినప్పుడే మెరుగైన ఫలితాలు వస్తాయని పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌లు ఝాన్సీరాణి, పవన్, డిఓలు జే.ప్రసాదరావు, ఎస్‌కె. చిన్ను సాహెబ్, ఇన్విజిలేటర్లు పాల్గొన్నారు.






## వైరాలో ఘనంగా మొల్లమాంబ జయంతి వేడుకలు

*వైరా టౌన్ మార్చి 13 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శాలివాహన సంఘం ఆధ్వర్యంలో తెలుగు సాహిత్య చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించిన మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ హాజరై మొల్లమాంబ చిత్రపటానికి



పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రామాయణాన్ని సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా తెలుగులో రచించి ప్రజల్లో భక్తి భావాన్ని పెంపొందించిన గొప్ప కవయిత్రి ఆతుకూరి మొల్లమాంబ అని అన్నారు. కులం స్థితిగతులు అనే అడ్డంకులు ఉన్న కాలంలో కూడా తన ప్రతిభతో తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావురాలని తెలిపారు. ఆమె రచించిన మొల్ల రామాయణం ఇప్పటికీ ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలుస్తోందని చెప్పారు. ఇలాంటి మహనీయుల జయంతులను జరుపుకోవడం ద్వారా నేటి తరానికి వారి గొప్పతనం స్ఫూర్తిగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్,జిల్లా కాంగ్రెస్ నాయకులు శీలం వెంకట నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కాప మురళీకృష్ణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సీతారాములు, శాలివాహన సంఘం జిల్లా నాయకులు గుమ్మడిదల వెంకటనారాయణ, సంగెపు వెంకటేశ్వరరావు, దరిపల్లి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు తీర్మానాలు

**పంచాయితీ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా**

**గ్రామ సర్పంచ్ హనుమంతరావు**

*కారేపల్లి మార్చి 13 ప్రభాతవార్త*

గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రధాన లక్ష ్యంగా పనిచేస్తానని అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని బజ్జ తండా గ్రామ సర్పంచ్ హనుమంతరావు అన్నారు. బజ్జ తండా గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం పాలకవర్గ సమావేశం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో గ్రామపంచాయతీలో పలు అభివృద్ధి పనులకు సంబంధించి తీర్మానాలను ఆమోదించారు. ప్రధానంగా గ్రామపంచాయతీ కార్యాలయానికి విద్యుత్ కనెక్షన్ కొరకు డిడి ఏర్పాటుతోపాటు త్రాగునీటి సమస్య క్రమంలో నూతనంగా విద్యుత్ మోటార్ ఇతర పనులకు పాలకవర్గం ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ వరద నీరు రహదారులపై ప్రవహించకుండా బొక్కల తండా సమీపంలో జెసిబి తో కాలువ పనులు చేపడతా మన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో తలుపులు కిటికీలు ఏర్పాటు కోసం తీర్మానించినట్లు తెలిపారు. బాలు నగర్ తండా వద్ద రిక్వెస్ట్ స్టాప్ కోసం నేమ్ బోర్డు ఏర్పాటుకు తీర్మానించామన్నారు. వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామన్నారు చుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జే రమేష్ ఉప సర్పంచ్ భూక్య మోహన్ రావు లాకావత్ సుజాత అజ్మీర కవిత హట్కర్ భాస్కర్ ఏ రాజేష్ అజ్మీర పద్మ జి లాలి తదితరులు పాల్గొన్నారు



## బేతుపల్లిలో ఘనంగా అంకమ్మ తల్లి వార్షికోత్సవం..

### - ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే..



**సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో ఉన్న అంకమ్మ తల్లి 7వ వార్షికోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేయగా తెల్లవారుజామున నుండి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు హాజరు కాగా ఆలయ కమిటీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి ఎమ్మెల్యే చే ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాదాన్ని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద చే ప్రారంభించారు. వార్షిక మహోత్సవ కార్యక్రమానికి బేతుపల్లి, గంగారం, తాళమడ, నారాయణపురం, రామానాగారం, తదితర గ్రామాలనుంచి ప్రజలు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం మహాన్న ప్రసాదాన్ని వేలాదిమంది స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, కొప్పుల ప్రవీణ్, కొప్పుల శ్రీనివాసరావు, చల్లగుల్ల లోకేశ్వరరావు, చల్లగూల్ల అజయ్ బాబు, కొప్పుల సాంబశివరావు ,కొప్పుల శ్రీనివాసరావు, మన్నేని నాగేశ్వరావు, దొడ్డ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలుకు అతీతంగా బీసీ సంఘం బలోపేతం....

### - పలువురికి నియామకం పత్రాలు అందజేత...

### - బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్...



**సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :**

ఖమ్మం జిల్లాలో రాజకీయ పార్టీలకు అతీతంగా రానున్న రోజులలో జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జాతీయ బీసీ సంక్షేమ సంఘంఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణ వరపుశ్రీనివాస్ అన్నారు. సత్తుపల్లి లోని ఏంచూర్ రోడ్ లో గల నియోజకవర్గ సంఘం కార్యాలయంలో శుక్రవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పలువురు బీసీ నాయకులకు పదవుల నియామక పత్రాలను అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీలలో చైతన్యం పెరిగిందని అన్ని కులాల నుంచి పెద్ద సంఖ్యలో రాజ్యాధికార సాధన కోసం జరిగే ఉద్యమంలో భాగస్వాములు అవటం కోసం జాతీయ బీసీ సంక్షేమ సంఘం లోకి పెద్ద సంఖ్యలో వస్తుండటమే దీనికి నిదర్శనం అని ఆయన అన్నారు. విద్యార్థి, యువత ,ఉద్యోగ, మేధావులు, అధిక సంఖ్యలో హాజరవుతున్నారని, అందరూ బీసీ సంఘం బలోపేతానికి కష్టపడి పనిచేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

### - మహిళా మండలి అధ్యక్షురాలుగా మోనిక...

నియోజకవర్గ బీసీ సంఘ కార్యాలయంలో ఈ దిగువ తెలిపిన బీసీ నాయకులకు వివిధ హోదాలతో గల నియామక పత్రాలను ఆ సంఘం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ అందజేశారు. సత్తుపల్లి పట్టణానికి చెందిన అద్వకే టునూతలకంటి మోనికకు మహిళా సంఘం సత్తుపల్లి మండల అధ్యక్షురాలుగా, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నియోజకవర్గ అధ్యక్షుడిగా కొనపాకాల శ్రీనివాసులు, ప్రైవేట్ టీచర్స్ యూనియన్ సత్తుపల్లి మండల అధ్యక్షుడుగా మారగాని రాంబాబును నియమిస్తూ వారికి శ్రీనివాస్ నియామక పత్రాలను అందజేశారు. మాపై నమ్మకంతో ఇంత పెద్ద బాధ్యతలను అప్పగించినందుకు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ కు నూతనంగా నియామకమైన మోనిక, శ్రీనివాసులు, రాంబాబులు, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు దుస్సా వెంకటేశ్వర్లు, ప్రముఖదంత వైద్యులు నూతల కంటి పెద్దిరాజు, రజిక సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు విరివాడ నాగభూషణం, కళా మండలి జిల్లా అధ్యక్షులు పైళ్ల శ్రీనివాస్, యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కందుకూరు మారేశ్వర రావు, యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కోమటి తిరుమలరావు, వివిధ సంఘాల నాయకులు యువత విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ కుబేర ఆంజనేయ స్వామి తొలి ఆలయ కమిటీ ఎన్నిక

**పెనుబల్లి,మార్చి 13, ప్రభాతవార్త :**

పెనుబల్లి ఆర్య వైశ్య కళ్యాణ మండపం నందు శుక్రవారం శ్రీ కుబేర ఆంజనేయ స్వామి వారి తొలి ఆలయ కమిటీ ను భక్తులు, గ్రామస్తులు కలిసి ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అధ్యక్షులుగా ఆచంటి శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులుగా బొర్రా కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా తాండ్ర రాజేశ్వరరావు, కోశాధికారిగా జిల్లెళ్ళ వెంకటేశ్వరావు, ఉపాధ్యక్షులుగా తేజవత్ సుక్కు, తేజవత్ భిక్కు, నల్లయ్యన్ చంద్రం, సుంకర నాగయ్య, గోగా, సలహా దారులుగా మిట్టపల్లి నరేంద్ర, పామర్తి శ్రీనివాస్, గోదా శ్రీనివాస్,



నాగుబండి ప్రభాకర్, నాయుడు గోవర్ధన్, అనుమోలు సాంబశివరావు, ఆచంటి రమేష్, కార్యదర్శులుగా భూక్యా బాలాజీ, జిల్లెళ్ళ పాండురంగ, భూక్యా రాము, తేజవత్ లుల్లు కృష్ణ, సత్తెనపల్లి సుధాకర్, వంగా సత్యనారాయణ, మద్దెల రమేష్, బండి వెంకటేశ్వరరావు, ప్రచార కార్యదర్శులుగా బెజవాడ రాకేష్, పాలేపు సతీష్, కేతేపల్లి మదన్, గుంజ మారేష్, సహాయ కార్యదర్శులు, తేజవత్ పంతులు, కరెడ్ల సుధీర్ కుమార్, తేజవత్ రాములు, బండి మారేశ్వరావు, చిరుతనాగళ్ల వీరాస్వామి, మోదుగముడి మాధవరావు, తేజవత్ కృష్ణ లను ఎన్నుకున్నారు.

## రుద్రాక్షి పల్లిలో హెల్త్ క్యాంప్ "ఫ్రైడే డ్రైడే"...

### - హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట...

**సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త:**



సతుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామంలో హెల్త్ క్యాంప్ ఫ్రైడే డ్రై డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. రుద్రాక్షపల్లి ప్రభుత్వ పాఠశాల లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గంగారం పీహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ రామిశెట్టి అవినాష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వైద్య శిబిరంలో స్వయంగా రోగులను పరీక్షి ంచి వారికి కావలసిన మందులను ఉచితంగా అందజేశారు. ఈ శిబిరానికిరుద్రాక్ష పల్లి, బాసారం, కొమ్ముగూడెం, తోగ్గుడెం, సత్యం పేట, రంగాపురం గ్రామలా ప్రజలు హాజరై పరీక్షలుచేయించుకున్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రజా పాలన...



ప్రణాళిక కార్యక్రమం 99 రోజుల్లో భాగంగా రుద్రాక్షపల్లి గ్రామం లో ఫ్రై డె, డ్రై డే కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు పాల్గొని స్వయంగా డ్రైనేజీ లోనే చెత్తాచెదారాన్ని శుభ్రం చేశారు. అనంతరం మహిళలను కలుసుకొని పరిశుభ్రత గురించి వివరించి, గ్రామం లో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని, ప్లాస్టిక్ వాడకంనిరోధించాలని, ప్రజలకు ఎమ్మెల్యే సూచించారు.అనంతరం గ్రామంలోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీనలించి పిల్లలకు ప్రభుత్వ అందిస్తున్న కోడిగుడ్లు, తదితర వాటి గురించి పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బొంతు సుమలత వేణు, తహసిల్దార్ కుందూరు లక్ష్మి, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరావు, ఎంఈఓ రాజేశ్వరరావు, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని, మెహ రిన్నీసాబేగం,సర్పంచ్ పాయం నాగేంద్ర బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,ఉపసర్పంచ్ భూపతి రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దామోదర్ రావు, భరత్ కుమార్, హలవత్ అర్జున్, వార్డ్ నెంబర్స్ రమేష్, స్వప్న, గంట కేశవ, బుచ్చిబాబు, గంప మధు, కోర్స వసంత రావు, అంగోతు వెంకటేశ్వరరావు, పుల్లారావు, పాషా, బోడ రాము, ప్రతాప్, పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ, రుద్రాక్షపల్లి పంచాయతీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం..

### - హాజరుకానున్న 1233 మంది విద్యార్థులు...

**సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :**

పదవ తరగతి వార్షిక పరీక్ష లు శనివారం నుండి ప్రారంభం కానున్నాయి. సత్తుపల్లి మండలంలోని ఆరు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు ఈ కేంద్రాల్లో 1198 మంది ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు కాగా, ప్రైవేట్ గా 35 మంది, మొత్తం 1233 మంది హాజరై పరీక్ష రాయనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి ఎన్ రాజేశ్వరరావు శుక్రవారం పత్రికలకు తెలిపారు. ఈ దిగువ తెలిపిన పరీక్షా కేంద్రాల్లో పరీక్షల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. జ్యోతి నిలయం హైస్కూల్లో 119 మంది, గవర్నమెంట్ హై స్కూల్ లో 280మంది, గర్ల్స్ హైస్కూల్ 190 మంది, ప్రైవేటు విద్యార్థులు 35 మంది, జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాల సత్తుపల్లిలో 285 మంది, జడ్.పి.హెచ్.ఎస్ ఎన్టీఆర్ స్కూల్లో 180 మంది, గంగారం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 144 మంది చొప్పున హాజరై విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలో రాయనున్నట్లు ఎంఈఓ రాజేశ్వరరావు తెలిపారు.

## వేసవిలో ఆర్టీసీ ప్రయాణికులకు శుభవార్త...

### - సత్తుపల్లి నుండి హైదరాబాదు ప్రతిరోజు 6 ఏసీ, 17 సూపర్ లగ్జరీ బస్సులు...

### - టైమింగ్స్ వెల్లడించిన డిఎం లక్ష్మీ నారాయణ....

**సత్తుపల్లి మార్చి 13 ప్రభాతవార్త :**



సత్తుపల్లి డిపో నుండి ప్రతిరోజు హైదరాబాదుకు... హైదరాబాదు నుండి సత్తుపల్లి కి 6 ఏసి బస్సులు ,17 సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ శుక్రవారం పత్రికలకు తెలిపారు. వేసవిలో ప్రయాణికుల సౌకర్యార్థం ప్రతిరోజు సత్తుపల్లి నుండి హైదరాబాదుకు హైదరాబాదు నుండి సత్తుపల్లికి 6 ఏసీ బస్సులు నడుపుతున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఏసీ బస్సుల సమయపాలన వివరాలుసత్తుపల్లి నుండి హైదరాబాదు కు ఉదయం 7.45(బీహెచ్ఈఎల్), 9.15(బీహెచ్ఈఎల్), 10.00(బీహెచ్ఈఎల్) రాత్రి 9.00(బీహెచ్ఈఎల్), 9.45(బీహెచ్ఈఎల్), 10.30(బీహెచ్ఈఎల్)..బీహెచ్ఈఎల్ నుండి సత్తుపల్లి కిఏసిఉదయం8.00,9.00,10.00రాత్రి.9.00,10.00,11.00సత్తుపల్లి నుండి హైదరాబాదు కు సూపర్ లగ్జరీ సమయపాలన వివరాలు3.40 ఎంజీబీఎస్,5.10 ఎంజీబీఎస్,6.00 బీహెచ్ఈఎల్,7.30 ఎంజీబీఎస్,8.20 బీహెచ్ఈఎల్,8.45 జీడిమెట్ల,9.40 ఈసీఐఎల్, 10.45 ఎంజీబీఎస్, మధ్యాహ్నం12.30 ఎంజీబీఎస్,2.00 ఎంజీబీఎస్, 3.30 ఎంజీబీఎస్, సాయంత్రం 4.00 ఎంజీబీఎస్ రాత్రి.9.00 ఈసీఐఎల్,9.30 బీహెచ్ఈఎల్, 10.00 బీహెచ్ఈఎల్, 10.15 జీడిమెట్ల, 10.40 గచ్చిబౌలి,11.15 లహరి స్లీపర్.హైదరాబాదు నుండి సత్తుపల్లి కి సూపర్ లగ్జరీ బస్సుల సమయపాలన వివరాలుఉదయం4.40 ఎంజీబీఎస్ నుండి, 5.50 ఎంజీబీఎస్ నుండి, 6 20 బీహెచ్ఈఎల్ నుండి, 7.00 ఎంజీబీఎస్ నుండి, 7.00 బీహెచ్ఈఎల్ నుండి, 7.15 జీడిమెట్ల నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 11.15 బీహెచ్ఈఎల్ నుండి,మధ్యాహ్నం2.20 ఎంజీబీఎస్ నుండి,సాయంత్రం 4.15 ఎంజీబీఎస్ నుండి,6.00 ఎంజీబీఎస్ నుండి,రాత్రి8.40 గచ్చిబౌలి నుండి, 8.45 ఎంజీబీఎస్ నుండి, 9.00 ఈసీఐఎల్ నుండి, 9.20 జీడిమెట్ల నుండి, 9.20 లహరి స్లీపర్ బీహెచ్ఈఎల్ నుండి, 9.40 బీహెచ్ఈఎల్ నుండి,అదేవిధంగా సత్తుపల్లి నుండి తిరుపతి మధ్యాహ్నం 3 గంటలకు, తిరుపతి నుండి సత్తుపల్లి కి మధ్యాహ్నం 3 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు నడపనున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. సత్తుపల్లి డిపో పరిధిలోని ప్రయాణికులందరూ ఈ సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా ప్రయాణికులను కోరుతున్నారు.



# రామాలయం గుడికి రాజకీయ రంగు?

**పారదర్శకతగా జరగని రామాలయ నిర్మాణం కమిటీ.**

**అసంతృప్తితో విరాళాలు అందించిన ప్రజలు...**

*తిరుమలాయపాలెం, మార్చి 13(ప్రభాత వార్త)*

మండల పరిధిలోని బచ్చోడు గ్రామంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా రామాలయం గుడి నిర్మాణం చేపట్టారు. అయితే గుడి నిర్మాణం పూర్తి కావడానికి చివరి దశలో ఉండి, ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేస్తున్న తరుణంలో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్టు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఏ గ్రామంలోనైనా గుడి నిర్మాణం చేపట్టేటప్పుడు గ్రామంలో ముఖ్యులు ఏకమై అన్ని కులాలతో, అన్ని పార్టీల నాయకులతో సమావేశమై పారదర్శకంగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకొని శంకుస్థాపన చేసి విరాళాలు సేకరిస్తూ గుడి నిర్మాణాన్ని ప్రారంభిస్తారు. కానీ బచ్చోడు గ్రామంలో అంతా దీనికి భిన్నంగా జరిగిందని గ్రామ ప్రజలు తెలుపుతున్నారు. గుడి నిర్మాణానికి స్థలం కేటాయించిన దగ్గర నుండి శంకుస్థాపన చేసిన వరకు గ్రామంలో అన్ని కులాలను, అన్ని పార్టీల వారిని కలుపుకుపోకుండా కేవలం కాంగ్రెస్ పార్టీ వారే ఈ నిర్మాణ కమిటీలో కొనసాగటంపై ప్రజలు అనేక అనుమానాలు వ్యక్తపరుస్తున్నారు. రామాలయ నిర్మాణ కమిటీలో అందరూ కాంగ్రెస్ నాయకులే ఉండడంతో పారదర్శకత లోపం స్పష్టంగా కనిపిస్తుందని కూడా వారు తెలుపుతున్నారు. గ్రామంలో ఇది చేసే ఈ ఏకపక్ష నిర్ణయాలతో రామాలయానికి రాజకీయరంగును పులుముతున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇష్టానుసారంగా విరాళాలు సేకరిస్తూ వివరాలు చెప్పకుండా వ్యవహరించడం కూడా ఇంకొక ఉదాహరణగా దోహదపడుతుందని వారు అంటున్నారు. గ్రామంలో అనేక పార్టీలు ఉన్నప్పటికీ కేవలం ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఈ కార్యక్రమానికి పూనుకోవడం వెనుక మర్మమేమిటో చెప్పాలని వారు ప్రశ్నిస్తున్నారు. ప్రజల సొమ్ముతో నిర్మాణం చేస్తూ ఇలా ఏకపక్ష నిర్ణయాలను వారు తీవ్రంగా ఖండిస్తున్నారు. రామాలయాన్ని రాజకీయ కోణంలో చూడవద్దని, గ్రామంలో సమన్యాయంతో కలుపుకుపోవాలని వారు కోరుకుంటున్నారు. ఈ రామాలయ నిర్మాణ కమిటీ గ్రామాలలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కమిటీ వలె ఉన్నాయని వారు హేళన చేస్తున్నారు. గుడి నిర్మాణం జరగకుండానే ఇలా పక్షపాతంగా వ్యవహరిస్తే నిర్మాణ అనంతరం ఇంకా ఏ విధంగా వ్యవహరిస్తారని వారు మండిపడుతున్నారు. ఇకనైనా గుడి ప్రారంభోత్సవానికి ముందు అన్ని కుల, పార్టీ నాయకులు ఏకమై నిర్దిష్టమైన అభివృద్ధి కమిటీని ఏర్పాటుచేసి గుడిని ప్రారంభించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలి

**టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు డిమాండ్**

*నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*

వెలుగుమట్ల బాధితులకు న్యాయం చేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నేలకొండపల్లి నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోపగాని శంకరరావు మాట్లాడుతూ గత 8 ఏళ్లుగా వెలుగుమట్ల లో.నివాసం ఉంటున్న పేదలకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. భూ నిర్వాసితులకు 100 గజాల స్థలంలో ఇంటిని నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రత్యేక కాలనీగా గుర్తించి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. సమగ్ర విచారణ జరిపి అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఏ రాజకీయ పార్టీ నాయకులకు పైరవీలకు తావు ఇవ్వకుండా అర్హులను పారదర్శకంగా ఎంపిక చేయాలని కోరారు. వెలుగుమట్ల భూ పంచాయతీలో పెట్టిన అక్ర కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. భూదాన్ ట్రస్టు ఇచ్చిన పట్టాలకు విలువ లేకుండా ధ్వంసం చేయటం అత్యంత దారుణం అన్నారు. పేదలను నమ్మించి మోసం చేసిన పైరవీకారుల ను గుర్తించి వారిపై వెంటనే కేసులు నమోదు చేయాలని ఆయన చెప్పారు. భూనిర్వాసితులకు టీజేఎస్ అండగా నిలుస్తుందని ఆయన చెప్పారు. ఈ విలేకరుల సమావేశంలో టీజేఎస్ జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, మండది వెంకటేశ్వరరావు, వడ్లమూడి వెంకటరాములు, నామవరపు అచ్చయ్య, బీ.సత్యనారాయణ పాల్గొన్నారు.



## రైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

*కూసుమంచి, మార్చి 13 (ప్రభాతవార్త) :*

రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు అందించే శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలని వైరా కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త పావని, రైతు శిక్షణ కేంద్రం ఖమ్మం వ్యవసాయ అధికారి భాస్కరరావు సూచించారు. శుక్రవారం కూసుమంచి రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ ఆధ్వర్యంలో అందిస్తున్న శిక్షణ రెండవరోజు విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మాట్లాడుతూ రైతులకు నిషేధిత పత్తి సాగు వల్ల కలిగే అనర్థాలను వివరించారు. వ్యవసాయంలో నాను ఎరువుల ప్రాముఖ్యతను డ్రోన్ పరిజ్ఞానాన్ని, భూసార పరీక్షల ఆవశ్యకత, పామాయిల్ సాగు, ప్రకృతి వ్యవసాయం, మొదలగు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, కూసుమంచి మండల ఏఈవోలు, ఆత్మ మెంబర్లు, రైతులు పాల్గొన్నారు.




## నేటినుంచి పది పరీక్షలు...

**మాస్ కాపీయింగ్ కు అడ్డుకట్ట పడేనా..?**

**గతంలో ప్రైవేటు యాజమాన్యాల కుమ్మక్కు..**

**ర్యాంకులే పరమావధిగా పావులు..?**

**అధికారులు అప్రమత్తంగా ఉండాలంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు**

**మండలవ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలు**

**పరీక్ష రాయనున్న 493మంది విద్యార్థులు**

**సర్వం సిద్ధం చేసిన విద్యాశాఖాధికారులు**

*కూసుమంచి, మార్చి13 (ప్రభాతవార్త) :*

నేటి నుంచి పదవతరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. కూసుమంచి మండలంలో మొత్తం 493మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. కూసుమంచి ఉన్నతపాఠశాలలో రెండు సెంటర్లుగా, నాయకన్ గూడెం ఉన్నతపాఠశాలలో మరొక సెంటర్ కేటాయించినట్లు ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. కూసుమంచిలో ఏ,బి సెంటర్లుగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఏ సెంటర్లో 178మంది విద్యార్థులు, బీ సెంటర్లో 190 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. కూసుమంచి రెండు సెంటర్లలో కూసుమంచి జిల్లా పరిషత్ హైస్కూల్, చేగొమ్మ, జీళ్లచెరువు, జక్కేపల్లి, కేజీబీవీ, నేలపట్ల, రెయిన్ బో, ప్రగతి విద్యాలయం, మల్లేపల్లి పాఠశాలల విద్యార్థులు, నాయకన్ గూడెం సెంటర్లో ఈశ్వరమాదారం ప్రభుత్వ పాఠశాల, నాయకన్ గూడెం, పాలేరు, వివేకానంద పాఠశాల, బీసీ గురుకుల విద్యార్థులు పరీక్ష రాయనున్నారు.మాస్ కాపీయింగ్ కు అడ్డుకట్ట పడేనా...?గతంలో కూసుమంచి సెంటర్లో అవకతవకలు జరిగినట్లు అనేక ఆరోపణలు రావడం, అందుకు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ఆసక్తి చూపినట్లు విమర్శలు గుప్పుమన్న సందర్భాలు లేకపోలేదు. పబ్లిక్ పరీక్షల నిర్వహణలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ర్యాంకుల కోసం కక్కుర్తి పడి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడవద్దని గతంలో జిల్లా కలెక్టర్, డీఈవో తదితర అధికారులు హెచ్చరించారు. అన్నీ గమనంలో ఉంచుకుని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు మండల అధికారులు ప్రకటించిన నేపథ్యంలో ఒకింత ఆసక్తి కలుగుతుంది.ఏర్పాట్లు పకడ్బందీగా చేశాం : ఎంఈవోపది పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో కూసుమంచి, నాయకన్ గూడెం సెంటర్లలో ఏర్పాట్లను ఎంఈవో రాయల వీరస్వామి పరిశీలించి ఎక్కడ అవకతవకలు జరగకుండా నెంబరింగ్ చేశామని విద్యార్థులు ధైర్యంగా పరీక్షలు రాయాలని సూచించారు.






## రాజారం గ్రామంలో పడకేసిన పారిశుధ్యం.

**గ్రామంలో 20 రోజులుగా తిరగని చెత్త సేకరణ**

**ట్రాక్టర్, ఇండ్లలో పేరుకపోయిన చెత్త.!**

**తక్షణమే చర్యలు తీసుకోవాలని: రంగాపురం బాలకృష్ణ గౌడ్.**

*తిరుమలాయపాలెం, మార్చి 13(ప్రభాత వార్త)*

తిరుమలాయపాలెం మండలంలోని రాజారం గ్రామంలో పారిశుధ్యం పరిస్థితి అత్యంత దారుణంగా మారిందని బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో చెత్త సేకరణ కోసం వచ్చే ట్రాక్టర్ వారంలో రెండు సార్లు రావాల్సి ఉన్నప్పటికీ, ఇరువైరోజులకు పైగా చెత్త సేకరణ ట్రాక్టర్ రావడంలేదని




ఆయన అన్నారు. దీంతో ఇండ్ల ముందు, వీధుల వెంట ఎక్కడి చెత్త అక్కడే పేరుకుపోయి దుర్వాసన వ్యాపిస్తోందన్నారు. చెత్త ఎక్కువ రోజులు అలాగే ఉండటంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో దోమల నివారణ కోసం పాగింగ్ కూడా చాలా కాలంగా నిర్వహించడం లేదని, దీంతో డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి నివేదన కార్యమాలు రాజారం గ్రామంలో ప్రభుత్వం ప్రకటించిన షెడ్యూలు ప్రకారం చేయలేదని వారు ఆరోపించారు. పంచాయతీ పాలకవర్గం మరియు సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో చెత్తను తరచు తొలగించేలా చర్యలు తీసుకోవాలని,అలాగే దోమల నివారణ కోసం ఫాగింగ్!!!క్రమం తప్పకుండా చేయాలని గ్రామస్తుల పక్షాన వారు డిమాండ్ చేసారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*నేలకొండపల్లి మార్చి 13 ప్రభాతవార్త:*

ఈనెల 14వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ముజ్జుగూడెం 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ నందు మరమ్మత్తులు దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయునట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఈ రవి శుక్రవారం స్థానిక విలేకరులకు తెలిపారు. దీని వలన 11 కేవి ముజ్జుగూడెం ఫీడర్, 11కేవి అనాసాగరం ఫీడర్, 11కేవి ఆచార్లగూడెం ఫీడర్, 11 కేవి ముజ్జుగూడెం ఏజిఎల్ ఫీడర్ లు గల ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన చెప్పారు. విద్యుత్ మరమ్మతులు చేపడుతున్నందున వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు

## రాబోయే 3 సంవత్సరాలలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

## క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారానికి 99 రోజుల కార్యక్రమం చేపట్టాం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**తిరుమలాయపాలెం, మార్చి 13(ప్రభాతవార్త)**

రాష్ట్రంలో ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలం!! దమ్మాయి గూడెంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాల మూడు నెలలు గడిచిందని, రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూ అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నామని తెలిపారు. గ్రామాలు, పట్టణాలలో రోడ్లు, డ్రైయిన్లు ఇతర ఇతర మోలిక వసతుల కల్పన పనులు ప్రాధాన్యతతో చేపట్టామని, క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం 99 రోజుల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. దమ్మాయిగూడెం గ్రామంలో ఉన్న విద్యుత్ సమస్య శనివారం వరకు పరిష్కారం అవుతుందని అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే నూతన రేషన్ కార్డులు జారీ, 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా!!!వంటి అనేక హామీలను అమలు చేశామని అన్నారు. ఏప్రిల్ నెలలో మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ప్రజలకు మంజూరు చేస్తామని, రాబోయే మూడు సంవత్సరాలలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు అందించే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుందని మంత్రి తెలిపారు. 99 రోజుల కార్యక్రమంలో భాగంగా దమ్మాయిగూడెం!!!గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా!!!99 రోజుల పాటు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై ప్రజాప్రతినిధులకు శిక్షణ అందించామని, మొదట గ్రామంలో పారిశుద్ధం పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్ పై దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు.

గ్రామ పంచాయతీకి విడుదలైన నిధులు వినియోగిస్తూ 99 రోజుల కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రోడ్లను క్లిన్ చేయడమే కాకుండా అంగన్వాడీ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను కూడా శుభ్రం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలారు సాహెబు, సర్పంచ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం లో సినీనటి శ్రీ లీల సందడి

## మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ఘన ప్రారంభం

**ఖమ్మం మార్చి 13, ప్రభాత వార్త :**




ప్రముఖ సినీనటి శ్రీ లీల ఖమ్మంలో సందడి చేశారు. మాంగళ్య షాపింగ్ మాల్ 30వ శాఖ ను శ్రీ లీల ఘన ప్రారంభించారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. 2012లో తెలంగాణ రాష్ట్రం వరంగల్‌లో ప్రారంభమైన మాంగళ్య షాపింగ్ మాల్, వస్త్ర వ్యాపార రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ వేగంగా విస్తరిస్తోంది. నాణ్యమైన వస్త్రాలను సరసమైన ధరలకు అందిస్తూ ప్రజల ఆదరణను పొందిన మాంగళ్య, ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో తన ఉనికిని చాటింది. ఈ క్రమంలో ఖమ్మం లో 30 వ శాఖను ఘనంగా ప్రారంభించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. వస్త్ర వ్యాపార రంగంలో దశాబ్దాల అనుభవం తో నాణ్యమైన వస్త్రాలను అందిస్తూ మూడు రాష్ట్రాల ప్రజలకు విశేష సేవలందిస్తున్న మాంగళ్య యాజమాన్యం పిఎన్ మూర్తి, కాసం నమఃశివాయ బ్రదర్స్ కలిసి కృష్ణార్జునుల లాగా వ్యాపారం చేస్తున్నా వారికి మా ప్రభుత్వం తరపున కృతజ్ఞతలు తెలుపుతూ త్వరలో తమిళనాడు రాష్ట్రంలో విస్తరించనున్నారని పేర్కొన్నారు, ఆ తర్వాత ప్రముఖ సినీ నటి శ్రీలీల ముఖ్య అతిథిగా హాజరై, దీప ప్రజ్వలన చేసి మాల్‌ను ప్రారంభించారు. అనంతరం మాల్‌లోని వివిధ విభాగాలను సందర్శించి, అభిమానులతో సంతోషంగా మమేకమయ్యారు. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. రిబ్బన్ కటింగ్ అనంతరం నటి శ్రీలీల మాట్లాడుతూ,"ఖమ్మం ప్రజలు మాంగళ్య షాపింగ్ మాల్‌కు మంచి ఆదరణ అందిస్తారని నమ్మకం ఉంది. వారి ఆశీర్వాదాలతో ఈ మాల్ మరింత విజయవంతమవుతుంది" అని అన్నారు. మాంగళ్య షాపింగ్ మాల్ డైరెక్టర్లు పుల్లూరు నరసింహ మూర్తి, కాసం నమశివాయ, కాసం మల్లికార్జున, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్, పుల్లూరు అరుణ్ కుమార్ మాట్లాడుతూ: !!ప్రతి వర్గానికి, ప్రతి సందర్భానికి అనువైన నాణ్యమైన వస్త్రాలను అందుబాటు ధరల్లో అందించడమే మా విజయ రహస్యం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్లు విశాల్, వరుణ్, కార్తిక్, అరుణ్, పనీత్, సాయి కృష్ణ పాల్గొన్నారు.




# విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 13 ప్రభాతవార్త**

శనివారం నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను దృష్టిలో ఉంచుకుని జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఎలాంటి ఆందోళనకు గురికాకుండా ధైర్యంగా పరీక్షలను రాయాలని కోరారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు నిర్ణీత సమయానికి ముందుగానే చేరుకుని, నిబంధనలు పాటిస్తూ పరీక్షలు రాయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మోలిక సదుపాయాలు, తాగునీరు, విద్యుత్ తదితర సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. పరీక్షలు ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా నిర్వహించేందుకు అన్ని శాఖలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు.

# గడువు ముగిసిన మందులను రోగులకు ఇవ్వొద్దు



## సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది పనిచేయాలి...

## ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**కొత్తగూడెం, మార్చి 13 ప్రభాతవార్త**

కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అంకిత్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు, ఔషధాల లభ్యత, పరిశుభ్రత తదితర అంశాలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని ఔషధాల నిల్వ గదిని సందర్శించి అక్కడ నిల్వ ఉంచిన మందుల స్టాక్‌ను పరిశీలించారు. మందులపై ఉన్న ఎక్స్‌పైరీ తేదీలను స్వయంగా తనిఖీ చేసి గడువు ముగిసిన మందులు ఎట్టి పరిస్థితుల్లోనూ రోగులకు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అవసరమైన అన్ని రకాల మందులు సమృద్ధిగా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అవుట్ పేషంట్ విభాగాన్ని సందర్శించిన కలెక్టర్ రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేసిన క్యూ లైన్లను పరిశీలించారు. ప్రతిరోజు ఆసుపత్రికి ఎంతమంది ఓపి రోగులు వస్తున్నారు అనే విషయాన్ని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండకుండా రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఓపి విభాగంలో క్యూ లైన్లో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసుపత్రి అధికారుల దృష్టికి తీసుకురావాలని రోగులకు సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది కట్టుబడి పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన అన్ని రకాల మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, ఔషధాల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అలాగే ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటిస్తూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో సూపరింటెంట్ డాక్టర్ రమేష్ ఆర్ సి ఓ డాక్టర్ చైతన్య,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి టెన్త్ పరీక్షలు ప్రారంభం

**ఖమ్మం విద్యా విభాగం మార్చి13, ప్రభాతవార్త :**

పదో తరగతి పరీలకు రంగం సిద్ధమైంది. నేటి నుంచి జరిగే 10వ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ పరీక్షల నిర్వహణకు 98 కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా లో మొత్తం 17,293 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 16,975 మంది ఉండగా, ప్రైవేట్ విద్యార్థులు 318మంది ఉన్నారు. కాగా, నిర్ణీత తేదీల్లో పరీక్షలు ఉదయం 9:30 నుంచి మధ్యా హ్నం 12:30గం టల వరకు జరుగుతాయి. అయితే, ఫస్ట్ లాంగ్వేజ్, కాంపోజిట్ కోర్సు, సైన్స్ పరీక్షలు 9:30 నుంచి 12:50గంటల వరకు జరగ నున్నాయి. కాగా, విద్యార్థులను 8:30గంటల నుంచే కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. 9:35గంటల తర్వాత అనుమతి ఉండదని అధికారులు వెల్లడించారు. అలాగే, విద్యార్థులు సమయా నికి కేంద్రాలకు చేరుకునేగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపించనుంది. అంతేకాక కేంద్రాల వద్ద పోలీసు ఆంక్షలు అమలుచేయడంతో పాటు సమీపంలోని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేయాలని ఇప్పటికే ఉన్నతాధికారులు ఆదేశించారు.ఏమైనా ఇబ్బందులు ఎదురైతే విద్యార్థులు సంప్ర దించేలా విద్యాశాఖ కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేశారు. అవసరమైన విద్యార్థులు 8331851510 నంబరుకు ఫోన్ చేస్తే ఉద్యోగులు వారి సం దేహాలను నివృత్తి చేస్తారు. పరీక్షల నిర్వహణకు ఈసారి జిల్లా యంత్రాంగం కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేశారు.

# వంట గ్యాస్ కు యుద్ధం మంట.

### సామాన్యులకు చమురు సంస్థల షాక్.

### వినియోగదారులపై ఆర్థిక భారం.

ఏన్కూరు, మార్చి13, ప్రభాతవార్త :

అంతర్జాతీయంగా ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మార్కెట్లో చమురు సంక్షో భం నెలకొన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో దేశీయంగా ఆయిల్ కంపెనీలు.. వంట గ్యాస్ సిలిండర్ ధరలన్నీ సడన్ గా పెంచేశాయి. 14.2 కిలోల గృహ వి నియోగం సిలిండర్ ఇప్పటికే 900 రూపాయలకు పైగా పెట్టి గ్యాస్ కొనుగోలు చేయడానికి ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మరో 60 రూపాయలు..పెంచ డంతో మరింత భారంగా పెరిగింది. దీంతో వినియోగదారులపై ఆర్థి క భారం పడనుంది. అదేవిధంగా మరోవైపు వాణిజ్య..పారిశ్రామిక అవసరాల కోసం ఉ పయోగించే 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ పై 115 రూపాయలు మే రకు పెరిగింది. ఈ రేట్లు తక్షణమే అమల్లోకి వస్తున్నట్లు చమురు కంపెనీలు ప్ర కటించాయి. పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ప్రపంచ వ్యా ప్తంగా చమురు..ఇంధనం రవాణాకు తీవ్ర ఆటంకం ఏర్పడిన సంగతి తెలిసిం దే. ఈ క్రమంలో దేశీయంగా వీటి కొరత ఏర్పడుతుందని..ధరలు పెరగొచ్చన్న ఆందోళనలు నెలకొనగా అదే నిజమైంది. దేశీయంగా చమురు కంపీనీలు కఠి న నిర్ణయం తీసుకున్నాయి. వంట గ్యాస్ సిలిండర్ ధరల్ని భారీగా పెంచేశా యి. పెరిగిన ధరలు మార్చి ఏడో తేదీ అర్ధరాత్రి నుంచే అమలులోకి వచ్చిన ట్లు చమురు సంస్థలు ప్రకటన విడుదల చేశాయి. అదే విధంగా ప్రధాన మంత్రి ఉజ్వల యోజన స్కీమ్ ద్వారా అందించే వంట గ్యాస్ సిలిండర్ ధరల్లోఎలాం టి మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి.

**ఇరాన్..ఇజ్రాయిల్ యుద్ధం వల్లే..**

యుద్ధం నేపథ్యంలో ముడిచమురు ధరలు విపరీతంగా పెరిగిన సంగతి తెలి సిందే. చమురు..గ్యాస్ సరఫరాకు అంతరాయం కలుగుతుంది. అక్కడ హ ర్ము జ్ జల సంధి లో నౌకల్ని ఇరాన్ అడ్డుకుంటుంది. భారత్..చమురు..గ్యా స్ అవసరాలని తీర్చుకునేందుకు ఎక్కువగా దిగుమతులపైనే ఆధార పడు తోంది. ఈ క్రమంలోనే అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా..దేశీయంగా కూ డా చమురు సంస్థలు ధరల్ని సవరించాల్సి వచ్చినట్లు పేర్కొన్నాయి.

**11 నెలల తర్వాత పెరిగిన వంట గ్యాస్ ధరలు.**

దీంతో చాలా కాలం తర్వాత దేశంలో వంట గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగా యని చెప్పొచ్చు. చాలాకాలంగా డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరల్ని మార్చట్లే దు. చివరిసారిగా గత ఏడాది ఏప్రిల్ లో రూ.50 మేర పెంచాయి. దీంతో 11 నెలలుగా స్థిరంగానే ఉంటూ వచ్చాయి. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలే క్రమముగా మారుస్తూ వస్తుండగా..ఇప్పుడు మాత్రం గృహ వినియోగ గ్యాస్ ధరల్ని కూడా ఒక్కసారిగా భారీగా పెరగడంతో సామాన్యులకు షాక్ ఇచ్చిం దని చెప్పొచ్చు.



## ప్రజల భాగస్వామ్యంతోనే కార్యచరణ పనులు

### గ్రామ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు

కారేపల్లి మార్చి 13ప్రభాతవార్త

గ్రామాల్లో వీధులు పరిసరాల పరిశుభ్రత లో ప్రజలు భాగస్వాములు కావాలని గిద్ద వారి గూడెం గ్రామ సర్పంచ్ ఈసాల వెంకటేశ్వర్లు అన్నారు. మండల పరిధిలోని గిద్దవారిగూడెం గ్రామపంచాయతీలో శుక్రవారం 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పంచాయితీ కార్యదర్శి జె రమేష్ ఆధ్వర్యంలో రహదారులకు ఇరువైపులా చెత్తాచెదారం తొలగించి పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామపం చాయతీలో పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయడంతో పాటు వేసవికా లంలో నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పరిసరాల పరిశుభ్రత తోనే ప్రజల కు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. పంచాయతీ సిబ్బంది తమ విధులను తప్పనిసరిగా నిర్వర్తించాలని సూచించారు. పాలకవర్గ సమావేశంలో పార్డుల వారీగా సమస్యలను గుర్తించి దసలవారీగా పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామస్తులు ఇంట్లో నీరు రహదారిపైకి రాకుండా తప్పనిసరిగా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వ్యవసాయ పరికరాలు రహదారి మార్గాలపై ఉంచకూడదని ప్రమాదాలు జరిగితే సంబంధిత యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేగల ధనలక్ష్మి ్మ వార్డు పాల్గొన్నారు.



## నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

### ముమ్మరంగా పారిశుధ్య పనులు

### వెంకట్ యా తండా సర్పంచ్ బూలి దేవుల నాయక్

కారేపల్లి మార్చి 13ప్రభాతవార్త

గ్రామపంచాయతీలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా విస్తృతమైన చర్యలు చేపట్టామని ముమ్మరంగా పారిశుధ్య పనులు జరుగుతున్నాయని వెంకట తండా గ్రామ సర్పంచ్ బానోతు బూలి దేవుల నాయక్ అన్నారు. సింగరేణి మండల పరిధిలోని వెంకటయ్య తండా గ్రామపంచాయతీలో గురువారం 99 రోజుల ప్రణాళికలో భాగంగాపనులు నిర్వహించారు. ప్రధాన రహదారి మార్గంలో ఇరువైపులా చెత్తాచెదారాన్ని తొలగించి ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్ తరలించారు. మంచినీటి పైపులైన్ కు సంబంధించి లీకేజీలను గుర్తించి నీటి సరఫరా అందేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వెంకటయ్య తండా పంచాయతీ నుండి గిద్ద వారి గూడెం గ్రామం వరకు రహదారి వెడల్పు తో పాటు డ్రైనేజీ సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు రూపొందించినట్లు తెలిపారు. ఎమ్మెల్యే సహకారంతో రహదారి కోసం నిధుల మంజూరీకై కృషి చేస్తున్నామన్నారు. గ్రామ పరిశుభ్రత విషయంలో పంచాయతీ సిబ్బందికి గ్రామస్తులు సహకరించాలని కోరారు .ప్రధానంగా ఇళ్లలో నీరు రహదారుల పైకి రాకుండా ఇంకుడు గుంటలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. . ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యాచరణ ప్రణాళిక మేరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ప్రజల అవసరాల కనుగుణంగా అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్టు తెలిపారు. పంచాయతీ వ్యాప్తంగా వీధిలైట్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలి

### పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ

### అంగన్వాడీ కేంద్రాల్లో స్వీట్లు పంపిణీ

### మాజీ ఎంపీటీసీ గ్రామ సర్పంచ్

కారేపల్లి మార్చి 13 ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలని మాదారం మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ లు అన్నారు. మాదారం గ్రామపంచాయతీలో జె డి ఏవి పాఠశాల యందు పదవ తరగతి



విద్యార్థులకు పరీక్ష సామాగ్రి కిట్ స్వీట్లను శుక్రవారం అందజేశారు. ఇటీవల విద్యార్థులు ఆటల పోటీల్లో పాల్గొనేందుకు హైదరాబాద్ వెళ్ళగా మాజీ ఎంపీటీసీ రూప నాగేశ్వరరావు పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా అంగన్వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం వేడుకల్లో పాల్గొని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తులో తమ లక్ష్యాలను ఎంచుకోవాలంటే పదవ తరగతి పునాదిగా ఉంటుందన్నారు. నేడు రోజు రోజుకు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా పలు రకాల కోర్సులను విద్యార్థులు అధ్యయనం చేసుకోవాలన్నారు. పోటీ పరీక్షలకు అనుగుణంగా విద్యార్థులు ప్రిపరేషన్ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలోకాంగ్రెస్ నాయకులు గుర్రం కిట్టు వార్డు మెంబర్లు అజ్మీర్ రజిని అజ్మీర శారద చాగంటి ప్రతిమ జె డి ఏవి ప్రిన్సిపాల్ నరసింహారావు ఉపాధ్యాయ సిబ్బందిఅంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు..

### పరీక్ష ప్యాడ్ల పంపిణీ

.ఏన్కూరు,మార్చి13, ప్రభాత వార్త :

మండల కేంద్రమైన ఏనుకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే 36 మంది విద్యార్థులకు..హాల్ టికెట్లు.. పరీక్ష ప్యాడ్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వా సవిదేవి ప్రారంభించారు. పదో తరగతి విద్యార్థులకు ఉపాధ్యాయుల ఆధ్వ ర్యంలో ఇదే పాఠశాలలో చదువుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లకావత్తు చంద్ర సొంత ఖర్చులతో ప్యాడ్లను పంపిణీ చేశారు. అదే విధంగా పాఠశాలలోని ఉ పాధ్యాయురాలు విజయలక్ష్మి ్మ విద్యార్థులకు..జామండ్రీ బాక్స్ లను..పాఠశా లలోని కస్తూరి ఉపాధ్యాయురాలు విద్యార్థిని..విద్యార్థులకు పెన్నులను అం దజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు వాసవి దేవి మాట్లాడు తూ..విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించాల ని ఆమె ఆకాంక్షి ంచారు. పదిలో సాధించిన మార్కులు ఉన్నత విద్యకు ఎంతో దోహద పడతాయని ఆమె అన్నారు. విద్యార్థిని..విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి కి గురికాకుండా మనసును ప్రశాంతంగా ఉంచుకొని పరీక్షలు రాయాలని ఆ మె కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాఘవరావు, శ్రీధర్, కస్తూరి, విజయలక్ష్మి ్మ, పుల్లయ్య, శంకర్ రావు, వర్జీనియా, భీమ్ సింగ్, నరసింహా రావు, హత్తి రామ్, రాంబాబు, కమల సులోచన, చంద్ర ప్రకాష్, శ్రీరామ్ మూర్తి, ఇ క్బాల్, పాల్గొన్నారు.



## పాలడుగు ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు

### ముఖ్యఅతిథిగా గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు సుజాత

వైరా రూరల్ మార్చి 13 ప్రభాతవార్త

వైరా మండల పరిధిలోని పాలడుగు ప్రాథమిక పాఠశాల నుండి విద్య ముగించుకొని ఉన్నత పాఠశాలకు వెళ్తున్న విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ శుక్రవారం తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు సమక్షంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఉపసర్పంచ్ ఓర్సు సుజాత, కార్యదర్శి వేము కిరణ్ కుమార్ హాజరై వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐదేళ్లపాటు పాఠశాలలో గడిపిన అనుభవాలను విద్యార్థులు గుర్తు చేసుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉన్నత విద్యలో రాణించాలని దిశా నిర్దేశం చేశారు. విద్యార్థులు తమ పాఠశాల ఉపాధ్యాయులకు, పాఠశాలకు ధన్యవాదాలు తెలిపి ఉన్నత స్థానాలకు చేరుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులు అందరితో కలిసి ఉపాధ్యాయులు ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కారు మంచి దయాకర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## నూతన దంపతులను ఆశీర్వదించిన బాదావతు బాలాజీ,మాజీ జెడ్పీటీసీ బాదావతు బుజ్జి.

ఏన్కూరు,మార్చి 13, ప్రభాతవార్త :

ముత్యాల పందిరిలో వేదమంత్రాల నడుమ మంగళ హారతుల మధ్య ఒకటైన నూతన వధూవరులకు పవిత్రమైన ఆశీర్వాదాలే శ్రీరామరక్ష! మండల పరిధిలోని రాయమాదారం గ్రామానికి చెందిన వాంకుడోతు రాందాస్..రాణి దంపతుల కుమారుడు వాంకుడోతు రాజ్ కుమార్..ఇందు వివాహ వేడుక



ఘనంగా జరిగిందిఈ వివాహానికి ప్రముఖ నాయకులు..జిల్లా దిశ కమిటీ మాజీ సభ్యులు బాదావతు బాలాజీ..మాజీ జెడ్పీటీసీ బాదావతు బుజ్జి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో సాగాలని వారు ఆకాంక్షించారు.అదే విధముగా పలువురు నాయకులు..స్థానిక ప్రజా ప్రతినిధులు వివాహానికి హాజరై వాంకుడోతు రాజ్ కుమార్..ఇందు నూతన దంపతులను ఆశీర్వదించారు.వారిలో కొనకంచి వెంకటేశ్వరరావు,వాంకుడోతు లక్ష్మణ్,బుక్యా భీమా,ఏఎంసీచైర్మన్ గుగులోతు లచ్చిరాం,బాదావతు నాగేష్, బుక్యా రామా,జాటోతు భాస్కర్,వాంకుడోతు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే మాలో రామదాసు నాయక్

వైరా టౌన్ మార్చి 13 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మసీదులో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఇస్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొని ముస్లింలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో కృషి



చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. వైరా నియోజకవర్గంలో కూడా ముస్లింల అభివృద్ధి సంక్షేమం కోసం అదేవిధంగా వారి కష్ట సుఖాల్లో తోడుంటానని ఆయన పేర్కొన్నారు. వైరా నియోజకవర్గ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపాలిటీకి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు, జిల్లా కాంగ్రెస్ డాక్టర్ సెల్ అధ్యక్షులు కాపా మురళీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ముళ్ళపాటి సీతారాములు, పల్లపు కొండలు, పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, వేముల రత్నాకర్, షేక్,సాందు సాహెబ్, మసీదు కమిటీ అధ్యక్షులు. షేక్, నాయబ్ రసూల్, కార్యదర్శి షేక్ అబ్దుల్ రహమాన్, యువజన అధ్యక్షుడు, షేక్ మహమ్మద్ రిజ్వాన్, ఎంఆర్ఓ పాల్గొన్నారు

## పండితాపురం పశువుల సంత వేలం వాయిదా

కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

కామేపల్లి మండలం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని పండితాపురం శ్రీ కృష్ణప్రసాద్ పశువుల సంత బహిరంగ వేలం శనివారానికి వాయిదా వేశారు. మండలంలో తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విస్తృత పర్యటన ఉండటంతో పోలీస్ భద్రతా కారణాల దృష్ట్యా వేలంను వాయిదా వేయాలని పోలీస్ అధికారులు సూచించడంతో వేలం కార్యక్రమాన్ని శనివారం ఉదయం 11 గంటలకు వాయిదా వేసినట్లు ఎంపీడీ ఓ జి.రవీందర్, ఎంపీవో శాస్త్రి, సర్పంచ్ ధారావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున్, పంచాయతీ కార్యదర్శి జి.శంకర్ శుక్రవారం తెలిపారు.

## నిరుపేద కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ

### బి ఆర్ ఎస్ మైనార్టీ నేత గౌసుద్దీన్

కారేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

ముస్లింల పవిత్ర పండగ రంజాన్ నుపురస్కరించుకుని కారేపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ నిరుపేద ముస్లిం కుటుంబాలకు శుక్రవారం రంజాన్ తోఫాను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం కుటుంబాలు సంతోషంగా ఉండాలని సంకల్పంతో తన వంతు సహకారం అందిస్తున్నట్లు తెలిపారు .ఉపవాస దీక్షలు ఎంతో భక్తి శ్రద్ధలతో పాటిస్తారని, అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ అందరికీ ఉండాలని కోరారు. ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకుని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయం అన్నారు. రంజాన్ మాసంలో మత సామరస్యానికి ప్రతీక, మత సామరస్య భావం పెంపొంది



ప్రజల మధ్య ఐక్యత పెరుగుతుందన్నారు.రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరూ ఆరాధనలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా చాలా మంది నిత్యావసర సరుకుల సేకరణకే ఎక్కువ సమయం వెచ్చించాల్సి వస్తోందని వాపోయారు. అటువంటి వారికి కొంత ఉపశమనం కలిగించేలా తాను వివిధ రకాల నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండి. ఖలీల్ ఉల్లా ఖాన్, మోషిన్, షేక్ సద్దాం, షేక్ అజార్, షేక్ పేరోజ్, షేక్ ముస్తాన్, ఎండి రియాజ్, షేక్ ఫకీరమ్మ, షేక్ అబ్దుల్ వాహబ్, షేక్ తోహిన్ పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు వార్డును శుభ్రంగా ఉంచాలి

### మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ ఇంటి పరిసరాల్లో నీరు నిలవకుండా చూడాలి

### డైలీ ఫ్రైడే కార్యక్రమాల్లో వార్డు కౌన్సిలర్లు

వైరా టౌన్ మార్చి 13 (ప్రభాతవార్త)

వైరా మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా 6వ వార్డ్ లో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్ లో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించి, దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నివారించేందుకు ప్రజలు తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.ఇళ్ల వద్ద నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి శుక్రవారం నిర్వహించే డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో ప్రజలు సహకరించాలని కోరారు. 20వ వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ వుండ్రు వరలక్ష్మి శ్యాంబాబు దంపతులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డులో పరిశుభ్రత కార్యక్రమాలను పరిశీలించారు కొత్తగా నిర్మించిన రోడ్లను కౌన్సిలర్ పరిశీలించారు అనంతరం అపరిష్కృతంగా ఎన్నో నెలలు నుండి కాలవ మరో మత్తులను దగ్గరుండి పర్యవేక్షించారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత పాటించాలని ఇంటి వద్ద నీరు నిలవకుండా తడి చెత్త పొడి చెత్తను చెత్త బండిలో వెయ్యాలని అదేవిధంగా టీచర్స్ కాలనీలో పిచ్చి మొక్కలు తొలగించి రోడ్లను క్లీన్ చేయించారు. డ్రై డే ఫ్రైడే కార్యక్రమాల్లో మున్సిపాలిటీ పరిధిలోని 4 5..10.11.12.13 ఉన్న వార్డు లో నికౌన్సిలర్లు నిమ్మ తోట శ్రావణి, కట్టా స్వరూప రాణి, కిన్నెర కృష్ణ, దొంతు బోయిన వెంకటేశ్వర్లు, మాదినేనిసునీత, ముళ్ళపాటి విజయలక్ష్మి తదితరులు వార్డుల్లో ప్రతి బజారును పరిశీలించి పిచ్చి మొక్కలు తొలగించి చెత్తాచెదారం లేకుండా రోడ్లను క్లీన్ చేశారు. అదేవిధంగా ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ వార్డు అభివృద్ధికి సహకరించాలని వారు కోరారు. కౌన్సిలర్లు ఉదయం 7 గంటల నుండి డ్రై డే ఫ్రైడే కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది వార్డుప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## సేంద్రియ సాగు విధానాన్ని చేపట్టాలి

### ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి వెల్లడి

నేలకొండపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

సేంద్రియ సాగు విధానాన్ని రైతులు చేపట్టాలని ఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి వెల్లడించారు.నేలకొండపల్లి రైతు వేదిక నందు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రైతు శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. ఈ సమావేశంలోఖమ్మం రైతు శిక్షణ కేంద్రం అధికారి అరుణకుమారి మాట్లాడుతూ వ్యవసాయం లో వస్తున్న విప్లవాత్మకమైన మార్పులను రైతులు అనుసరించాలని చెప్పారు.వ్యవసాయం సాగు లోని నూతన పద్ధతులు మెళుకువలు వాటి పై అవగాహన కల్పించారు.రైతాంగం విచక్షణ రహితంగా మందులు వాడొద్దని చెప్పారు.సేంద్రియ ఎరువులను వినియోగించాలని సూచించారు. వాటి వలన కలిగే ప్రయోజనాలను పొందాలని సూచించారు.వివిధ అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రైతు శిక్షణ కేంద్రం అధికారిణి అరుణజ్యోతి, మండల వ్యవసాయాధికారి యం. రాధ, ఏఈవో లు అవినాష్, దుర్గాభవాని, అరవింద్, శిరీషా, ఈశ్వరీ, ధాత్రి రైతు ప్రతినిధులు సూరేపల్లి ప్రేమ్ కుమార్, బాజా నాగేశ్వరరావు, మంకెన వెంకటేశ్వరరావు, బొనగిరి కిరణ్, బల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## తెలంగాణ రైతు సంఘం, భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి వినతి

కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:

సీతారామ ప్రాజెక్టు ప్రధాన కాలువలు నిర్మాణం కోసం భూ సేకరణ లో ప్రస్తుత మార్కెట్ ధరలు పరిగణనలోకి తీసుకుని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతుల కు పరిహారం అందించాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం,భూ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతులు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దుగ్గి కృష్ణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టి కి రైతుల సమస్యలు వివరించారు.2019 లోనే అవార్డు చేసిన ప్రభుత్వం నేటికీ రైతులకు పరిహారం అందించకుండా మరోవైపు ధరణి,భూ భారతి పోర్టల్ నుంచి రైతుల పేర్లు తొలగించి రైతు బంధు, రైతు భరోసా కూడా పొందకుండా చేశారని తెలిపారు. బ్యాంకు రుణాలు మంజూరు కావడం లేదు అని, పంట విక్రయం చేయుటకు కూడా ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు.2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరలు పరిగణనలోకి తీసుకుని పరిహారం అందించాలి అని కోరారు.జాస్తిపల్లి రెవెన్యూ లో సర్వే నెంబర్ 151 లో 90 సంవత్సరాల పైగా రైతులు స్వాధీనం లో ఉన్న జమిందారు సాజితబేగం భూము లు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని కోరారు.దీంతో మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అద నపు కలెక్టర్ ద్వారా సమస్య పరిశీలన చేసి రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రైతులు షరిప్, వీరభద్రం, జ్యోతి, బి.శ్రీను,ఏ.శ్రీనివాస్ రెడ్డి, ఏ.ఉపేందర్,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం.

*ఏన్కూరు,మార్చి,13, ప్రభాతవార్త :*

నేటి నుండి మండలంలో ప్రారంభం కానున్న పదో తరగతి వార్షిక పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.మండల కేంద్రమైన ఏనుకూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల..మండల పరిధిలోని తిమ్మారావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు పర్యవేక్షి ంచారు.ఎటువంటి లోటుపాటు లేకుండా విద్యార్థులు పరీక్షలు రాయడానికి అణువుగా ఫర్నిచర్ ను సమకూర్చమని మొత్తం ఈ రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 276 మంది విద్యార్థిని..విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు విలేఖర్లకు సంబంధిత అధికారులు తెలిపారు.ఏన్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9.గదులలో 188 మంది..తిమ్మారావుపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 4.గదులలో 88.విద్యార్థిని..వి ద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు అధికారులు తెలిపారు.విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన గాని అనుమతించను న్నారు.అంటే ఉదయం గం:9:35 నిమిషాల తర్వాత వచ్చే విద్యార్థులను పరీ క్ష కేంద్రంలోనికి అనుమతించబోమని..విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని అధికారులు సూచించారు.ఉదయం గం: 9:30 ని మిషాల నుండి మధ్యాహ్నం గం:12:30 నిమిషాల వరకు పరీక్షలు నిర్వహిం చనున్నట్లు తెలిపారు.ఈ రెండు పరీక్ష కేంద్రాలలో 15 మంది ఇన్విజిలేటర్లు.. సిట్టింగ్ స్కాడ్స్ వెంకన్న..చంద్ర ప్రకాష్..చీఫ్ సూపరిండిండెంట్లుగా..జీ.నాగ రాజు..లక్ష్మ్మ..డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా..యం పుల్లయ్య..వేణు..కస్టోడియన్ అధికారిగా వాసవిదేవి..అసిస్టెంట్ కస్టోడియన్ అధికారిగా లక్ష్మ్మ వ్యవహరిం చనున్నారు.పరీక్ష కేంద్రాల్లోకి క్యాలిక్యులేటర్లు..మొబైల్ ఫోన్లు..స్మార్ట్ వాచీ లు..లేదా ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని..విద్యార్థిని..విద్యా ర్థులుపె న్ను..పెన్సిల్..రబ్బర్..హాల్ టికెట్లను మాత్రమే వెంట తెచ్చుకోవాలని అధికారులు విద్యార్థులకు సూచించారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయనుండగా..ప్రశాంత వాతావరణంలో పరీక్షలు ముగించేందుకు అన్ని చర్యలు తీసుకున్నారు.పరీక్షలు జరిగే సమయంలో..పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను ముందుగానే మూసివేయాలని అధికారులు ఆదేశా లు జారీ చేశారు.ఈ రెండు పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు త్రాగునీరు..ఓఆ ర్ఎస్ ప్యాకెట్లు..మరియు వైద్య సౌకర్యాలను అందుబాటులో ఉంచినట్లు అ ధికారులు తెలిపారు.. నిబంధనలు కచ్చితంగా పాటించాల్సి ఉంది.పరీక్ష కేంద్రంలోకి ఇన్విజిలేటర్లు మొబైల్ ఫోన్ తెచ్చేందుకు అనుమతి లేదు. ఇన్విజిలేటర్లుతో పాటు చీఫ్ సూపరిండిం డెంట్లు..డిపార్ట్మెంటల్ అధికారుల తో సహా మొబైల్ ఫోన్లుకు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు.ని బంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.



## ఏకలవ్య పాఠశాలలో ఉన్నత అధికారుల తనిఖీలు

*దమ్మపేట రూరల్ మార్చి 13 ప్రభాతవార్త :*

దమ్మపేట మండల పరిధిలోని ఏకలవ్య పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగిన సంఘటనపై ఉన్నతాధికారుల శుక్రవారం తనిఖీలు చేపట్టారు.



కలుషిత ఆహారం వల్ల విద్యార్థిని, విద్యార్థులు అస్వస్థకు గురైన నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజినల్ ఇంటిలిజెన్స్ అడిషనల్ ఎస్పీ రామోజీ రమేష్, జిల్లా ఆహార భద్రత అధికారి శరత్ లు పాఠశాలను సందర్శించి చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి పై ఆరా తీశారు. పాఠశాల ప్రిన్సిపాల్ సంజయ్ మలకర్ ను జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను, వంటగది, స్టోర్ రూమ్ చుట్టుపక్కల పరిసరాలను పరిశీలించి పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, విద్యార్థుల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. వంట చేసే సిబ్బందికి పలు సూచనలు చేశారు.

## రోడ్లపైనే చెత్త వేస్తే ఎలా..?

*తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త*

రహదారుల వెంట చెత్త లేకుండా ఉన్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని డిఆర్డిఓ కొండపల్లి శ్రీరామ్ అన్నారు. శుక్రవారం



సాయంత్రం తల్లాడ నుండి మంగాపురం వెళ్ళే రోడ్డులో నారాయణపురంకు చెందిన వారు రోడ్ల వెంట చెత్త వేయడాన్ని గమనించి, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తక్షణమే పంచాయితీ సిబ్బందిని పిలిపించి, చెత్తను డంపింగ్ యార్డుకు తరలించారు. ప్రభుత్వం ఒక వైపు ప్రగతి నివేదికల పేరుతో 99 రోజులు ప్రణాళికలు సిద్ధం చేసి కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటే ఈ చెత్తఉంటే ఎలా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఏ. శ్రీదర్‌రాజు, ఎంపిఓ సురేష్‌బాబు, పంచాయితీ కార్యదర్శి కృష్ణారావు, ఏపిఓ కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

*తల్లాడ, మార్చి 13, ప్రభాతవార్త*

సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ విజయ్‌కుమార్ ఆదేశానుసారం మండల పరిధిలోని బిల్లుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం రైటింగ్ ప్యాడ్స్, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జక్కంపూడి కిషోర్, సర్పంచ్ ఎనిక కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.



## బొడ్రాయి,ముత్యాలమ్మ బోనాల వేడుకలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ

*కామేపల్లి, మార్చి 13 ప్రభాతవార్త:*



కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో బొడ్రాయి, ముత్యాలమ్మ తల్లి బోనాల వే డుకను శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఇల్లందు మాజీ ఎమ్మెల్యేబానోత్ హరిప్రియ వేడుకలో పాల్గొని పూజలు నిర్వహించారు.అనంతరం హరిప్రియ నాయక్ మాట్లాడుతూ గ్రామ స్తులకు బొడ్రాయి ప్రతిష్ఠ, ముత్యాలమ్మ బోనాల పండుగను పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.గ్రామస్తు లందరూ కలిసి ఐక్యతతో గ్రామానికి శుభం కలగాలని ఆకాంక్షతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ఆ భగవంతుని ఆశీస్సు లు నిండుగా లభించి గ్రామస్తులంతా సు ఖసంతోషాలతో పాడిపంటలతో ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షి ంచారు.కు లాలకతీతంగా పూర్వీకులు అందించిన గ్రామ సంప్రదాయ ఊరి కట్టుబాట్లను



గౌరవించి బొడ్రాయి ప్రతిష్ఠ ముత్యాలమ్మ అమ్మవారి బోనాల పండుగను ఘనంగా నిర్వహిస్తున్న గ్రామ ప్రజలను ఆమె అభి నందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జె. లూసీ,బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు అంతోటి అచ్చయ్య, సర్పంచు లు,ఉప సర్పంచులు, గ్రామ శాఖ అధ్య క్షులు, నాయకులు,కార్యకర్తలు తదితరు లు పాల్గొన్నారు.

## విద్యార్థులు విజయోస్తూ..!

### పది ఫలితాలతో మెరవాలి బండి సంజయ్ సందేశం

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

కన్నవారి కలలను నెరవేర్చేందుకు.. ఉజ్వల భవిష్యత్తును అందుకునేందుకు పదవతరగతి విద్యార్థులు ఈనెల 14వ తేదీ నుంచి జరిగే పరీక్షలను మంచిగా రాసి ఉత్తీర్ణులు అవ్వాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పరీక్ష రాయనున్న 5, 17,727 మంది విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్తూ ఒక ప్రకటన శుక్రవారం విడుదల చేశారు.పరీక్ష కేంద్రాలకు సమయానికన్నా అరగంట ముందు కచ్చితంగా వెళ్లాలని సూచించారు. ముఖ్యంగా తన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో పరీక్ష రాయనున్న విద్యార్థులందరికీ ముందస్తుగా అభినందనలు తెలిపారు. పరీక్షల సమయంలో అనవసరమైన ఆందోళన ఒత్తిడికి గురి కాకూడదని ఇన్నాళ్లు శ్రద్ధతో చదివిన సబ్జెక్టులను పునశ్చరణ చేసుకొని మంచిగా పరీక్ష రాయాలని



హితవు పలికారు. గతేడాది పరీక్ష ఫలితాల్లో కరీంనగర్ జిల్లా ఉత్తీర్ణతా పరంగా ఆరో స్థానంలో, సిరిసిల్ల జిల్లా ఐదవ స్థానంలో నిలిచిందని అన్నారు.ఈసారి తప్పకుండా రెండు జిల్లాలు మొదటి,రెండవ స్థానాల్లో నిలిచి తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని విద్యార్థులు నిలబెట్టాలని సూచించారు.అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు పోలీసులు విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో వెళ్లేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు.రవాణా పరంగా ట్రాఫిక్ పరంగా ఇబ్బంది ఉండకుండా చూడాలని సూచించారు.ఈ నెల 14న చేపడుతున్న కొండగట్టు అంజన్న పాదయాత్ర సమయంలోను ఎక్కడ కూడా విద్యార్థులకు అసౌర్యం కలగకుండా చూసుకుంటామని ఈ దిశగా నాయకుల్ని, కార్యకర్తలను సమాయత్తం చేశామన్నారు.

## అల్ఫోర్స్ లో వార్షికోత్సవ వేడుకలు

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులకు ఆనందంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలుగుతుందని జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ దామెర్ల ప్రీతి , అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి లు అన్నారు. కరీంనగర్ వావిలాలపల్లిలోని పాఠశాల ప్రాంగణంలో "సంచిత" పేరుతో నిర్వహించినటువంటి పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.నేటి పోటి ప్రపంచంలో విద్యార్థులకు తప్పనిసరిగా పుస్తక పఠనంతో పాటు పలు విషయాల పట్ల విశ్లేషణ కల్పించాలన్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జరుగుతున్నదన్నారు.విద్యార్థులు తప్పనిసరిగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

## బాలికలకు వ్యాక్సిన్‌పై అవగాహన కల్పించాలి

**ముదిగొండ (ప్రభాతవార్త):** ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా నాన్ కమ్యూనికబుల్ డిసీజ్ కార్యక్రమ అధికారి డాక్టర్ అంకం అరుణాదేవి సందర్శించి అక్కడ జరుగుతున్న వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజారోగ్యం దృష్ట్యా బాలికలకు ఇచ్చే హెచ్ పి వి వ్యాక్సిన్ ఎంతో కీలకమని తెలిపారు. పద్నాలుగు సంవత్సరాల లోపు బాలికలకు ఈ వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా గర్భాశయ కేన్సర్ ను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ వ్యాక్సిన్ వల్ల భవిష్యత్తులో చికిత్స ఖర్చులు తగ్గడమే కాకుండా మరణాలను కూడా తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. అందువల్ల ప్రజల్లో ఈ వ్యాక్సిన్ పై విస్తృతంగా అవగాహన కల్పించాలని వైద్య సిబ్బందికి సూచించారు. అలాగే కేన్సర్ చికిత్సలో భాగమైన శస్త్రచికిత్స, కీమోథెరపీ వంటి అంశాలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం అమలవుతున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి అడిగి తెలుసుకుని ఫార్మసీ రికార్డులు, ల్యాబ్ రికార్డులను పరిశీలించారు. ప్రతి గర్భిణీ స్త్రీకి సాధ్యమైనంతవరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే సాధారణ ప్రసవాలు జరిగేలా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి నాగేంద్రప్రసాద్,



ల్యాబ్ టెక్నీషియన్ రెడ్డెబోయిన రామారావు, సమగ్ర ఆరోగ్య అధికారి మధుసూదనరావు, పర్యవేక్షకులు లత, పద్మావతి, సిబ్బంది నర్సులు కుమారి, శారద, సహాయక నర్సు మిడ్ వైఫ్ కృష్ణమణి, పద్మావతి, రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండ మండలంలో పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**ముదిగొండ (ప్రభాతవార్త) :** ముదిగొండ మండలంలో పదవ తరగతి వార్షిక పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రమణయ్య తెలిపారు. ఈ నెల మార్చి 14వ తేదీ నుంచి ఏప్రిల్ 13వ తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మండలంలోని ముదిగొండ, మేడేపల్లి, ముత్తారం, బాణాపురం, వల్లభి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో మొత్తం 516 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నారు. ప్రతిరోజూ ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం



12:30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. విద్యార్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ఉదయం 9:30 గంటల తరువాత అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే ఐదు నిమిషాల వరకు పరీక్షకు అనుమతిస్తామని తెలిపారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి రమణయ్య తెలిపారు.

## ఇసుక రవాణా ప్రభుత్వ నిబంధనలకు లోబడి చేయాలి

**- వైరా ఏసీపీ సాదుల సారంగపాణి**

**బోనకల్, (ప్రభాతవార్త) :** పీడీఎస్ బియ్యాన్ని విక్రయిస్తే పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇసుక రవాణా ప్రభుత్వ నిబంధనలకు లోబడి చేయాలని అలాకాకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే ఇసుక ట్రాక్టర్ల పై, యజమానులపై, డ్రైవర్లపై చట్టపరమైన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని వైరా ఏసిపి కాదుల సారంగపాణి హెచ్చరించారు. తెలిపారు. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం పరిధిలోనే బోనకల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన హెచ్ పి పెట్రోల్ బంక వద్ద శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన ఇసుక అక్రమ రవాణా పిడిఎస్ బియ్యం చెక్ పోస్ట్ ను ఆయన పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేయవలసిన మౌలిక వసతులు తీసుకోవలసిన జాగ్రత్తలను ఆయన వివరించారు. అనంతరం ఆంధ్ర తెలంగాణ సరిహద్దు వద్ద ఆంధ్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ న కూడా ఆయన సందర్శించారు అయితే ఆ సమయంలో ఆంధ్ర ప్రాంత సరిహద్దు చెక్ పోస్ట్ లో ఆంధ్ర ప్రాంత పోలీసులు చెక్ పోస్ట్ మూసివేసే ఒక్కరు కూడా లేకపోవడం విశేషం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతం నుంచి బోనకల్ మీదుగా తెలంగాణ ప్రాంతంలోకి పెద్ద ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతుందని దీనిని పూర్తిగా అరికట్టే ఎందుకే ఈ చెక్ పోస్ట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ చెక్ పోస్ట్ ను పోలీసులు 24 గంటల పాటు సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఆంధ్ర ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున కొంతమంది తెలంగాణ ప్రాంతంలోకి




వచ్చి రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. దానిని కూడా పూర్తిగా నిరోధించనున్నట్లు ఆయన తెలిపారు. రేషన్ బియ్యాన్ని ఎవరు అమ్మ రాదు కొనరాదు అని ఆయన సూచించారు. రాష్ డ్రైవింగ్ చేసిన, త్రిబుల్ రైడింగ్ డ్రైవింగ్ చేసిన, లైసెన్స్, ఆర్ సి, హెల్మెట్ లేకుండా రోడ్డుపై వాహనాలు నడిపిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వైరా సబ్ డివిజన్ పరిధిలోని గంజాయి తాగిన, అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికులు సమాచారం ఉంటే తమకు వెంటనే అందించాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా జరిగే సమాచారాన్ని ప్రజలు ఇస్తే సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషం అందజేస్తామని తెలిపారు. అయితే ముందుగా ఇసుక రవాణా చేసే వారితో అవగాహన సమావేశం ఏర్పాటు చేసి వారికి తగిన సూచనలు ఇస్తామని తెలిపారు. ఆ తర్వాత ఇసుక అక్రమ రవాణా జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆంధ్ర ప్రాంతం వారు చెక్ పోస్ట్ వద్ద నిర్మించిన విధంగా తెలంగాణ సరిహద్దు ప్రాంతంలోనూ గదిని నిర్మిస్తామని తెలిపారు. ఇందుకు అవసరమైన అని చర్యలు తీసుకోవాలని ఎస్సై పొదిలి వెంకన్నకు సూచించారు. ఆయన వెంట మధిర రూరల్ సీఐ దొంగరి మధు, ఎస్సై పొదిలి వెంకన్న ఉన్నారు.

## నేటి నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

**- ఎంఈఓ దామాల పుల్లయ్య**

**బోనకల్, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 14వ తేదీ నుంచి వచ్చే నెల 16వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలో జరగనున్నాయని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బోనకల్ మండలంలో జానకిపురం, రావినూతల, బోనకల్ ఉన్నత పాఠశాలలలో పదవ తరగతి పరీక్ష సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్స్ నందు 379 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు, మౌలిక వసతులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. అందరూ సి ఎస్, డిఓ, ఇన్విజిలేటర్స్కు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. సెంటర్స్ పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల దగ్గరలో గల జిరాక్స్ సెంటర్లను పరీక్షలు



జరిగినంత కాలం మూసివేయనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద మెడికల్, పోలీస్ సెక్యూరిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలనుగుణంగా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళనకు గురి కావద్దని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలు ధైర్యముగా పరీక్షలు రాసేలా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు కూడా పరీక్షలో సమయంలో ఆందోళనకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షల రాయాలని సూచించారు. పరీక్షల ప్రతిరోజు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటాయని ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రానికి అర్థగంట ముందే చేరుకోవాలని ఆయన సూచించారు.

## నేటి నుంచి 10వ తరగతి పరీక్షలు ప్రారంభం

**- ఐదు నిమిషాలు ఆలస్యమైనా అనుమతి**

**- పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**

**బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):**



నేటి నుంచి రాష్ట్రవ్యాప్తంగా పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. బూర్గం పహాడ్ మండల కేంద్రంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాశాఖ అధికారి ఎదునిసింహరాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. మొత్తం 4పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 170 మంది విద్యార్థులు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు, టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల పాఠశాలలు 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఉప్పుసాక ఆశ్రమ పాఠశాల విద్యార్థులు130 మంది విద్యార్థులు అదే పాఠశాలలో పరీక్ష రాయనున్నారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. ప్రథమ చికిత్స కేంద్రాలతో పాటు మౌలిక వసతులు ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉందని తెలియజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు బందోబస్తు నిర్వహించనున్నారు. 4 నూపరిండెంట్లు 4డి ఓ లు 36 మంది ఇన్విజిలేటర్లు ఆయా సెంటర్లలో సిట్టింగ్ స్క్వాడ్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు పర్యవేక్షించనున్నారని తెలియజేశారు. పరీక్షలు ఉదయం 9:30 నుంచి 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు తెలంగాణ ప్రభుత్వం 5 నిమిషాలు ఆలస్యం అయినా అనుమతి ఇవ్వడంతో విద్యార్థులుకు 9:35 నిమిషాల వరకు అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.

## సీతారామ కెనాల్ ఎడమవైపున కాలువను నిలుపుదల చేయాలి

**- రైతులు ఎమ్మెల్యే పాయంకు వినతి**

**బూర్గంపహాడ్, (ప్రభాతవార్త):** సీతారామ కెనాల్ ఎడమవైపున కాలువలు



తక్షణమే మీరు నిలుపుదల చేయాలని లక్ష్మీ మ్మపురం ప్రాంత రైతులు శుక్రవారం పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. రైతులకు నీటి ఆయువు గా దోమల చెరువు మినీ రిజర్వాయర్ తీర్చిదిద్దేందుకు త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం: ఎంఈవో రమణ

**చర్ల, మార్చి 13,( ప్రభాతవార్త ):** మండల పరిధి లో నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం చేసి నట్లు మండల విద్యాశాఖాధికారి పివి. రమణ ఒక ప్రకటనలో తెలిపారు .మండలంలో మొత్తం 311 మంది విద్యార్థులు పరీక్ష రాయనుండగా చర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 228 సత్యనారాయణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. ఇద్దరు చీఫ్ సూపర్నిడెంట్స్ ఇద్దరు డిపార్మెంట్స్ ఆఫీసర్స్ 3 కస్టోడియన్స్ తో పాటు 19 మంది ఇన్విజిలేటర్స్ ని పరీక్షల నిర్వహణకు జిల్లా విద్యాశాఖ నియమించిందని ప్రకటించారు. పరీక్ష కేంద్రాలలో త్రాగు నీటితో పాటు ఆరోగ్య కార్యకర్తలను నియమించి అన్నీ వసతులు కల్పించినట్లు తెలిపారు .దిది కెమెరాల పర్యవేక్షణలో ఈ పరీక్షలు జరగనున్నాయి .ప్రశాంత వాతావరణం లో పరీక్షలు జరిగేందుకు పోలీస్ వారి సహకారం తీసుకొంటున్నామని పరీక్ష కేంద్రాల వద్ద ఇతర వ్యక్తులు సంచరించ రాదనీ పరీక్షా సమయం లో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని సూచించారు.

## రావినూతల గ్రామంలో ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమం విజయవంతం




**బోనకల్, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రావినూతల గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు కార్యక్రమంను గ్రామ సర్పంచ్ బద్రునాయక్ ఉప సర్పంచ్ దొండపాటి నాగేశ్వరావు ప్రారంభించినారు ఈ కార్యక్రమం నందు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ ఉచిత గాడుకుంటు వ్యాధి నిరోధక టీకాలు ఆవులు గేదలు ఉన్న ప్రతి ఒక్క రైతన్నలు సద్వినియోగం చేసుకోవాలని మాట్లాడటం జరిగినది ఈ కార్యక్రమంలో నందు మండల పశువైద్యాధికారి డాక్టర్ వై అన్వేష్ ఆధ్వర్యంలో సిబ్బంది లైవ్ స్టాక్ అసిస్టెంట్ వెంకటనారాయణ, నాగేందర్, రవికృష్ణ, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీకాంత్, చెన్నయ్య గోపాల్ మిత్ర నాగులమీర, అశోక్, పశుమిత్ర త్రివేణి పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా పంపిణి



**పెనుబల్లి, మార్చి 13, ప్రభాతవార్త :**
రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని పెనుబల్లి మండల కేంద్రంలోగల మజీద్ లో పెనుబల్లి మండలం లోని 150 మంది పేదముస్లింలకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రంజాన్ తోఫా ను తహసీల్దార్ వీరభద్ర నాయక్ చేతులు మీదుగా శుక్రవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, ముస్లిం సోదర సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## పేరువంచలో ముమ్మురంగా ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక



కల్లూరు, మార్చి 13, ప్రభాతవాక్తల్లూరు మండల పరిధిలోని పేరు వంచ గ్రామపంచాయతీలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం పెరువంచ డబల్ బెడ్ రూమ్ సమీపంలో జంగిల్ క్లీన్ పారిశుద్ధ్య కార్యక్రమాలు, ఎన్టీఆర్ కాలనీ సమీపంలో చెత్త స్వీకరణ పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కీసర నిర్మల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా పనులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పరిమి కృష్ణవేణి భరత్, వార్డు సభ్యులు, బడుగు వెంకటేశ్వర్లు, మంచాల శిరోమణి, జోన బోయిన గోపాలరావు, గ్రామ సెక్రెటరీ రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత



**కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త:**
పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, కల్లూరు మున్సిపాలిటీలో ఏ సమస్య తలెత్తినా తనను నేరుగా సంప్రదించండని కల్లూరు మున్సిపల్ చైర్మన్ మోహన్ నాయక్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నోడల్ స్పెషల్ ఆఫీసర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవిశంకర్, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గ రెడ్డితో కలిసి కల్లూరు (3వ వార్డు)లో విస్తృతగా పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ మోహన్ మాట్లాడుతూ డ్రైన్ వ్యవస్థను పరిశీలించి, శానిటేషన్ సిబ్బంది కాల్వలను శుభ్రపరిచటం,పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడంతో పాటు దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.త్రాగునీటి సమస్యలు, పారిశుద్ధంపై శాశ్వత పరిష్కారాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. "పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత. మురుగు కాల్వల్లో నీరు నిల్వ ఉండకుండా చూస్తాము. మున్సిపాలిటీ వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు అనుంతరం నిర్వహించి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాము" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, స్థానిక నాయకులు, మున్సిపల్ మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు , ఏఈ సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా కాకర్ల వేణుగోపాల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

- దైవ కల్యాణాన్ని తిలకించేందుకు

తరలివచ్చిన భక్తులు



**జూలూరుపాడు, ప్రభాతవార్త, మార్చి 13 :**
మండల పరిధిలోని కాకర్ల గ్రామ సమీపంలో ఉన్న ఎత్తైన పాలగుట్టపై కొలువుదీరిని శ్రీ సంతాన రుక్మిణి సమేత సంతాన వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల ప్రత్యేక కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా జరిగింది. చుట్టూ దట్టమైన పచ్చని చెట్లతో హరిత శోభితంగా ఉన్న ఎత్తయిన పాలగుట్ట శిఖరాన ఉన్న ఆలయ ప్రాంతం సహజ సిద్ధంగానే భక్తుల మనసులకు ఉల్లాసాన్ని కల్పిస్తోంది. ఆలయ వార్షికో బ్రహ్మోత్సవాల కారణంగా భక్తులు పోటెత్తడంతో ఆ ప్రాంతంలో భక్తి పారవశ్యం తొడిగిసలాడింది. తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. దైవ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా హోమ విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. యాగశాలలో చతుస్థానార్చనలు, నిత్యపూర్ణాహుతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ఈ హోమ క్రతువులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన శ్రీ రుక్మిణి సహిత సంతాన వేణుగోపాల స్వామి వారి కల్యాణ మహోత్సవం కన్నుల పండువగా సాగింది. మంగళ వాయిద్యాలు, భక్తజన జయజయధ్వానాల మధ్య స్వామివారి కల్యాణాన్ని అర్చకులు వేదోక్తంగా జరిపించారు. ఈ వేడుకను వీక్షి ంచేందుకు పరిసర గ్రామాల నుంచే కాకుండా జిల్లా నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. కల్యాణోత్సవంలో పాల్గొన్న దంపతులకు ఆలయ కమిటీ వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం భక్తులందరికీ భారీ స్థాయిలో అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు, గ్రామస్తులు సమన్వయంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించారు. ఈ బ్రహ్మోత్సవాలతో కాకర్ల గ్రామం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఢిల్లీ వెంకటేశ్వర్లు, శ్రీకృష్ణ సేవా సమితి సభ్యులు, పాల్గొన్నారు.

## ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించిన మురళీమోహన్రావు

**మధిర మార్చి 13 ప్రభాతవార్త:**



మధిర మండల విద్యాశాఖ అధికారిగా (పూర్తి అదనపు బాధ్యతలు) సిరిపురం ఉన్నత పాఠశాల హెచ్ఎం చెన్న మురళీమోహన్రావు శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. ఇప్పటివరకు ఎంఈఓ గా పనిచేసిన వై ప్రభాకర్ పదవీ విరమణ చేసిన సంగతి తెలిసిందే. బాధ్యతలు చేపట్టిన ఎంఈఓ ను ఉపాధ్యాయ సంఘాలు పి ఆర్ టి యు యు టి ఎఫ్ లకు చెందిన నాయకులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. నేటి నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విధుల్లో చేరిన ఎంఈఓ మాట్లాడుతూ మండలంలో పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు అరగంట ముందు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చిన వారిని అనుమతించడం జరుగుతుందని ఆ తర్వాత వచ్చే వారికి అవకాశం ఉండదని ఈ నిబంధనలను కఠినంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, అలాగే మౌలిక సదుపాయాలు తాగునీరు వైద్య సేవలను అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు.

## పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**కల్లూరు, మార్చి 13, ప్రభాతవార్త:**
నేటి నుంచి జరగబోయే పదవ తరగతి పరీక్షలకు కల్లూరు మండలం నుండి 674 మంది విద్యార్థినీ విద్యార్థులు హాజరై పరీక్షలు రాయనున్నట్లు కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఆమె కల్లూరు మండలంలో పదవ తరగతి పరీక్షల రాయబో తున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కల్లూరు మండలం మొత్తంలో నాలుగు సెంటర్లుగా విభజించటం జరిగిందని చిన్న కోరుకొండి ఉన్నత పాఠశాల సెంటర్ 126 మంది బాల బాలికలు, జిల్లా పరిషత్ బాలి కోనత పాఠశాల 150 మంది బాలబాలికలు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ 200 మంది బాలబాలికలు, పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు నుండి 198 .మంది బాలబాలికలు పరీక్షలకు హాజరు అవనున్నారని వీరందరూ కూడా ప్రతి ఒక్కరూ విజయాన్ని చేకూరాలని ఆశీర్వచనాలు అందజేశారు.

## పదో తరగతి విద్యార్థులకు "యువభారత్ శక్తి ఫౌండేషన్" చేయూత

**ములకలపల్లి, మార్చి 13 ప్రభాతవార్త :**
పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు అండగా నిలిచేందుకు యువభారత్ శక్తి ఫౌండేషన్ ముందుకొచ్చింది. మండల కేంద్రంలోని కస్తూరి గాంధీ బాలికల పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థినులకు పరీక్షల నిమిత్తం ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను పంపిణీ చేశారు.

**- దాతలకు కృతజ్ఞతలు**

ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన గాడి తిరుపతిరెడ్డి మరియు బత్తుల అంజి లకు ములకలపల్లి ఫౌండేషన్ ఇన్చార్జ్, బైక్ మెకానిక్ సుభాని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షి ంచారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మరియు పలువురు ప్రముఖులు పొన్నూరు హరి, నాగబాబు, దినేష్ ప్రవీణ్, సాయి, హరీష్ఆర్ఎంపీలు నవీన్, సందీప్ తదితరులు ఉన్నారు.



# సమాజ వికాసం కోసం ప్రజా ప్రతినిధులు పనిచేయాలి

**- గెలుపు మార్పుకు నాంధి పలకాలి...**

**- శిక్షణా తరగతుల్లో ప్రొఫెసర్ కోదండరామ్**

**- రాజకీయాలే సమస్యగా మారాయి**

**- ప్రొఫెసర్ హరగోపాల్**




**కొత్తగూడెం, మార్చి 13 ప్రభాతవార్త:** ప్రజాస్వామిక పద్దతుల్లో సాధించిన గెలుపు సమాజ మార్పుకు నాంధి వలకాలని ప్రొ. కోదండరామ్ అన్నారు. రాజ్యాంగానికి లోబడి జవాబుదారీ పాలనను అందిస్తూ ప్రజల హక్కులను రక్షి ంచడంతో పాటు పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పక్షాన గెలుపొందిన కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉపసర్పంచుల రెండు రోజుల రాష్ట్రస్థాయి శిక్షణా శిబిరం పాల్వంచ సుగుణా గార్డెన్స్లో ప్రారంభమైంది. సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా, కొత్తగూడెం మేయర్ గణేష్ అధ్యక్ష వర్గంగా వ్యవహరించిన శిక్షణా తరగతుల్లో కోదండ రామ్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులకు ముఖ్యంగా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు రాజకీయ దృక్పదంతో పాటు ప్రత్యేక లక్ష ్యం ఉండాలని, కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పనితీరు ఉద్యమాన్ని నిలబెట్టాలని సూచించారు. ఒకప్పుడు ప్రజాప్రభుత్వాలు ఉండేవి కావని, దేవుని అనుగ్రహం ఉన్న వారు మాత్రమే పాలకులు అవుతారని నమ్మేవారని, కానీ రానురానూ వచ్చిన మార్పుతో దేవునితో సంబంధం లేని మానవతా వాదంతో ఒక వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని కోదడం రామ్ తెలిపారు. మనల్ని మనమే పరిష్కారం కోసం పనిచేసే విధంగా స్థానిక ప్రభుత్వాలు రూపుదిద్దుకున్నాయని కోదండ రామ్ తెలిపారు. మనల్ని మనమే పరిపాలించుకునే విధానంతోపాటు అధికారమార్పిడి కూడా ప్రారంభమైందన్నారు. ఓట్లు వేసే అధికారం రావడం, అన్నింటికీ మించి సర్వజనీన వయోజన ఓటు హక్కుతో మార్పులు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. రాజ్యాంగానికి లోబడి పాలన జవాబుదారీతనంతో కూడిందై ఉండాలన్నారు. కీలక నిర్ణయాల్లో ప్రజలకు భాగస్వామ్యం కల్పిచండం ద్వారా ఓ మంచిపాలన అందించొచ్చని ఆయన సూచించారు. ప్రజలను భాగస్వామ్యం చేసే ప్రక్రియలో భాగంగానే కేంద్ర, రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయయన్నారు. 1992వ సంవత్సరంలో వచ్చిన 73,74 రాజ్యాంగ సవరణ స్థానిక సంస్థలకు కొత్త అధికారాలను తీసుకొచ్చిందని, నేరుగా నిధులు రావడంతో పాటు ఎన్నికల నిర్వహణ తప్పని సరైందని ఆయన తెలిపారు. గ్రామ పంచాయితీల్లో వ్యత్యాసాలు లేనివిధంగా అందరికీ సమాన హక్కులు కల్పించేందుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చేయాలన్నారు. మార్పు తధ్యమని, 1965వ సం. తర్వాత రైతాంగ ఉధ్యమాల ఫలితంగా ప్రశ్నించే తత్వం ప్రారంభమైందని, ఆదిపత్య దోరణి స్థానే, రాజకీయ వ్యవస్థ రూపుదిద్దుకుందన్నారు. స్థానికంగా ఎన్నికైన వారు అత్యంత క్రియాశీలకంగా వ్యవహరించాలని, ప్రధానంగా నిధుల వినియోగంలో పారదర్శకంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ప్రజల జీవన ప్రమాణాల్లో మార్పుకు కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని అటువంటి రాజకీయాలను ప్రోత్సహించాలన్నారు. నిధులు, విధుల కు చైతన్యం తోడైతేని సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని, తద్వారా స్థానిక సంస్థలు బలోపేతం అవుతాయన్నారు.

**- రాజకీయాలే సమస్యగా మారాయి ప్రొ. హరగోపాల్**

రాజకీయమంటే సమాజ సమస్యలను అర్ధం చేసుకుని వరిష్కరించడమని, కానీ ఇప్పుడు రాజకీయమే ఒక సమస్యగా మారిందని ప్రొఫెసర్ హరగోపాల్ తెలిపారు. సిపిఐ ప్రజాప్రతినిధుల శిక్షణా తరగతుల్లో హర గోపాల్ మాట్లాడుతూ ఎన్నికల్లో డబ్బు ప్రాధాన్యత పెరగడం నైతికత లోపించడం తదితర కారణాలతో రాజకీయాలు కలుషితమయ్యాయని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య పద్దతుల్లో అధికారం అంటే సమాజం నుంచి పొందడం అని, అలాంటి అధికారాన్ని సమాజాభివృద్ధికి, ప్రజల జీవన విధానంలో మార్పుకు దోహదపడేలా కృషి జరగాలన్నారు. చైతన్యం ద్వారా మార్పు వస్తుందని, మార్క్స్ చెప్పినట్లుగా సమాజం నిరంతరం మారుతూ ఉంటుందని ఆయన తెలిపారు. మానవసంబంధాల్లో మార్పులు త్వరిత గతిన సంభవిస్తున్నా యని, ఒకరిపై ఒకరికి నమ్మకం లేకపోవడం తో మానవ సంబంధాలు బలహీన పడి ఒక ప్రశ్నగా మారుతు న్నాయ న్నారు. ముందుగా మనిషి పరిపూర్ణ మానవునిగా ఎదగడమే గొప్ప మార్పు అని హరగోపాల్ స్పష్టం చేశారు. మనిషి సృష్టించిన సంపద సృష్టించిన వానికి దక్కడం లేదని, వేర్వేరు వ్యక్తుల వద్ద అది కేంద్రీకృతమవు తోందన్నారు. బలప్రయోగం రాజ్యాంగ లక్షణం అని తెలిపారు. ఈ సమాజం తల్లితండ్రి శిక్షించ లేక పోయినా రాజ్యాంగానికి శిక్షి ంచే అధికారం ఇచ్చిందని ఆయన తెలిపారు. నమాజ మార్పు చైతన్య వంతమైన మనిషితో సమక్రమ మార్గంలో జరుగుతుందని హరగోపాల్ తెలిపారు. ఇప్పుడు స్వార్ధమే మనిషిని నడుపుతోందని మానవ సంబంధాలు మానవీయంగా మారకపోతే మరింత ప్రమాదమన్నారు. కమ్యూనిస్టు ప్రతినిధుల ద్వారానే సమాజ మార్పు త్వరిత గతిన సాధ్యమవుతుందని హరగోపాల్ తెలిపారు. కమ్యూనిస్టు ప్రజాప్రతినిధులకు అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు పార్టీ గౌరవాన్ని ఇనుమడింప జేయాల్సిన బాధ్యత ఉందన్నారు. మోళిక వసతుల కల్పన, ముఖ్యమంగా విద్యావైద్యం, తాగునీరు తదితర విషయాలకు ప్రాధాన్యతనిచ్చి మన తర్వాత కూడా కమ్యూనిస్టు ప్రజాప్రతినిధుల పాలనే బాగుందనిపించేలా పాలన సాగాలన్నారు. ఈ శిక్షణ తరగతుల ను స్థానిక శాసన సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ప్రారంభించగా, సిపిఐ జాతీయ కార్యదర్శి డా.కే నారాయణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు,. మేయర్ మూడ్ గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బెడవాడ వెంకటేశ్వర్లు, ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, కర్రె బిక్షపతి, ప్రముఖ వైద్యులు సూర్యదేవర రామ్మోహన్ రావు, రిటైర్డ్ ప్రినిస్పల్ సిద్దులు తదితరులు పాల్గొన్నారు. మునిగడప పద్మ, ఉమ, వాసిరెడ్డి మురళీ తదితరులు స్టీరింగ్ కమిటీగా వ్యవహరించారు.









# ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

**- పరీక్షలు ముగియడంతో ఇంటి దారి పట్టిన విద్యార్థులు**

**చండ్రుగొండ ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ వార్షికోత్సవ పరీక్షలు



శుక్రవారం తో ముగిసాయి చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం



వార్షిక పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 207 మంది విద్యార్థులకు గాను 201 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు, 6 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వలేదని తెలిపారు. మొత్తం 98 శాతం విద్యార్థులు పరీక్షలు రాసినట్లు కస్తూర్బా గాంధీ చీఫ్ సూపరిడెంట్ బి కవిత, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బి శ్రీనివాసరావు తెలిపారు. ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో అటు అధికారులతో పాటు తల్లిదండ్రులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చండ్రుగొండ ఎస్సై శివరామకృష్ణ బందోబస్తు నిర్వహించారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ముగియడంతో హాస్టల్లో ఉంటున్న విద్యార్థిని, విద్యార్థులు, తమ లగేజీలు సర్దుకొని ఇంటి బాట పట్టారు. ఈ పరీక్షా కేంద్రంలో చండ్రుగొండ, అన్నపురెడ్డిపల్లి, జూలూరుపాడు, మండలాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాశారు.



# బాలుర వసతిగృహం జిల్లా పరిషత్ పాఠశాలలో భోజనాలు పరిశీలన

**చండ్రుగొండ ప్రభాతవార్త:** చండ్రుగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్థానిక బాలుర వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదని ఎంపీడీవో బయ్యార అశోక్, స్థానిక సర్పంచ్ ఇస్లావత్ రుక్మిణి పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజులలో భాగంగా పాఠశాల బాలురు వసతి గృహంలో ఉన్న వసతులను పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వ అందిస్తున్న అన్ని రకాల సదుపాయాలు అందుతున్నాయా లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందజేయాలని సూచించారు. నాణ్యమైన కోడిగుడ్లు, చికెన్ తో మెనూ ప్రకారం విద్యార్థులకు అందజేయాలని భోజనం వండే సమయంలో పరిశుభ్రతకు ప్రాధాన్యత



ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట ప్రకాష్, ఎంపీఓ ఖాన్, సెక్రటరీ ప్రశాంత్, ఉప సర్పంచ్ అంతటి రామకృష్ణ, సిఆర్పి సేవియా, గ్రామ పెద్దలు రాయల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

